స్త్రీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
5-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 307 పేజీలు: 16 వెల: 6.50


**104 యేళ్ల వృద్ధునికి జైలు నుంచి విముక్తి**

**వ్యోమగాములు లేని గగన్‌యాన్-2025లో..**

5లో

## ఎంఎస్ఎంఇలుగా స్వయం సహాయక సంఘాలు

### ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలి
### మహిళలుసొంత కాళ్లపై నిలబడేలా ఉపాధికల్పన
### ఐదు కేటగిరీలుగా ఎస్‌హెచ్‌జీలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త (వన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్) లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సెర్ప్, మెప్మా అధికారులతో సిఎం చంద్రబాబు రివ్యూ మిట్‌ను నిర్వహించారు.స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి రంగంలో మంచిఫలితాలు సాధించే దిశలో ప్రభుత్వం అండగా ఉండాలని ఆదేశించారు. మహిళలు సొంత కాళ్ల మీద నిలబడేలా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సిఎం చంద్రబాబు సిద్ధమన్నారు.
ఎంఎస్ఎంఇలుగా స్వయం సహాయక గ్రూపు మహిళలకు ప్రోత్సాహం కల్పించి పారిశ్రామికవేత్తలు ఎదిగేందుకు సహకరించాలని వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగావన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యాచరణలో స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఎంఎస్ఎంఇలుగా స్వయం సహాయక సంఘాలు ఎదిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వవన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సెర్ప్, మెప్మా అధికారులను ఆదేశించారు. ఇందు కోసం అన్ని ఎస్‌హెచ్‌జీలను వాటి ఆదాయ ఆర్జన బట్టి ఐదు కేటగిరీలుగా విభజించాలని సూచించారు. ఏడాదికి రూ.లక్ష కన్నా తక్కువ ఆదాయం వచ్చే గ్రూపును నాన్ లాక్‌పతిగా, రూ.లక్ష నుంచి రూ.10 లక్షలు వరకు లాక్‌పతి, రూ.10 లక్షలు పైన సంపాదిస్తే మైక్రో రూ.50 లక్షలు కన్నా అధికంగా ఆదాయం వస్తే స్మాల్, రూ.కోటి కన్నా ఎక్కువ ఆర్జిస్తే మీడియం కేటగిరీలుగా విభజించాలని అన్నారు. అలాగే వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగం వారీగా ఆదాయ వివరాలు ఉండాలని తెలిపారు.
డోన్ దీదీ పథకాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలను ఎంఎస్ఎంఇలుగా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. తద్వారా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద అందించే ప్రోత్సాహకాలతో ఆయా సంఘాలకు లబ్ది చేకూరుతుందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం లక్ష ఎంఎస్ఎంఈ రిజిస్ట్రేషన్లు అయినా చేయాలని తెలిపారు. ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేలా స్వయం సహాయక బృంద సభ్యులకు శిక్షణ అందించాలని >>2

## భూ ప్రకంపనల ప్రభావం స్వల్పమే

### రిక్టర్‌పై 3 పాయింట్లలోపే నమోదు

**విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉదయం ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా నుంచి విశాఖ జిల్లా వరకు స్వల్పంగా సంభవించిన భూప్రకంపనలు రిక్టర్ స్కేలుపై మూడు పాయింట్ల లోపే నమోదై ఉంటుంది. రాష్ట్రంలో పలు చోట్ల రెండు నుంచి మూడు సెకన్లు మాత్రమే భూమి కంపించింది. ఇది ఫీబుల్ స్థాయిగా నిర్ధరణ అయింది. తెలంగాణ ములుగు జిల్లాలో 5.3 తీవ్రత నమోదు కాగా.. ఏపీలో రాజమండ్రి వరకు 230 కిలోమీటర్లు వాయువ్య దిశలో దాని ప్రభావం 2.9 లోపుగా ఉంటుంది. ఏపీలో చాలా స్వల్ప స్థాయిలో భూమి కంపించిందని, 12 స్థాయిలతో కూడిన భూకంప తీవ్రత జాబితాలో ఇది రెండో స్థానమే నని కూర్మనాథ్ వెల్లడించారు. దీన్ని ఫీబుల్ స్థాయి అని పిలుస్తారని ఆయన చెప్పారు. ఫీబుల్ స్థాయిలో భూకంపం >>2

## పిఎస్ఎల్‌వి-సి59 ప్రయోగం నేటికి వాయిదా

- సాంకేతిక వైఫల్యమే కారణం
- నేటి సాయంత్రం 4.12 గంటలకు ప్రయోగిస్తాం: ఇస్రో
- ఉపగ్రహ శ్రేణి ప్రోబా3 లోనే సమస్య?

5లో

## ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం

### - మంత్రి లోకేష్



**విజయవాడ డిసెంబరు 4 ప్రభాత వార్త ప్రతినిధి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018లో వీరికీ ఈ పథకం ఉండేది. అప్పట్లో కళాశాలల్లో హాజరు గణనీయంగా పెరిగింది. 2019లో జగన్ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దుచేసింది. ఇప్పుడు మళ్లీ టిడిపి అధికారంలోకి రావడంతో ఈ పథకాన్ని అమలు చేయాలని మంత్రి నిర్ణయించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ పదోతరగతి పూర్తిచేసిన పేద విద్యార్థుల్లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా డ్రాపౌట్స్‌ను >>2



## రైల్వే ఎన్నికలలో తొలిరోజు 52.7శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 4,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలతో సహ దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై జరుగుతున్న ఎన్నికలు తొలిరోజు పోలింగ్ ముగిసే సమయానికి 52.70 శాతానికి చేరుకోవడం అందరిని సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తోంది. ఏపి, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 10డివిజన్‌లలో మొత్తం 170పోలింగ్ కేంద్రాలలో 78,434మంది ఓటర్లకు గాను తొలిరోజు 41,342మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికార వర్గాల సమాచారం. తొలిరోజు పోలింగ్ ముగిసే సమయానికి రైల్వే జీఎం కార్యాలయంలో (హెడ్ క్వార్టర్స్) 64.02శాతం ఓట్లు పోల్ కాగా సికింద్రాబాద్ డివిజన్‌లో-48.60శాతం ఓట్లు పోల్‌కాగా, హైదరాబాద్-48.72శాతం, విజయవాడ- 52.49 శాతం, గుంతకల్లు డివిజన్-52.86 >>2

## నేడే 'మహా' సిఎం ప్రమాణం

### ఫడ్నవిస్‌తోపాటు షిండే, అజిత్‌లు కూడా

### ఆజాద్ మైదాన్‌లో భారీ ఏర్పాట్లు

**ముంబయి,డిసెంబరు 4:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై నెలకొన్న ఉత్కంఠ ఎట్టకేలకు వీడింది. బిజెపి శాసనసభా పక్ష నాయకుడిగా దేవేంద్ర ఫడ్నవిస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం విధానసభ ఆవరణలో జరిగిన బిజెపి శాసనసభా పక్ష సమావేశంలో కేంద్ర పరిశీలకులు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సిఎం >>2



నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి కందుల

## సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరిస్తాం

### -మంత్రి కందుల దుర్గేష్

### నాటక అకాడెమీ చైర్మన్‌గా గుమ్మడి గోపాలకృష్ణ ప్రమాణం

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** కళలు సాంస్కృతిక వైభవాన్ని వైభవాన్ని పునరుద్ధరించటమే మా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి శాఖామాత్యులు కందుల దుర్గేష్ అన్నారు. నృత్య, నాటక, సృజనాత్మకత, సాంస్కృతిక అకాడమీలతో కళారంగానికి పూర్వ వైభవం తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో విజయవాడ దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో గాన గంధర్వులు, పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నాటకఅకాడమీ ఛైర్మన్‌గా గుమ్మడి గోపాలకృష్ణ ప్రమాణ స్వీకారమహోత్సవం అత్యంత వేడుకగా నిర్వహిం >>2

## వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో నాబార్డు కీలకం

### విజయవాడలో ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రులు కింజారపు, పయ్యావుల

### కౌలు సమస్యల పరిష్కారానికి త్వరలో ప్రత్యేక చట్టం: మంత్రులు

### డ్రోన్లతో వ్యవసాయానికి చర్యలు



బుధవారం నాబార్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు కింజారపు, పయ్యావుల

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చట్టం. తీసుకుని వస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్ వ్యవసాయమన్నారు.అందుకే ప్రభుత్వం వ్యవసాయానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.రాష్ట్రాభివృద్ధికి నాబార్డ్ తనవంతు కృషి చేస్తోందని అన్నారు.బుధవారం విజయవాడలోని స్టాలిన్ సెంట్రల్ కాంప్లెక్స్‌లో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్, నాబార్డ్ ఛైర్మన్ షాజీ కెవి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ. నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడంలో నాబార్డు విశేష కృషి చేస్తోందన్నారు. స్వర్ణాంధ్ర2047 లక్ష్యంతో వ్యవసాయ రంగానికి సిఎం చంద్రబాబు పెద్దపీట వేస్తూ ముందుకెళ్తున్నారని తెలిపారు. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.45 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు, గ్రామీణప్రాంతాలను అభివృద్ధి చేయడంలో నాబార్డ్ కీలక >>2

## వెలగపూడిలో సిఎం చంద్రబాబు సొంతిల్లు!

**విజయవాడ డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** వెలగపూడిలో సొంతింటిని నిర్మించుకునే ఆలోచనలో సిఎం చంద్రబాబు పడినట్లు కీలక సమాచారం. గత పదేళ్లుగా ఆయన కృష్ణా నది ఒడ్డున ఉండవల్లి కరకట్ట మార్గంలోని లింగమనేనికి చెందిని అతిథిగృహంలో ఉంటున్నారు. అమరావతి నిర్మాణం పనులు ఒక స్థాయికి వచ్చిన తరువాత వెలగపూడిలో సచివాలయానికి దగ్గరగా సొంతిల్లు నిర్మించుకుంటానని చంద్రబాబు చెబుతూ వచ్చారు.ఈ క్రమంలో ఆయన ఇటీవల రాజధాని ప్రాంతంలో ఇంటిస్థలం కొనుగోలు చేశారు. వివిధ ప్రాంతాల్లో అన్వేషించిన అనంతరం వెలగపూడి రెవెన్యూ పరిధిలోని ఈ స్థలాన్ని ఎంపిక చేశారు. 25వేల చదరపు గజాల ఈ ప్లాట్ ఈ-6 రోడ్డుకు ఆనుకొని ఉంది. ఇది ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రైతుల పేరిట ఉన్న రిటర్నబుల్ ప్లాట్. ఇప్పటికే ఆ రైతులకు డబ్బు చెల్లించినట్లు తెలిసింది. దీనికి నాలుగు వైపులా రోడ్డు ఉంది. రాజధానిలో కీలకమైన సీడ్ యాక్సెస్ మార్గం కూడా దీని పక్కనుంచే వెళ్తుంది. గెజిటెడ్ అధికారులు, ఎన్జీవోల నివాసర సముదాయాలు, న్యాయమూర్తుల బంగ్లాలు, తాత్కాలిక హైకోర్టు, విట్, అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ తదితర కీలక భవనాలు ఈ ప్లాట్‌కు రెండు కి.మీ పరిధిలోనే ఉన్నాయి. దాదాపు 5 ఎకరాల్లో ఉన్న ప్లాట్‌లో కొంత విస్తీర్ణంలోనే ఇల్లు నిర్మించి, మిగిలిన స్థలాన్ని ఉద్యానం, రక్షణ సిబ్బందికి గదులు, వాహనాల పార్కింగ్ తదితరాలకు వినియోగించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ ప్లాట్‌లో వివిధ చోట్ల మట్టి పరీక్షలు చేస్తున్నారు. దీంతో చంద్రబాబు చిరునామా ఇక వెలగపూడి కాబోతుందనే కథనాలు జోరుగా వస్తున్నాయి.



బుధవారం మంగళగిరిలో కలెక్టర్లు, అధికారులతో విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి అనగాని సత్యప్రసాద్

## అనర్హులకు కేటాయించిన ఇళ్ల పట్టాలు వెనక్కి

### లీజు, కేటాయింపు భూముల వినియోగంపైనా పరిశీలన

### రెవెన్యూ సదస్సులో అక్రమాల లెక్క తీస్తాం

### - రాష్ట్ర రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇళ్ల పట్టాల్లో అవకతవకల నిగ్గు తెలుస్తామని రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.వీడియో రెవెన్యూ సదస్సుల నిర్వహణ నేపథ్యంలో బుధవారం మంగళగిరిలోని సిసిఎల్ఏ కార్యాయలంలో జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో మంత్రి అనగాని సత్యప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.
భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదులు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి గ్రామంలోనూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గత ప్రభుత్వ పాపాల పరంపర కారణంగా భూవివాదాలు పెద్ద ఎత్తున పెరిగిపోయాయని, వాటన్నింటికీ పరిష్కారం చూపేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో ఆ గ్రామానికి సంబంధించిన అన్ని రకాల భూ రికార్డులను ప్రదర్శిస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న అసైన్డ్ భూములు, ఫ్రీ హోల్డ్ భూములు, లీజ్ భూములు, కేటాయింపు భూములు ఇలా అన్ని రకాల భూముల వివరాలు రెవెన్యూ సదస్సుల్లో ప్రకటిస్తామని చెప్పారు. ఆ గ్రామంలో ఎన్ని ఇళ్ల పట్టాలు మంజూరు చేశారనే వివరాలను కూడా వెల్లడిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో 22 లక్షల ఇళ్ల పట్టాలను ఇచ్చామని గొప్పగా చెప్పుకున్నప్పటికీ వాటిల్లో పెద్ద సంఖ్యలో లబ్దిదారులు ఇళ్ల స్థలాలు నావి అని చెప్పుకునేందుకు ముందుకు రావడం లేదని, అంటే ఇళ్ల పట్టాల మంజూరులోనూ పెద్ద >>2

## 3 సమస్యలపై ఇక ఉద్యమం

### రైతులు, కరెంటు ఛార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆందోళనలకు సిద్ధం

### ఈ నెల 11, 27, జనవరి 3న ఆందోళనలు: మాజీ సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల సమస్యలు, కరెంటు ఛార్జీల మోత.. ఫీజు రీయింబర్స్ మెంట్..మూడింటిపై ఆందోళన చేపడుతున్నట్లు మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈనెల 11, 27, 2025 జనవరి 3న ఈ ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వాన్ని నిలదీయడం. ఆయా అధికారిక కార్యాలయాల్లో వినతి పత్రాల సమర్పణ చేపట్టాలని ఆయన పార్టీ శ్రేణులను ఆదేశించారు.తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో వైయస్సార్సీ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులతో మాజీ సీఎం, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశ నిర్వహించారు. పలు అంశాలపై చర్చ. కార్యాచరణ ప్రణాళిక ఖరారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశలో చర్యలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలను కూటమి ప్రభుత్వం దగా చేస్తున్నదన్నారు. ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఇంతటి వ్యతిరేకత ఎప్పుడూ, ఎక్కడా చూడలేదు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్.. గాలికెగిరిపోయాయి. చెప్పిన అబద్దాలు, చేసిన మోసాలు ప్రజల్లో కోపంగా మారాయి. ఎక్కడికక్కడ ప్రజలు ప్రశ్నించే పరిస్థితి వచ్చిందన్నారు.
రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నీరు గారిపోయాయన్నారు. రైతులు, విద్యార్థులు, అన్ని వర్గాలు ఇబ్బంది పడుతున్నాయి. అయినా నిరసన వ్యక్తం చేసే పరిస్థితి కూడా లేదు. ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారు. రాష్ట్రమంతటా భయాందోళనలు నెలకొన్నాయి. ప్రభుత్వం కేసులు మ్యానుఫ్యాక్చరింగ్ చేస్తోందని వైయస్ జగన్ స్పష్టీకరించారు. ఎక్కడిక్కడ అవినీతి విచ్చలవిడిగా నడుస్తోంది. యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది. మద్యం, ఇసుక, పేకాట క్లబ్బుల్లో >>4

5-12pg2exHMNWJQE.qxd OK:5-12pg2exHMNWJQE.qxd 1/1/02 7:23 AM Page 1





మాజీ రాష్ట్రపతి ఆర్ వెంకటరామన్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# నాబార్డు కీలకం

>> పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు 64 శాతం, రాష్ట్ర జీడీపీలో నాబార్డ్ 34 శాతంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన సమయంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థలను అమరావతిలో నెలకొల్పేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌లో ఉన్న నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం రాష్ట్రానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమరావతిలో నిర్మించే నాబార్డ్ శాశ్వత ప్రాంతీయ కార్యాలయానికి ఇప్పటికే భూమిని కేటాయించడం జరిగిందని, దేశంలోనే ఎక్కడాలేని విధంగా అన్నిరకాల సదుపాయాలతో ఒక ఐకానిక్ నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయానికి పూర్వవైభవం తీసుకొస్తామని, కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం అమలు చేస్తున్నామన్నారు. ఫిషరీస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎగుమతులను మరింత ప్రోత్సహిస్తామన్నారు. డ్రోన్లతో వ్యవసాయం చేసేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే 40 వేల డ్రోన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. నాబార్డ్, బ్యాంకింగ్ సెక్టార్ ప్రభుత్వానికి సహకరించి రాష్ట్రాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. నాబార్డ్ సహాయంతో ప్రతిపాదించిన పథకాలు, ప్రాజెక్టులన్నింటినీ ప్రారంభించి మంజూరైన రుణాలను సద్వినియోగం చేసుకునేందుకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలు కృషి చేయాలని సూచించారు. భారత్ అతివేగంగా అభివృద్ధి చెందుతోందని, నాబార్డ్ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. బ్యాంకింగ్ నెట్ వర్క్‌ను బలోపేతం చేయడానికి మరియు సమ్మిళిత బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడానికి నాబార్డ్ విశేష కృషి చేస్తుందని, స్వయం ఉపాధిని పెంపొందించడం, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటులో నాబార్డ్ ముఖ్యపాత్ర పోషిస్తోందని తెలిపారు.

## తరగతి గదిలోనే టీచర్ అనుమానాస్పద మృతి

### పిల్లలు కొట్టడంవల్లే మృతిచెందాడని భార్య ఫిర్యాదు

**రాయచోటి,డిసెంబరు 4:** కడపజిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. తరగతి గదిలోనే ఓ ఉపాధ్యాయుడు అనుమానాస్పద స్థితిలోమృతిచెందాడు. పోలీసులు మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రాయచోటి పట్టణం కొత్తపల్లి ఉర్దూ హైస్కూలులో ఎజాస్ అహ్మద్ అనే ఉపాధ్యాయుడు తరగతి గదిలోనే కుప్పకూలాడు. విద్యార్థులు అల్లరిచేస్తుండగా వారిపై కేకలువేసే సమయంలో గుండెపోటుకు గురై కుప్పకూలినట్లు తెలుస్తోంది వెంటనే గమనించిన సిబ్బంది ఆయన్ను రాయచోటి ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు ధృవీకరించారు. అయితే తన భర్తది గుండెపోటు కాదని తరగతి గదిలో ముగ్గురు విద్యార్థులు బలంగా కొట్టడం వల్లే చనిపోయాడడని మృతుని భార్య రెహమూన్ ఆరోపించారు. మృతుని భార్య ఫిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదు చేసిదర్యాప్తుచేస్తున్నారు.

# స్వయం సహాయక సంఘాలు

>> చెప్పారు. ఎస్‌హెచ్‌జీ సభ్యుల తలసరి ఆదాయం రాష్ట్ర తలసరి ఆదాయం కన్నా చాలా తక్కువ ఉందని, దీనిపై దృష్టి పెట్టి వారి ఆదాయ మార్గాలు మెరుగు పరచేలా ఆలోచన చేయాలని ఆదేశించారు. ఇక అనుసరించాల్సిన వ్యూహాలపై స్వర్ణాంధ్రప్రదేశ్2047 కోసం పది సూత్రాలతో విజన్ పై సిఎం చంద్రబాబు వర్ణించారు. ఈ మేరకు 2047 విజన్ డాక్యుమెంట్ ఎకానమీ, సర్వీసెస్, భవిష్యత్తు ఆధారపడుతుందన్న సిఎం పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల వృద్ధి, నీటి వనరుల వృద్ధితో పాటు అగ్రి టెక్, ఉత్తమ లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన వనరుల పెంపు లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. డీప్ టెక్, స్వర్ణ ఆంధ్ర, ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టామన్న సిఎం నిర్దిష్ట కాలపరిమితిలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ చోటు చేసుకుంది. ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధన టార్గెట్‌గా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ప్రణాళిక రూపొందించినట్టు సీఎం చంద్రబాబు వివరించారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఏపీ అభివృద్ధి లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో రూపొందించినట్టు సిఎం స్పష్టం చేశారు. వ్యవసాయం, ఆక్వా తదితర రంగాల్లో అభివృద్ధి సాధించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్టు సిఎం నీతి ఆయోగ్ సిఇఒకి వివరించారు. ప్రభుత్వ ప్రాధాన్యాలైన పేదరిక నిర్మూలన, ఈజ్ ఆఫ్ లివింగ్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, డెమోగ్రాఫిక్ మేనేజిమెంట్, డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి గ్రోత్ ఇంజన్లతో వృద్ధి రేటు సాధించేలా ఈ ప్రణాళికలు రూపొందాయని వీటిని సమర్థంగా అమలు చేసేలా కార్యాచరణ చేసినట్టు సిఎం ఈ సమావేశంలో స్పష్టం చేశారు.

# భూ ప్రకంపనల ప్రభావం స్వల్పమే

>> సంభవిస్తే ఎటువంటి ప్రమాదాలకు అవకాశం ఉండదని రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. ప్రజలెవరూ ఆందోళన చెందొద్దని భరోసానిచ్చారు.

సిస్మిక్ జోన్ పరంగా చూసినా ప్రస్తుతానికి ఏపీ సేఫ్ జోన్‌లోనే ఉందని తెలిపారు. బుధవారం ఉదయం 7.27 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.0గా నమోదైంది. ఈ మేరకు హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్- ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు వెల్లడించారు. భూకంప కేంద్రం నుంచి 225 కి.మీ పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది. ఏపీలోని విజయవాడ విశాఖపట్నం, జగ్గయ్యపేట, నందిగామ, ఏలూరు సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. తెలంగాణలో హైదబాద్‌లో నగంలోని పలు ప్రాంతాలతో పాటు ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి ,వరంగల్,కరీంనగర్, జనగామ జిల్లాల పరిధిలో ప్రకంపనలు వచ్చాయి. హైదరాబాద్ నగర పరిధిలోని వనస్థలిపురం హయత్‌నగర్ , అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో భూమి కంపించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, హనుమకొండ, భూపాలపల్లితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు , భద్రాచలం , చర్ల, చింతకాని, నాగులవంచ, ఇల్లెందు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 3 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. ములుగు నుంచి 50 కిలోమీటర్ల ఈశాన్యం వైపు ఏటూరు నాగారం భూకంప కేంద్రంలో రిక్టర్ స్కేల్‌పై 5 తీవ్రతగా భూకంపం నమోదైందని వరంగల్ కాకతీయ వర్సిటీ జియాలజీ విభాగాధిపతి ఆర్.మల్లికార్జునరెడ్డి తెలిపారు. గతంలో 1969,2018 లో కొత్తగూడెం, భద్రాచలంలో భూ ప్రకంపనలు వచ్చాయని వెల్లడించారు. భూ కంపాలకు సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాలు మూడో జోన్ కిందికి వస్తాయన్నారు.

# నేడే 'మహా' సిఎం ప్రమాణం

>> విజయ్ రూపానీలు ఎమ్మెల్యేలతో చర్చలుజరిపారు. చివరకు ఫడ్నవిస్‌ను ఏకగ్రీవంగా ప్రతిపాదించడంతో మూడోసారి ముఖ్యమంత్రిగా దేవేంద్ర గంగాధర ఫడ్నవిస్ ప్రమాణస్వీకారానికి అడ్డంకులు తొలగిపోయాయి. నిన్నమొన్నటివరకూ ఏక్‌నాథ్‌షిండేతో ఉన్న అభిప్రాయబేధాలకు తెరపడింది. హైకమాండ్‌జోక్యంతో షిండే మెత్తబడినట్లే తెలుస్తోంది. సుమారు పక్షంరోజులపాటు కొనసాగిన అనిశ్చితికి ముఖ్యమంత్రి, ఇద్దరు డిప్యూటీ సీఎంల నియామకంతో తెరపడుతోంది. అలాగే మహాయుతి పార్టీల శాసనసభా పక్ష సమావేశంలోకూడా ఫడ్నవిస్‌సీఎం అభ్యర్థిత్వానికి ఆమోదం లభించడంతో ముగ్గురు దిగ్గజనేతల సమక్షంలో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని లేఖ ఇచ్చారు. దీనితో గవర్నర్ రాధాకృష్ణన్‌కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసి మెజార్టీనిరూపించుకోవాలని సూచించారు. గురువారం ఆజాద్‌మైదాన్‌లో సాయంత్రం ఐదు గంటలకు ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్‌షిండే, అజిత్‌పవార్‌లచేత గవర్నర్‌ప్రమాణ స్వీకారంచేయిస్తారు. ఈ ముగ్గురు మాత్రమే తొలుత ప్రమాణంచేస్తారని, కేబినెట్‌పదవుల పంపకాలు ముగిసిన తర్వాత కేబినెట్‌ప్రమాణ స్వీకారం ఆపై స్పీకర్ ఎన్నికలు కొనసాగుతాయని కేంద్రదూతలు ప్రకటించారు.



బుధవారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ జీ, అధికారులు

# సిఎం చంద్రబాబుతో నాబార్డు ఛైర్మన్ భేటీ

## గ్రామీణాభివృద్ధికి రుణ పరిమితి పెంపునకు అంగీకారం

### నాలెడ్జ్ ఎకానమీకి నాబార్డు సంపూర్ణ సహకారం

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి మరింత రుణం అందించేందుకు సహకారం అందిస్తామని నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ జీ హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలను నాలెడ్జ్ ఎకానమీలో మరింత మెరుగు పరిచేందుకు పూర్తి మద్ధతిస్తామని అన్నారు. ఉండవల్లి నివాసంలో సిఎం చంద్రబాబుతో నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ జీ బుధవారం సమావేశమయ్యారు. వ్యవసాయం, గ్రామీణాభినాభివృద్ధి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు సహకారం, మత్స్య రంగం అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. స్వయం సహాయక బృందాలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు నాబార్డు మద్ధతుగా నిలుస్తుందని షాజీ కృష్ణన్ జీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రూరల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్మెంట్ ఫండ్ కింద పిపిపి విధానంలో రాష్ట్రవాటాగా వయబిలిటీ గ్యాప్ నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని సిఎం అన్నారు. ఏపీకి ఆర్ఐడీఎఫ్ కింద అందించే అదనపు కేటాయింపులు, సహకార సంఘాలకు రాయితీలు మరింత అందిస్తామని షాజీ కృష్ణన్ జీ పేర్కొన్నారు.

# సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరిస్తాం

>> చారు. ముందుగా కీ.శే. పద్మశ్రీ. ఘంటసాల విగ్రహానికి మంత్రి కందులు దుర్గేష్, గుమ్మడి గోపాల కృష్ణ, నాయకులు, కళాకారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గా గుమ్మడి గోపాలకృష్ణ చేత మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పద్య నాటకంలో గుమ్మడితో సరితూగగల సమకాలిన నటుడు లేడని గుర్తుచేశారు. మన తెలుగు ఖ్యాతిని దేశ, విదేశాల్లో పెంపొందించారన్నారు. అసలు తెలుగు సంస్కృతిలోనే పద్య నాటకం ఒక భాగమని, రాగయుక్తంగా పద్య నాటకాన్ని ప్రదర్శించడంలో మన శైలీ ప్రపంచంలో మరే భాషకు లేదన్నారు. అంతటి విశిష్టత ఉన్న పద్య నాటకం కీర్తిని దశదిశలా వ్యాపించచేసిన గుమ్మడి గోపాలకృష్ణ మనందరికి ఆదర్శనీయుడని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కళాకారులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, వారికి నిలిచిపోయిన పింఛన్లు మరలా పునరుద్ధరించాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. పర్యాటక, కళా రంగాన్ని పెంచి పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవి రెండు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని, పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందించేందుకు కళాకారులు తమ వంతు సహకారం అందిస్తూ వస్తున్నారని ఇకపై కూడా వారి సేవలు సద్వినియోగం చేసుకుంటామన్నారు. కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ఒక రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇకపై కళాకారుల జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కళారంగం గొప్పతనానికి వన్నె తెచ్చిన గుమ్మడి సారధ్యంలో ఇక ఆయా రంగాలు కొత్త శోభను సంతరించుకుని నూతన కళాకారులకు కొత్త ఊపు తెస్తారని ఆశిస్తున్నానన్నారు. తొలి నాళ్లలో సినిమాటోగ్రఫీ మంత్రిగా చేసిన నేటి సీఎం చంద్రబాబు, స్వయాన కళాకారుడైన నేటి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో సాంస్కృతిక వైభవం వెలుగొందుతొందని మంత్రి కందుల దుర్గేష్ నొక్కి వక్కాణించారు.నాటక అకాడమి నూతన ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ తనకు ఛైర్మన్ గా పదవి రెండోసారి ఇవ్వడంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మొదటి సారి కూడా ఇదే రోజున అంటే డిసెంబర్ 4న ప్రమాణ స్వీకారం చేశానన, మళ్లీ రెండో సారి కూడా డిసెంబర్ 4న ప్రమాణ స్వీకారం చేయడం గొప్పగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పద్మశ్రీ వచ్చిన కళాకారులను సైతం పిలిచి ఒక్క శాలువా కప్పిన దాఖలాలు లేవని ఎద్దేవాచేశారు. ముందుగా కీ.శే. పద్మశ్రీ. ఘంటసాల పాటల కచేరీని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన ఛైర్మన్‌ను మంత్రి, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావ్, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఛైర్మన్ తేజశ్వీలు, నాయకులు, కళాకారులు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు.

# ఇళ్ల పట్టాలు వెనక్కి

>> కుంభకోణం జరిగిందని అర్థమోతోందన్నారు. వైసీపీ కార్యకర్తలకు పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలను కట్టబెట్టినట్లు తెలుస్తోందని, వీటన్నింటిపైన రెవెన్యూ సదస్సుల్లో చర్చించి లబ్దిదారుల జాబితాలను వెల్లడించి అనర్హులను తేలుస్తామని చెప్పారు. అనర్హులుగా తేలిన వారి నుండి ఇంటి స్థలాన్ని వెనక్కి తీసుకొని అర్హులైన లబ్ధిదారులకు కేటాయిస్తామని తెలిపారు. ఇళ్ల పట్టాల అంశంలోనే కాక అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్ చేసిన వాటిల్లో ఏవైనా అక్రమాలు జరిగాయా అనేది కూడా రెవెన్యూ సదస్సుల్లో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. లీజు భూములు, కేటాయింపు భూములు ఆ గ్రామంలో ప్రయోజనకరంగా ఉన్నాయో లేవో పరిశీలిస్తామని, వాటిల్లోనూ అక్రమాలు జరిగితే వాటిని తిరిగి తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. సామన్యుల భూములను అక్రమంగా 22ఏ లో చేర్చారా లేదా అనే అంశాన్ని కూడా రెవెన్యూ సదస్సుల్లో పరిశీలిస్తామని, ఎవరైనా నష్టపోతే వారికి న్యాయం చేస్తామని చెప్పారు. అలాగే బలవంతంగా సామన్యుల నుండి ఎవరైనా భూములు లాక్కున్నారా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని, వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కొత్త రేషన్ కార్డుల మంజూరుపైన కూడా రెవెన్యూ సదస్సుల్లో చర్చిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అన్ని రకాల భూ వివాదాలకు పరిష్కారం చూపేందుకే ఈనెల ఆరో తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా 17,564 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం భూ వివాదాలను పరిష్కరించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయకపోగా...వారి స్వార్థం కోసం, భూములను ప్రజల నుండి లాగేసుకునేందుకోసం మరిన్ని సమస్యలను కల్గించారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్రంలో భూ వివాదాలు నెలకొన్నాయని చెప్పారు. వీటిని పరిష్కరించి సామాన్య ప్రజలకు న్యాయం చేసే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు రెవెన్యూ అంశాలపైన సమీక్షలు చేస్తున్నారని చెప్పారు.

# 52.7 శాతం పోలింగ్

>> శాతం, గుంటూరు-55.85శాతం, నాందేడ్-50.39శాతం, తిరుపతి వర్క్‌షాప్-61.15శాతం, గుంటుపల్లి(రాయనపాడు) వర్క్‌షాప్-59.02శాతం, లాలాగూడ వర్క్‌షాప్-72.18శాతం చొప్పున తొలిరోజు మొత్తం 52.70 శాతం ఓటింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాలలో అక్కడక్కడా చెదురుమదురుగా సంఘటనలు మినహా మిగిలిన అన్ని ప్రాంతాలలో ఎన్నికలు సజావుగా జరిగినట్లు సమాచారం. జోనల్ స్థాయి ఎన్నికల అధికారులు,నాయకులు ఎన్నికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు,అవాంతరాలు ఉత్పన్నం కాకుండ తొలిరోజు సజావుగా నిర్వహించారు.

**గుంతకల్లు డివిజన్‌లో :**

రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్‌లో కార్మికుల/ఓటర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని ఎన్నికల యంత్రాంగం మొత్తం 34పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటిలో డివిజనల్ కేంద్రంలో ఆరు పోలింగ్ కేంద్రాలుండగా అన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలే. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు తొలిరోజున డివిజన్ వ్యాప్తంగా 52.86శాతంగా పోలింగ్ నమోదైంది. (పోలింగ్ శాతం మరింతపెరిగే అవకాశం ఉంది) ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు సంభవించకుండ ఎన్నికల అధికారులు,రైల్వేరక్షక దళం,స్థానిక పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు,భద్రతలను ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికార యంత్రాంగం,రైల్వే మజ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శులు విజయ్‌కుమార్, ప్రభాకర్, ప్రభుతులు,అర్బన్ సిఐ మనోహర్‌ల పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహిస్తున్నారు.

# ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం

>> కొంత తగ్గించే అవకాశం ఉంది. సంకల్ప్ ద్వారా చేపట్టిన మదింపు ఆధారంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి లెక్చరర్లు, సిబ్బందిని కేర్‌టేకర్లుగా నియమించాలి. కళాశాలల్లో దెబ్బతిన్న భవనాలకు మరమ్మతులు చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా 7న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి. సిఎం చంద్రబాబుతో పాటు నేనూ ఈ సమావేశానికి హాజరవుతాను అని తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన లక్ష్యంగా స్టార్ రేటింగ్ ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే పాఠ్యాంశాల కోసం ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సలహాలు తీసుకోవాలి. విద్యార్థులకు జపనీస్ విధానంలో జీవన నైపుణ్యాలు అలవరిచేలా చర్యలు తీసుకోవాలి. పాఠశాల విద్యకు గొడ్డలపెట్టులా గత ప్రభుత్వం తెచ్చిన జీఓ-117ను రద్దుచేయాలని నిర్ణయించిన నేపథ్యంలో మెరుగైన విధానం అమలుకు గ్రామస్థాయిలో అభిప్రాయ సేకరణ జరపాలి. పాఠశాల ఆవరణల్లో ఉద్యోగ మేళాలకు మినహా ఎలాంటి కార్యకలాపాలకూ అనుమతి ఇవ్వకూడదు అని మంత్రి లోకేశ్ సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి కేజీ నుంచి పీజీ వరకు కరికులం ప్రక్షాలనపై సమావేశంలో చర్చించారు. సమీక్షలో పాఠశల విద్య కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్లు విజయరామరాజు, కృతికాశుక్లా పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-12-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
చవితి మ.12.50
ఉత్తరాషాఢ సా.5.26
వర్జ్యం : రా.9.24-11.00
దు.ఉ.10.15-11.00, 2) మ.2.42-3.27
శుభసమయం : ఉ.3.45-4.20,
సా.6.00-7.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:**జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరింపబడతాయి. వ్యవహారాలలో విజయం

**వృషభం:**ఆశించిన బదిలీ లేక ఉద్యోగపరమైన ఉన్నతిని పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మిథునం:** తీసుకునే నిర్ణయాలు గొప్పగా ఉండవు. నిష్ణాతుల సలహాలను పరిగణలోనికి తీసుకోవడం మంచిది.

**కర్కాటకం :** ఇతరులకు కీలకమైన బాధ్యతలను అప్పగించండి. సోదరీ వర్గాన్ని ఆదరిస్తారు.

**సింహం:** కుటుంబ బాధ్యతలను, వృత్తి వ్యాపారాలను సమపాళ్ళలో సమర్థించుకోగలుగుతారు.

**కన్య :** అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు.

**తుల :** ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

**వృశ్చికం:** కోర్టు కేసుల నుండి బయట పడతారు. మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుంటారు.

**ధనుస్సు:** పాతమిత్రుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. స్థలం కొనుగోలు చేస్తారు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు బదిలీల సూచన.

**కుంభం:** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ధనలాభం.

**మీనం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. అప్రయత్నంగా అవకాశాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 04/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 172916
2nd Prize Rs.7000/- 59624
3rd Prize Rs.3500/-
16904 24395 25930 37653 67843
82234 85067 93224 94412 98065
4th Prize Rs.200/-
2982 3408 4301 6441 6470
7656 8320 9184 9756 9970
5th Prize Rs.100/-
1308 2012 2024 2533 6003
7230 7802 7944 9478 9900
6th Prize Rs.50/-
0057 2198 4047 5623 6856 8501
0168 2429 4343 5726 6924 8594
0256 2579 4462 5782 7000 8658
0397 2584 4513 5904 7083 8719
0569 2659 4530 5983 7161 8859
0596 2785 4532 6098 7212 8885
0732 2963 4696 6109 7303 8954
0852 3021 4727 6226 7363 9055
1165 3081 4949 6366 7412 9147
1208 3576 5010 6416 7425 9439
1550 3578 5032 6445 7457 9658
1607 3601 5154 6544 7861 9695
1648 3615 5316 6607 7895 9737
1711 3634 5341 6649 7906 9817
1798 3814 5368 6695 8108 9827
1862 3823 5509 6719 8130
2189 3909 5513 6847 8394

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 321122
2nd Prize Rs.7000/- 36090
3rd Prize Rs.3500/-
04639 09338 21982 37216 38167
57777 58915 64893 67186 94840
4th Prize Rs.200/-
1015 3119 4586 6316 6360
6926 7410 7452 9567 9569
5th Prize Rs.100/-
0479 1213 2900 4224 4529
5244 6989 9121 9651 9815
6th Prize Rs.50/-
0072 1994 3300 4759 6464 8364
0142 2012 3323 4777 6542 8403
0177 2029 3330 4910 6553 8524
0308 2088 3673 5195 6738 8614
0388 2131 3768 5201 6907 8728
0563 2221 3781 5209 6924 8810
0687 2260 3818 5496 6958 8992
0726 2391 4313 5499 6978 9035
0746 2569 4390 5522 7017 9115
0918 2937 4394 5645 7256 9132
1060 2943 4528 5806 7296 9325
1120 2993 4564 5919 7839 9332
1171 3050 4571 5938 7883 9401
1540 3209 4616 6244 8004 9593
1697 3219 4654 6361 8179 9774
1825 3263 4665 6366 8248
1869 3287 4692 6455 8297

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 583928
2nd Prize Rs.7000/- 49909
3rd Prize Rs.3500/-
00009 11678 22480 30707 30805
36634 63332 63881 71792 89289
4th Prize Rs.200/-
0088 0626 1805 1990 4264
4722 6076 7356 7630 9219
5th Prize Rs.100/-
1546 3595 4903 6813 7070
7163 7896 8155 9214 9949
6th Prize Rs.50/-
0014 1012 2569 4653 6810 8857
0077 1128 2588 4863 6995 8898
0158 1272 2759 5004 7145 8951
0164 1514 2766 5190 7187 8954
0230 1576 2855 5346 7215 9061
0407 1589 3151 5572 7301 9074
0432 1641 3751 5676 7335 9126
0456 1708 3776 5694 7363 9128
0496 1710 3896 5792 7407 9372
0500 1742 3947 5963 7589 9429
0572 1843 4083 6018 7733 9669
0587 1948 4168 6071 7803 9750
0686 2226 4186 6415 8015 9763
0799 2235 4353 6473 8154 9784
0825 2345 4446 6509 8348 9805
0910 2359 4544 6525 8363
0974 2361 4610 6766 8643

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 285734
2nd Prize Rs.7000/- 19712
3rd Prize Rs.3500/-
00224 02091 04864 45456 60927
61708 67970 70184 89620 93952
4th Prize Rs.200/-
0506 0531 0969 0979 1100
3126 3622 3891 6954 7326
5th Prize Rs.100/-
1254 2819 2860 4029 6120
6361 6643 7132 8315 8980
6th Prize Rs.50/-
0005 2005 3616 4962 7181 8486
0014 2026 3632 5005 7336 8503
0021 2040 3709 5378 7435 8550
0053 2100 3806 5477 7544 8782
0122 2132 3868 5542 7562 8954
0253 2447 4061 5604 7659 9132
0516 2559 4084 5628 7799 9164
0577 2572 4090 6070 7807 9624
0589 2737 4120 6074 7877 9631
0851 2909 4276 6112 7884 9651
1249 3067 4343 6138 8022 9656
1389 3168 4401 6175 8255 9739
1547 3297 4589 6210 8319 9884
1559 3323 4601 6251 8345 9908
1734 3347 4696 6383 8359 9998
1737 3387 4763 6698 8410
1826 3604 4858 6926 8455

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 698645
2nd Prize Rs.7000/- 10924
3rd Prize Rs.3500/-
01832 08818 21027 25350 40254
61704 77056 80230 88406 93530
4th Prize Rs.200/-
0497 2355 2779 3347 3495
5467 5748 6727 8271 9944
5th Prize Rs.100/-
1971 2075 3144 4858 5655
5850 5974 7863 9378 9574
6th Prize Rs.50/-
0046 1771 3220 4899 6994 8871
0048 1940 3329 5150 7125 9096
0081 1962 3397 5162 7134 9136
0442 2095 3528 5201 7221 9337
0495 2196 3729 5685 7246 9358
0889 2378 3742 5746 7399 9472
1001 2398 3756 5782 7634 9592
1051 2403 3908 5789 7878 9619
1124 2415 4010 5868 7898 9650
1240 2513 4082 6028 7993 9735
1372 2555 4211 6090 8022 9790
1407 2677 4393 6143 8109 9836
1411 2734 4645 6264 8123 9876
1543 2840 4676 6291 8228 9915
1642 2997 4695 6379 8393 9934
1717 3005 4786 6851 8453
1745 3063 4842 6958 8527

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 314421
2nd Prize Rs.7000/- 90200
3rd Prize Rs.3500/-
04830 05195 08852 11070 19802
33027 37388 55824 61559 91277
4th Prize Rs.200/-
0630 1037 2852 3400 4810
5133 6082 6354 7298 8378
5th Prize Rs.100/-
0566 0988 4088 4776 4917
6033 6300 6901 6957 8291
6th Prize Rs.50/-
0057 1500 3277 4550 7001 8825
0090 1694 3301 4664 7276 8963
0121 1868 3310 4679 7561 8972
0161 1884 3338 4893 7737 9064
0381 2390 3642 4894 7746 9143
0463 2602 3687 4925 7821 9296
0571 2606 3707 5087 7858 9361
0830 2801 3748 5355 7863 9365
0896 2810 3851 5717 7886 9376
0899 2834 3870 5723 7888 9487
0918 2963 3937 5841 7900 9509
0928 2984 3938 5947 8346 9595
0956 3007 3971 6614 8414 9662
1063 3021 4416 6723 8497 9800
1261 3046 4456 6773 8530 9844
1313 3136 4495 6849 8544
1398 3171 4518 6963 8673



THE GOVERNMENT OF BODOLAND
Results of 04/12/2024
M.R.P. ₹.2/-



ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 581574
2nd Prize Rs.7000/- 07580
3rd Prize Rs.3500/-
02526 04126 24796 29262 30433
52470 75976 79837 81781 82580
4th Prize Rs.200/-
1839 2048 3480 6415 6721
7263 7556 8444 9196 9610
5th Prize Rs.100/-
0640 1484 1690 2579 3187
4003 4798 5155 6982 9023
6th Prize Rs.50/-
0039 1681 3441 4746 6775 8737
0118 1686 3563 4831 7081 8859
0168 1745 3818 5037 7189 9064
0295 1775 3912 5097 7446 9087
0478 1780 4014 5118 7681 9202
0486 1908 4244 5149 7787 9255
0568 2103 4476 5407 7873 9469
0647 2117 4504 5510 7888 9543
0660 2147 4539 5526 7913 9660
0954 2313 4556 5731 7991 9702
1126 2803 4605 5758 8040 9775
1249 2829 4622 5963 8254 9786
1350 3110 4626 6338 8395 9790
1519 3230 4666 6572 8451 9874
1571 3264 4668 6576 8610 9908
1627 3306 4686 6654 8632
1644 3342 4719 6668 8640

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 455277
2nd Prize Rs.7000/- 25808
3rd Prize Rs.3500/-
11654 34213 36219 47273 62679
77272 89390 92219 92988 99961
4th Prize Rs.200/-
0669 1408 2136 2478 2569
3074 3869 4425 5280 9021
5th Prize Rs.100/-
0061 0072 1638 2632 5903
7504 7799 7831 8918 9139
6th Prize Rs.50/-
0005 1768 3653 5488 6754 8346
0011 1883 3793 5738 7003 8443
0022 1908 3866 5829 7010 8760
0163 2148 3937 5937 7073 8771
0412 2257 4118 5969 7117 8805
0454 2730 4162 6035 7213 9016
0556 2815 4259 6165 7324 9290
0586 2881 4281 6195 7530 9335
0675 2915 4417 6283 7587 9370
0825 2926 4690 6295 7593 9394
0914 3068 4868 6308 7729 9468
0975 3161 5077 6374 7864 9538
1200 3179 5099 6390 7917 9588
1253 3256 5190 6516 7987 9704
1464 3353 5390 6548 7989 9889
1504 3445 5405 6675 8069
1562 3469 5480 6711 8336

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 125852
2nd Prize Rs.7000/- 54608
3rd Prize Rs.3500/-
19952 23645 36857 38915 55365
65060 66973 74855 75480 99516
4th Prize Rs.200/-
0046 0379 2255 3969 4564
4599 5002 5660 5706 7460
5th Prize Rs.100/-
0097 1373 4010 5942 6347
6770 7322 7946 8943 9310
6th Prize Rs.50/-
0064 2040 3080 5807 6862 8409
0209 2050 3423 5818 7031 8520
0298 2148 3870 5853 7059 8673
0890 2257 3872 5912 7068 8892
0932 2316 3943 6031 7074 8944
0957 2368 3947 6071 7106 8988
1030 2490 4099 6098 7149 9021
1250 2531 4240 6145 7227 9307
1465 2567 4335 6225 7416 9312
1591 2701 4454 6354 7521 9322
1645 2706 4874 6399 7854 9402
1702 2818 4976 6416 7864 9469
1859 2948 5059 6482 7978 9696
1870 2977 5285 6495 8080 9720
1879 2997 5574 6589 8166 9889
1965 3001 5633 6698 8173
2014 3046 5715 6836 8328

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 448837
2nd Prize Rs.7000/- 73695
3rd Prize Rs.3500/-
15192 29345 29640 35484 64698
74592 76448 87646 93901 98962
4th Prize Rs.200/-
2185 5080 5213 6577 6696
6883 6931 8125 8308 9888
5th Prize Rs.100/-
0601 1661 3161 3654 3731
6249 6380 9311 9775 9903
6th Prize Rs.50/-
0102 1431 3115 4826 6558 8513
0169 1528 3150 4906 6629 8751
0270 1712 3180 5098 7065 8896
0349 1717 3282 5175 7128 8906
0502 1732 3395 5264 7168 8928
0547 1885 3398 5358 7253 8965
0556 2129 3941 5391 7431 8990
0624 2147 4077 5395 7453 9038
0653 2400 4216 5475 7827 9101
0654 2410 4291 5640 7828 9209
0709 2443 4304 5876 7841 9273
0747 2772 4359 5897 7866 9286
0795 2813 4406 5937 8107 9624
1022 2877 4421 5949 8168 9671
1130 2881 4463 5975 8178 9787
1180 2900 4484 6003 8256
1321 3001 4690 6076 8316


SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 258430
2nd Prize Rs.7000/- 71930
3rd Prize Rs.3500/-
14359 14586 25896 36943 47630
58597 69450 71169 82369 93178
4th Prize Rs.200/-
2096 3265 4023 4040 4130
5474 6622 7204 7338 8677
5th Prize Rs.100/-
0636 1181 2104 2890 3592
3960 5009 5628 6985 8161
6th Prize Rs.50/-
0065 2416 3732 5380 7043 8527
0147 2425 3742 5490 7089 8688
0499 2577 4078 5510 7140 8751
0678 2717 4183 5606 7148 8849
0805 2744 4197 5738 7237 8964
0827 2749 4364 5849 7520 9001
0897 2775 4365 5967 7562 9029
1116 2885 4419 6032 7564 9394
1135 3097 4449 6079 7574 9407
1211 3106 4476 6202 7608 9589
1228 3141 4617 6303 7650 9722
1341 3243 4662 6540 7741 9735
1437 3375 4760 6667 7870 9919
1595 3396 4988 6717 7923 9921
1825 3481 5085 6771 8109 9950
1909 3527 5197 6783 8220
1947 3534 5212 6946 8263

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 946232
2nd Prize Rs.7000/- 68106
3rd Prize Rs.3500/-
13451 13839 24622 35272 46596
57727 68681 79526 81713 92119
4th Prize Rs.200/-
1900 2307 3359 4166 4444
5544 7060 7392 9558 9791
5th Prize Rs.100/-
1905 2794 3099 4244 4371
6215 7113 8042 8296 9937
6th Prize Rs.50/-
0073 1166 3020 5454 6807 8366
0087 1197 3044 5464 6828 8490
0141 1210 3192 5543 6834 8721
0149 1242 3450 5711 6875 9089
0270 1271 3696 5752 6974 9129
0294 1573 3789 5776 6991 9143
0315 1815 3963 6023 7107 9170
0355 2136 4002 6338 7182 9499
0456 2197 4437 6434 7481 9715
0488 2214 4497 6455 7530 9738
0497 2284 4611 6546 7653 9794
0507 2333 4620 6550 7794 9801
0523 2357 4666 6569 7816 9852
0569 2382 4934 6650 7857 9924
0698 2415 4952 6665 8052 9982
0742 2788 5005 6677 8177
0935 2839 5158 6778 8244

05-12Pg3exHMNWJQEKT.qxd OK:05-12Pg3exHMNWJQEKT.qxd 1/1/02 7:10 AM Page 1



# పోలవరం పునరావాస పనుల అదనపు ధరల చెల్లింపునకు ఆస్కారం : సీఎం చంద్రబాబు



**విజయవాడ డిసెంబర్ 04 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పునరావాస పనులు చేస్తున్న కాంట్రాక్టర్లుకు జీవో 35ను వర్తింపజేసేందుకు ఆలోచన చేస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడో ఆగిపోయిన పనులను ఇప్పుడు పాత ధరలకు చేసేందుకు కాంట్రాక్టర్లు అంతగా ఆసక్తి చూపడం లేదు. జీవో 35 ప్రకారంఅదనపు ధరలు చెల్లించేందుకు ఆస్కారం ఉంటుందనే సూచనల వచ్చాయి.ఈ క్రమంలో ఈ అంశంపై సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఈలోపు షెడ్యూల్ రూపకల్పనకు మరింత లోతుగా అధ్యయనం చేయాలన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయగలమని అధికారులు సీఎంకు నివేదించారు. షెడ్యూలు ప్రకటించి పనులు ప్రారంభమైన తర్వాత ఒక్కరోజు కూడా వృథా కాకూడదని ముఖ్యమంత్రి చెప్పారు.. పోలవరంలో 41.15 మీటర్ల ఎత్తుకు నీటిని నిల్వ చేసేందుకు వీలుగా పునరావాసం చేపట్టేందుకు మొత్తం 38060 కుటుంబాలను తరలించాల్సి ఉంది. ఇందులో 20946 కుటుంబాలను తరలించేందుకు అవసరమైన గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలంటే ప్రస్తుతం ఇంకా రూ.428.05 కోట్ల విలువైన పనులు మిగిలి ఉన్నాయి. ఈ టెండర్లన్నీ ఎప్పుడో పిలిచినవి. ప్రస్తుతం పాత ధరలకు పనిచేసేందుకు గుత్తేదారులు సిద్ధంగా లేరు. ఈ పనులకు తాజాగా అంచనాలు రూపొందించి మళ్లీ టెండర్లు పిలిస్తే రూ.1091 కోట్ల ఖర్చవుతాయి. అదే జీవో 35ను పాత ఒప్పందాలకు వర్తింపజేస్తే రూ.502.57 కోట్లు ఖర్చవుతుంది. అందువల్ల జీవో 35 వర్తింపజేసేందుకు అనుమతి ఇవ్వాలి అని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ కోరగా ముఖ్యమంత్రి చర్చించి అంగీకరించారు. పోలవరంలో రూ.996.47 కోట్ల పెండింగు బిల్లులు ఉన్నాయని అవి చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని మళ్లీ అడ్వాన్సుగా నిధులు కోరవచ్చని తెలిపారు. తక్షణమే పెండింగు బిల్లులు చెల్లించాలని సీఎం ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టును విదేశీ నిపుణుల బృందం సందర్శించడం వారు చేసిన సూచనలు, వాటికి అనుగుణంగా ఏం చేస్తున్నదీ జలవనరులశాఖ అధికారులు ముఖ్యమంత్రి నివేదించారు. గోదావరి వరద జలాలను బనకచర్ల రెగ్యులేటర్ కు మళ్లించే ప్రాజెక్టును ఆర్థికంగా భారమైనా చేపడదామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వివిధ ఏజెన్సీలకు ఈ ప్రతిపాదనను అప్పచెప్పి అధ్యయనం చేయించాలని ఆయన ఆదేశించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ముందుకు తీసుకువెళ్లేందుకు పర్యావరణ అనుమతుల పరంగా సమస్యలు ఉన్నాయని అధికారులు సీఎం కు చెప్పారు. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదులతో ఈ అంశంపై పోరాడి తగిన పరిష్కారం చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. హంద్రీనీవా కాలువ లైనింగ్, వెడల్పు పనులకు సంబంధించి త్వరగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. వెలిగొండ పనులపైనా సమీక్షించారు. 2026 జూన్ నాటికి ఈ పనులు పూర్తి చేయాలన్నారు.

# సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాల నిర్వహణకు రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ను సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా నియమించారు.ఈ పదవి క్యాబినెట్ ర్యాంక్ తో ఉంటుంది.ఈ పదవికి పెందుర్తి వెంకటేష్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సీఎం చంద్రబాబు కార్యక్రమాలు, పర్యటనలు,సమావేశాలకు సంబంధించి ముందస్తు పర్యవేక్షణ, ఏర్పాటురు సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ చూస్తారు.

# అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు అత్యాధునిక ఎల్‌హెచ్‌బి బోగీలు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 4,ప్రభాతవార్త** సీమాంధ్ర మీదుగా ప్రస్తుతం షాలిమార్-వాస్కో-షాలిమార్‌ల మధ్య తిరిగే అమరావతి ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులకు జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బి బోగీలతో నడుపనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 16న సోమవారం షాలిమార్ నుంచి వాస్కోడగామాకు బయలుదేరే నెంబర్ 18047అమరావతి ఎక్స్‌ప్రెస్‌తో ఎల్‌హెచ్‌బి బోగీలను ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 19న గురువారం వాస్కోడగామా నుంచి షాలిమార్‌కు బయలుదేరే నెంబర్ 18048అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ఎల్‌హెచ్‌బి బోగీలతో నడుపనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# 8వ వేతన సంఘం ఏర్పాటు ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదు!

## - రాజ్యసభలో కేంద్రం వెల్లడి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 4,ప్రభాతవార్త** కేంద్రప్రభుత్వ సిబ్బందికి సంబంధించి 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ కూడా కేంద్రప్రభుత్వం వద్ద లేదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఉత్తరప్రదేశ్, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు జావేద్ అలీఖాన్,రామ్‌జీ లాల్ సుమన్‌లు అడిగిన ప్రశ్నకు(ప్రశ్న నెంబర్: 870)కి సమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌదరి ప్రత్యుత్తరం ఇస్తూ,కేంద్ర 8వ వేతన సంఘం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన ఏదీ కూడా ప్రస్తుతానికి ప్రభుత్వం వద్ద లేదని సమాదానం ఇచ్చారు.

# మంత్రి లోకేశ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసి డ్రైవర్ లోవరాజు



**విజయవా[illegible] ప్రతినిధి:** నిధి ని[illegible] స్టెప్పులు వేసి సస్పెన్షన్‌కు గురైన తుని ఆర్టీసీ డిపో డ్రైవర్ లోవరాజు మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేశ్ ను కలిశారు. తన సస్పెన్షన్ రద్దు చేయించి, తిరిగివిధుల్లోకి తీసుకునేలా చొరవ చూపించిన మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ జిల్లా తుని ఆర్టీసీ డిపోలో లోవరాజు అవుట్ సోర్సింగ్ విధానంలో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. అక్టోబర్ 24 న బస్సు రౌతులపూడి నుంచి తుని డిపోకు వెళ్తుండగా మార్గమధ్యలో కర్ర లోడ్‌తో ట్రాక్టర్ అడ్డొచ్చింది. చిన్న రోడ్డు కావడం, బస్సు ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లో బస్సు ను నిలిపివేశారు. ఈ లోగా ప్రయాణికులకు వినోదం పంచడానికి లోవరాజు సరదాగా సినిమా పాటకు డ్యాన్స్ వేశారు. దీన్ని ఓ యువకుడు వీడియో తీయడంతో వైరల్ అయ్యింది. సోషల్ మీడియాలో డ్రైవర్ చేసిన డ్యాన్స్ చూసి మంత్రి లోకేశ్ మెచ్చుకున్నారు. ఈలోగానే నిబంధనలు ఉల్లంఘించారనే కారణంతో అధికారులు ఆయనను సస్పెండ్ చేశారు. ఇది మంత్రి లోకేశ్ దృష్టికి రావడంతో సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేయిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత వ్యక్తిగతంగా కలుస్తానని లోవరాజుకు మాట ఇచ్చారు. ఈ రోజు తన కుటుంబసభ్యులతో వెళ్లి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా లోవరాజు యోగక్షేమాలను అడిగిన మంత్రి అన్ని విధాల అండగా ఉంటానన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి పిరికిపంద చర్య

## - తిరుపతిలో హిందువుల ర్యాలీ




**తిరుపతి,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** బంగ్లాదేశ్‌లో హిందూ మహిళల పట్ల సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా మానవమృగాలు దాడులు చేస్తున్న ఉన్మాదులను కఠినంగా డిమాండ్ చేస్తూ తిరుపతిలో హిందువులు ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి పిరికిపందచర్యగా బిజెపి నాయకుడు నవీన్‌కుమార్‌రెడ్డి ఖండించారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడిని భారతదేశం మొత్తం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బుధవారం సాయంత్రం తిరుపతిలో బంగ్లాదేశీయుల చర్యలకు నిరసనగా శాంతియుత ర్యాలీ జరిగింది. ఇస్కాన్ పూజారుల అరెస్టు హేయమైన చర్యఅని, చిన్మయి కృష్ణదాస్, శ్యామ్ దాస్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు.

# బిసి కార్పొరేషన్లకు విధులతో పాటు నిధుల కేటాయింపు: మంత్రి సవిత

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులూ కేటాయించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఎమ్మెల్యే అరవింద్ బాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి సహా బీసీ సంఘాల నాయకులు కలిశారు. ఈ నెల ఆరో తేదీన కృష్ణా జిల్లా అవనిగడ్డ డిగ్రీ కళాశాల మైదానంలో జరగనున్న తన ఆత్మీయ అభినందన సభకు హాజరుకావాలని మంత్రి సవితను అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు కోరారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన చిలకలపూడి పాపారావును మంత్రి సవిత అభినందించారు. టీడీపీ ఆది నుంచి బీసీలకు పెద్దపీట వేస్తోందన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబుదేనని తెలిపారు. జగన్ పాలనలో బీసీ కార్పొరేషన్లన్నీ నిర్వీర్యమయ్యాయన్నారు. వైసీపీ నేతలకు రాజకీయ ఉపాధి కల్పించడానికే జగన్ బీసీ కార్పొరేషన్లకు పాలక మండళ్లను నియమించారన్నారు. పదవులు కట్టబెట్టి, నిధులు కేటాయించలేదన్నారు.



మంత్రిని అవనిగడ్డ ఆత్మీయ సదస్సుకు ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరవింద్ బాబు, అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్

# సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 5వ తేదిన జరగాల్సి న సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు కలెక్టర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం సమాచారం పంపింది. ఇటీవల వచ్చిన తుపాను, భారీ వర్షాల కారణంగా సాగునీటి సంఘాల ఎన్నికలను వాయిదా వేస్తునట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. తదుపరి నోటిఫికేషన్ తేదీని త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. ప్రస్తుత షెడ్యూలు ప్రకారం ఎన్నికలు ఈనెల 8న జరగాల్సి ఉంది. డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఈ నెల 11న, ప్రాజెక్టు కమిటీలకు ఈ నెల 14న ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నీటి సంఘం ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా తప్పులతడకగా విడుదలైంది. దీనిని పరిశీలించుకున్న రైతులు ఒక్క ఓటు ఉండాల్సి ఉండగా ఎన్ని సర్వే నంబర్లు ఉంటే అన్ని ఓట్లు ఉండడంతో అయోమయంలో పడ్డారు. వైఎస్ఆర్ జిల్లా బద్వేల్ నీటి సంఘం ఎన్నికల సంబంధించిన ఓటర్ల జాబితే ఇందుకు నిదర్శనం. ఎన్నో ఏళ్లుగా జరగని నీటి సంఘాల ఎన్నికలను ఈ సారి ప్రభుత్వం ఈ నెల 8వ తేదీన నిర్వహించాలని ప్రణాళికలను సిద్ధం చేసింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించింది. అయితే ఓటర్ల జాబితా తప్పులు తడకగా ఉండడం వల్ల ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. పాస్ పుస్తకం నుంచి ఆధార్ కార్డు ఉన్న కొందరు ఓటర్లు నమోదు కాలేదు. దీనిపై సంబంధిత అధికారులను అడిగితే సరైనా సమాధానం చెప్పడం లేదని రైతులు వాపోతున్నారు. బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా మీడియా ఇరిగేషన్ కింద 10 నీటి సంఘాలు, మైనర్ ఇరిగేషన్ కింద 50 నీటి సంఘాలు ఉన్నాయి. సుమారు 6 వేల మంది రైతులు ఓటర్లుగా ఉన్నారు.ఓటర్ల జాబితా తప్పులు తడకగా ఉండడంతో రైతులు తమ ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఓటర్ల జాబితాను సవరించి తప్పులు లేకుండా చూడాలని రైతులు అధికారులను వేడు కుంటున్నారు.

# కొండపై అన్నీ అక్రమాలే! - శ్వేతపత్రం విడుదల చేయాలి

## - టిటిడిలో ఆర్థిక అక్రమాలు, కుంభకోణాలపై కాంగ్రెస్ గర్జన




**తిరుపతి,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రపుణ్యక్షేత్రం తిరుమల కొండపై గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వం, పెద్దలు అనేక అక్రమాలు చేశారని , ఆర్థిక అక్రమాలు, హాకర్ లైసెన్స్‌లు, కాంట్రాక్టర్ల ఆక్రమాలు, మంచినీళ్ళ సీసాల కుంభకోణంపై టిటిడి శ్వేతపత్రంవిడుదల చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా గత ఐదేళ్ళలో స్వామి వారికి భక్తులు కానుకగా సమర్పించిన కానుకలను, నిధులను ఖర్చుచేసి, తమ రాజకీయ ప్రాబల్యం పెంచుకోవడానికి చూశారని మండి పడ్డారు. తిరుమలలో జరిగిన అక్రమాలు, అవినీతిపై విచారణ చేసి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద కాంగ్రెస్ నాయకులు గర్జనసభ నిర్వహించారు. తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు నాయకత్వంలో చేపట్టిన ఈ నిరసన సభకు పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, నెల్లూరుజిల్లా కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మాంగాటి గోపాల్‌రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి వెంకటనరసింహులు, కాంగ్రెస్ పార్టీ కేడర్ నేతలు చిత్తూరు శివశంకర్, మురళీ కృష్ణ, సుప్రజ, నరేంద్రబాబు, మల్లికార్జున, తలారి గోపి, మోహన్, లక్ష్మి తదితరులు కార్యకర్తలతో పెద్దసంఖ్యలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గత ఐదేళ్ళలో మాజీ ధర్మకర్తలమండలి ఛైర్మన్లు, సభ్యులు, అధికారులు,నాయకులు ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడ్డారని, నిధులు దుర్వినియోగం చేశారని, నధికార హాకర్లను పెంచి పోషించారన్నారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో తక్కువ ధరకు భక్తులకు లభించే ప్లాస్టిక్ నీళ్ళసీసాలను నిషేధించి ఆ స్థానంలో గాజుసీసాలో నీటిసీసాలు విక్రయాలకు అనుమతిలివ్వడం వెనుక భారీగా అవినీతి ఉందన్నారు. ఈ వ్యాపారాల్లో కుంభకోణం జరిగిందని, లక్షలాదిరూపాయలు కమీషన్లు దండుకుని తమ వారికి కట్టబెట్టారని ఆరోపించారు. ఏకంగా దుకాణాలను మార్చుకునేందుకు కోట్లరూపాయల్లో లావాదేవీలు జరిగాయని, హాకర్లు వ్యాపారాలు చేసుకునేందుకు కొందరు వైసిపి నేతలు లక్షల్లో దండుకుని తమవారికి ఇచ్చారని ఆరోపించారు. గాజునీటిసీసాల వ్యాపారంలో ఏకంగా ఓ వైసిపి కీలకనేతకు భారీగా ముడుపులు అందాయని సంచలనం ఆరోపణలు చేశారు.

# బిఐఎస్ ఆధ్వర్యంలో స్మార్ట్ వాటర్ యూజ్ మేనేజ్‌మెంట్

## - రాష్ట్ర ప్రభుత్వాధికారులకు ట్రైనింగ్

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో విజయవాడలో బుధవారం స్మార్ట్‌వాటర్ మేనేజ్‌మెంట్‌పై రాష్ట్రప్రభుత్వాధికారులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను నిర వ్హించారు. తాగునీరు, ఇతర నీటి నిర్వహణలో ప్రమాణాల అనువర్తనాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జరిగిన ఈ కార్యక్రమంలో బిఐఎస్ సైంటిస్ట్ ఎఫ్/ సీనియర్ డైరెక్టర్ మరియు బిఐఎస్ హెడ్ ఎం.ఎ.జె వినోద్ ప్రసంగిస్తూ వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, నగరాలు వంటి అనేక రంగాల్లో వర్తించే నీటి సామర్థ్యం, నీటి వ్యవస్థల స్థిరత్వం కోసం నీటినిర్వహణ పై సాంకేతికతను మెరుగుపరిచేలా ఈ శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు.

అలాగే స్మార్ట్‌వాటర్ యూజ్ మేనేజ్‌మెంట్ ప్రమాణాల పరిధిపై చర్చించామని, కమ్యూనిటీల్లో నీటి సామర్థ్యాన్ని పెంచడంలో ప్రమాణాల గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా పైపులద్వారా తాగునీరు, గృహావసరాల కు నీటిపంపిణీ పై క్లుప్తంగా చర్చించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, ఎపి సెర్ప్, జిల్లా సైన్స్ అధికారి, అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో సైంటిస్ట్ డి/ జాయింట్ డైరెక్టర్ రమాకాంత్‌సాగర్, స్మార్ట్ వాటర్‌యూజ్ మేనేజ్‌మెంట్ స్టాండర్డ్స్‌పై సానిటరీ ఫిట్టింగ్‌లు మరియు ఉపకరణాలు, వాటర్ కోసెట్లు, స్టోరేజ్‌ట్యాంకులు, డీజర్ కూలర్లు, వాషింగ్‌మెషిన్లు, నీటి సరఫరా వ్యవస్థలు, డ్రిప్ ఇరిగేషన్ పై దృష్టి కేంద్రీకరించాలన్నారు. బిఐఎస్ కేర్‌యాప్, ఐఎస్ఐ మార్క్, హాల్‌మార్క్, రిజిస్ట్రేషన్ మార్క్ వంటి ప్రొడక్స్ సర్టిఫికేషన్ మార్కుల గురించి వివరించారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో ఆక్రమణలపై ఛైర్మన్ నాయుడు ఆగ్రహం

### - నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై దుకాణాదారులు, హోటళ్ళు, ఇతరత్రా వ్యాపారులు లైసెన్స్ పొందిన సమయంలో పేర్కొన్న నిబంధనల మేరకు వ్యాపారాలు చేసుకోవాలని, అనధికారఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు హెచ్చరించారు. కేటాయించిన స్థలం కంటే అధికంగా స్థలాలను ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న వాటిని వెంటనే తొలగించాలని ఆయన ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారాలు చేస్తున్న వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టిటిడిలో రెవెన్యూ, పంచాయతి,విజిలెన్స్ అధికారులు తమ పనితీరును నిక్కచ్చిగా సాగించాలన్నారు. టిటిడి ఛైర్మన్ హోదాలో ఆయన తిరుమలలో పరిస్థితులు, వ్యాపారాలు, దుకాణాదారులకు లైసెన్స్‌లు, హాకర్లు అనధికార వ్యాపారాలు ఇతరత్రా వాటిపై అవగాహన కల్పించుకున్నారు.దీంతో బుధవారం మధ్యాహ్నం ఆయన రెవెన్యూ, పంచాయతి, విజిలెన్స్ అధికారులతో కలసి తిరుమలలో వరాహస్వామి విశ్రాంతి భవనం ప్రాంతం, షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో దుకాణాదారులకు కేటాయించిన స్థలం కంటే అధికంగా ఆక్రమించుకోవడం, వ్యాపారాలు చేస్తుండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఇలాగే ఆక్రమణలు ఉంటే చర్యలు తప్పవని తెలిపారు. దుకాణాల లైసెన్స్‌లు, హాకరు లైసెన్స్‌లను ఆయన తనిఖీ చేశారు. టిటిడి ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, విఎస్ఒ సురేంద్ర,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశ్వేశప్రసన్నతీర్థస్వామికి పెద్దమర్యాద



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసిన కర్నాటక ఉడిపి ఫెజావర్ మఠం పీఠాధిపతి విశ్వేశప్రసన్నతీర్థస్వామికి టిటిడి అధికారులు పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. బుధవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామికి బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, టిటిడి వింగ్ విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న విశ్వేశప్రసన్నతీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పిఎస్‌ఎల్‌వి - సి 59 విజయవంతం కావాలి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీహరికోట నుండి బుధవారం ఉదయం ప్రయోగించాల్సి న పిఎస్‌ఎల్‌వి సి 50న రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ ఇస్రో శాస్త్రవేత్తలు తిరు మలకు వచ్చారు. బుధవారం వేకువ జామున స్వామివారి సుప్రభాత సేవలో ఇస్రో ప్రతినిధులు ఆలయంలోనికి చేరుకుని నమూనా రాకెట్‌కు స్వామివారి పాదాలచెంత ఉంచి పూజలుచేశారు. శ్రీవారి ఆశీస్సులందుకున్నామని శాస్త్రవేత్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## రాష్ట్రం అభివృద్ధిలో ముందంజ

### మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరిపాలన దిశగా అడుగులు వేస్తోందని, అభివృద్ధిలో దేశంలో ముందంజలో ఉండాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండలస్వామిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఉదయం మంత్రి కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## పంచమిసారె ఊరేగింపునకు ఏర్పాట్లు సిద్ధం

### - భక్తులకు అసౌకర్యం లేకుండా సదుపాయాలు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన శ్రీపద్మావతిఅమ్మవారికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరఘట్టమైన పంచమి తీర్థానికి అశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లుపై టిటిడి, పోలీసు, విజిలెన్స్ సంయుక్తంగా పర్యవేక్షించారు. తిరుమల శ్రీవారి నుండి తిరూచానూరు అమ్మవారికి సారె ఊరేగింపుగా తీసుకురానుండటంతో ఇందుకు తిరుపతి అలిపిరి నుండి నగరంలో ఊరేగింపుగా వెళ్ళే మార్గాలను పరిశీలించారు. టిటిడి ఇఒ శ్యామలరావు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం,తిరుపతి శాంతిభద్రతల అదనపు ఎస్పీ రవిమనోహరచారి తదితరులు అన్ని ప్రాంతాలను పరిశీలించారు. శుక్రవారం (రేపు)జరిగే పంచమిని విజయవంతం చేయడంతోబాటు భక్తులకు అసౌకర్యం లేకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు.

## తప్పుచేశా.. రీల్స్ చేయడం పొరబాటే - క్షమాపణచెప్పిన యువతి

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి బుధవారం ఉదయం వచ్చిన పూజిత యువతి తిరుమలకు చేరుకునే ముందు అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రానికి కొంతముందే ఓ పాటకు డాన్స్ చేసింది. ఈ డాన్స్ రీల్స్‌ను కొందరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. దీంతో యువతి చేసిన పాట అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద కావడంతో ఆలయ పవిత్రత, టిటిడి నిబంధనలు ఉల్లంఘించిందని సామాజిక మాధ్యమాల్లో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై టిటిడి విజిలెన్స్ అధికారులు కూడా యువతిపై కేసు నమోదు చేసేందుకు చర్యలకు ఉపక్రమించారు.వాతావరణానికి ఆకర్షితురాలై పాటకు రీల్స్‌డాన్స్ చేయడం జరిగిందని, అది తప్పని ఊహించలేదని వీడియో రిలీజ్ చేసింది.

5-12Pg6exHMNWJQE.qxd:5-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1



# 104 అంబులెన్స్‌లో రూ.175 కోట్లు దోపిడి, 108లో ఇంకెంత?



- సిబిఐ, సిఐడిలతో విచారణ చేయించాలి
- అరబిందో ఘోరమైన పాపాలు
- విజయ్‌సాయిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక చట్టాలా?

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** 1104, 108 అంబులెన్స్‌లను జీవీకే సంస్థ నుంచి 2019లో అరబిందో సంస్థ చేజిక్కించుకున్న నాటి నుండి ఆ సంస్థ కోట్లాది రూపాయలను దోచుకుందని తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సత్యం రామలింగరాజు, జీవీకే సంస్థలు 108 సర్వీసులను సమర్ధవంతంగా దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచాయన్నారు. అరబిందో రంగంలోకి దిగినప్పటి నుంచి ప్రభుత్వం చెల్లించే నిర్వహణ ఖర్చులను అమాంతంగా రెట్టింపు చేశారని తెలియజేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో వ్యాపారమయం చేసేసి, సేవను వదిలేసి దోపిడిలోకి వెళ్లిపోయిందన్నారు. 2019 వరకు ఒక్కో 108 అంబులెన్స్‌కు పాతదైనా, కొత్తదైనా నెలకు జీవీకేకి రూ.1.30లక్షలు చెల్లిస్తుంటే అరబిందో వచ్చిన తర్వాత పాత వాహనానికి రూ.2.28 లక్షలు, కొత్త వాహనానికి రూ.1.78 లక్షలకు పెంచారన్నారు. 104 అంబులెన్స్‌కు నెలకు రూ.1.80 లక్షలు చెల్లించేలా ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని చెప్పారు. 104 అంబులెనన్స నిర్వహణకు సంబంధించి అరబిందో సంస్థ రూ.175 కోట్లు అదనంగా వసూళ్లు చేసిందని అధికారుల విచారణలో తేలిందని ఆయన వెల్లడించారు. ఒక్క 104 అంబులెన్స్‌లకు సంబంధించి రూ.175 కోట్లు దోచేస్తే.. ఇక 108 అంబులెన్స్‌ల విషయంలో ఎన్ని కోట్లు తిన్నారో లెక్క లేలడం లేదన్నారు. 108 సర్వీసులకు సంబందించి గోల్డెన్ అవర్ పాటించలేదని కూడా కాగ్ నివేదిక స్పష్టం చేసిందని సోమిరెడ్డి వివరించారు. రెండున్నరేళ్ల కాలంలో 34 లక్షలకు పైగా కేసులకు సంబంధించి 17.80 లక్షల మంది పేషెంట్ల విషయంలో గోల్డెన్ అవర్ పాటించలేదని వెల్లడించిందని చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన బాధితుడు గంట లోపు ఆసుపత్రికి చేరితే గోల్డెన్ అవర్‌గా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పరిగణిస్తుందని తెలిపారు. అంబులెన్స్‌కు నెలకు రూ.లక్ష అదనంగా తీసుకుంటున్నా 67 శాతం కంటే ఎక్కువ కేసుల్లో గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్పించడంలో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డాడు. 108 సర్వీసులకు 731 అంబులెన్స్‌లు ఉంటే సరైన నిర్వహణ సరిగా లేక రోజుకు సుమారు 150 వాహనాలను ఐడిల్‌గా పెట్టి సేవలకు వినియోగించలేదు. ఒక్కో అంబులెన్స్ రోజుకు కనీసం 4 కేసులకు అటెండ్ కావాలి. ఈ లెక్కన 150 వాహనాలను నడపకపోతే ఎంత మందికి 108 సేవలు దూరమయ్యాయని ఆరోపించారు. ఒక వ్యక్తిని మరో వ్యక్తి చంపితే పాత ఐపీసీ సెక్షన్ 302 చట్టం ప్రకారం జైలుకు పంపి జీవితఖైదు విధిస్తారు. కొన్ని కేసుల్లో మరణశిక్షలు పడిన సందర్భాలు ఉన్నాయి. దర్యాప్తు సంస్థల నివేదికలన్నీ పరిశీలించిన తర్వాత 2.5 ఏళ్ల కాలంలో సుమారు 34 లక్షల కేసులకు సంబంధించి 17.80 లక్షల మందిని గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రులకు తరలించలేకపోయారని విచారణలో తేలిందని వివరించాడు. ఆ 17.80 లక్షల మందిలో ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయో తెలియడం లేదని సోమిరెడ్డి అన్నాడు. ట్రస్టు పేరుతో 104, 108 అంబులెన్స్ బాధ్యతలను అరబిందో చేపట్టి సుమారు రూ.400 కోట్లు వరకు దోచేయడంతో పాటు ఎందరో అమాయకుల ప్రాణాలు బలితీసుకుంది.

# చరిత్ర, సంస్కృతి, కళలు ప్రతిబింబించేలా 'కృష్ణవేణి సంగీత నీరాజనం'



మీడియా సమావేశంలో కందుల దుర్గేష్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 6,7,8 తేదీల్లో విజయవాడ తుమ్మల పల్లి క్షేత్రయ్య క్షేత్రంలో కార్యక్రమం: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో భారతదేశ సాంస్కృతిని, చరిత్రను, ప్రాచుర్యంలో లేని ప్రాంతాలను, స్థానికంగా ప్రఖ్యాతి పొందిన సంగీతం, నృత్య ప్రతిభను ప్రపంచానికి తెలియజేయాలన్న ఉద్దేశంతో డిసెంబర్ 6,7,8 తేదీల్లో విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం చేపట్టబోతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం వివరాలు వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పెద్ద ఎత్తున జరిగే కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతారని తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కళాకారులు కార్యక్రమానికి వస్తారని ఈ నేపథ్యంలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. గడిచిన ఐదేళ్లలో కుంటుపడిన రాష్ట్ర సంస్కృతి, కళలు, ఇతర కార్యక్రమాలను పునప్రారంభిద్దామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కళలకు కాణాచి అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కళా, సాంస్కృతిక వైభవాన్ని పునరుజ్జీవింపజేసేందుకు నిర్వహిస్తున్న అద్భుతమైన కార్యక్రమంగా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని అభివర్ణించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఇప్పటికే రాష్ట్రంలోని రాజమండ్రి, కర్నూలు, మంగళగిరి, శ్రీకాకుళం లాంటి ప్రాంతాల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. భారతదేశంలో అనాదిగా పరిఢవిల్లుతున్న కళలు, సంస్కృతిని ప్రజలందరికీ తెలియజేసి పునరుత్తేజం పొందాలన్న ఉద్దేశంతో రాష్ట్ర సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పర్యాటక శాఖకు సంబంధించి ప్రాచుర్యంలో లేని ప్రాంతాలను ప్రపంచానికి తెలియపరుస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చొరవతో, పర్యాటక శాఖ కృషితో కేంద్ర ప్రభుత్వం సాస్కి(స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) పథకం ద్వారా పర్యాటక రంగానికి దాదాపు రూ.177 కోట్లు కేటాయించిందన్నారు. ఆ నిధులతో అఖండ గోదావరి, గండికోట ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక (డీపీఆర్) పంపించగా సానుకూలత వ్యక్తమైందన్నారు. జనవరి నుండి పనులు ప్రారంభిస్తామన్నారు.

అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రూ. 99 కోట్లతో శతాబ్ధం చరిత్ర కలిగి నిరుపయోగంగా ఉన్న హేవలాక్ బ్రిడ్జిని అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.

# కొణిజేటి రోశయ్య సేవలు మరువలేనివి: మాజీమంత్రి శిద్దా రాఘవరావు

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రిగా కొణిజేటి రోశయ్య అందించిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బుధవారం కొణిజేటి రోశయ్య వర్ధంతి సభలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఏపి మంత్రి టిజి భరత్, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, జిఎంఆర్‌గ్రూప్ చైర్మన్ గ్రంధి మల్లిఖార్జున్, రోశయ్య కుమారులు కొణిజేటి శివసుబ్బారావు, నారాయణ మూర్తిలతో పాటు పైడా కృష్ణ ప్రసాద్, అమరవాడి లక్ష్మినారాయణ, బెల్లి శ్రీధర్, వ్యాపార వాణిజ్య రంగాల ప్రముఖులు తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ రోశయ్య సేవలను ప్రస్తుతించారు.




కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దారాఘవరావు

# దుర్గమ్మ సేవలో ఆనందసాయి



ఆనందసాయికి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను బుధవారం టిటిడి బోర్డ్ సభ్యులు ఆనంద సాయి దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మకు బుధవారం డాక్టర్ ఆకురాతి కోదండ రామయ్య అందించిన గాత్ర నీరాజనం అలరించింది. వాతాపి గణపతి, జయజయదుర్గే, లింగాష్టకం, చేరి యశోదకు, పలుకే బంగారమాయేనా, వేంకటేశ నిలయం, బంటురీతి కొలువు, నగుమోము గనలేని, వేదాద్రి శిఖర, శివపంచాక్షరి, ఎందుకయా సాంబశివ అంటూ అద్భుతంగా కీర్తనలాలాపించగా వయోలిన్‌తో పాలపర్తి ఆంజనేయశాస్త్రి, మృదంగంతో జగన్మోహిని వాద్యసహకారం అందించారు.

# కర్నూలు హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం

-న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్



**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ విభాగం( లీగల్, లెజిస్లేటివ్ అఫైర్స్, జస్టిస్ ) కార్యదర్శిగా జి ప్రతిభా దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు ఫ్యామిలీ కోర్టు, నాలుగవ జిల్లా అదనపు సెషన్స్ జడ్జి గా పనిచేస్తున్న ప్రతిభా దేవిని గత నెల 22వ తేదీన రాష్ట్ర న్యాయ విభాగం కార్యదర్శి గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. రెండేళ్ల పాటు డిప్యూటేషన్ పై ప్రతిభా దేవి న్యాయశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా న్యాయ విభాగం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ లతో మంత్రి ఫరూక్ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోడమే కాకుండా, శాసనసభ, శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంపై పకడ్బందీగా కార్యాచరణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం కర్నూలు ను న్యాయ రాజధాని అంటూ ప్రజలను మభ్యపెట్టడం జరిగిందని అన్నారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో న్యాయపరమైన సేవలు సీమ జిల్లాల ప్రజలకు అత్యంత చేరువ కానున్నాయని అన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ తో రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు పునర్నిర్మాణంపై మంత్రి ఫరూక్ చర్చించారు.

# అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి : ముఖ్యమంత్రి చంద్రబాబు

- పి4 ప్రాజెక్టులతో తగ్గనున్న పేదరికం, పెద్దల సాయంతో సమాజంలో సమానత్వం



అధికారులతో సిఎం సమీక్ష

**విజయవాడ,, డిసెంబర్ 4,ప్రభాతవార్తప్రతినిధి :..** రాష్ట్రంలో ఒక్కో కుటుంబాన్ని ఒక్కో యూనిట్‌గా తీసుకుని వారి కుటుంబ సభ్యుల ప్రొఫైల్‌కు తగ్గట్టు ప్రభుత్వ పథకాలు అందించడంపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంట్రప్రెన్యూర్ ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి, 1995 తర్వాత అనేక పరిపాలనా పరమైన సంస్కరణలు చేపట్టి ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేశామని చెప్పారు. ఇప్పుడు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా అర్హులందరికీ పథకాలు అందించి, పేదరికం లేని సమాజాన్ని సాధించవచ్చన్నారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత, ఆరోగ్య భద్రత అందించే బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. అభివృద్ధిఆర్థిక రంగాల్లో ప్రజల్ని భాగస్వాములుగా చేస్తేనే రాష్ట్రంలో పేదరికం నిర్మూలన సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ కింద మరిన్ని ప్రాజెక్టులు ప్రవేశపెడితే పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. పీ4 ప్రాజెక్టుకు రాజధాని అమరావతి నిర్మాణం ఒక ఉత్తమ ఉదాహరణగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజలు రాజధాని కోసం భూములు ఇచ్చారని, రాజధాని నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటే, ప్రైవేటు సంస్థలు ఇందులో భాగస్వాములు అయ్యాయని.. ఆ విధంగా ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. అలాగే 'పీఎం సూర్య ఘర్' పథకం కింద ఇంటింటికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం కూడా ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమైందన్నారు. ప్రతి గృహ వినియోగదారు తమ ఇంటిపై సోలార్ ప్యానల్స్ అమర్చుకోవడం, ఇందుకోసం ప్రభుత్వం రాయితీలు ఇవ్వడం, వాటికి సంబంధించి నిర్వహణ బాధ్యతలు ప్రైవేటు సంస్థలు చూసుకోవడం.. ఇలా సమిష్టి భాగస్వామ్యం ఉత్తమ ఫలితాలు తెస్తుందని చెప్పారు. ఈ తరహాలోనే మరిన్ని పీ4 ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం పీ4 వంటి కార్యక్రమాలు చేపడుతూనే, మరోవైపు సమాజంలో సంపన్నవర్గాల నుంచి సాయం కూడా తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

# 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు

రాష్ట్ర రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా

**విజయవాడ, డిశంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6వతేదీ నుండి వచ్చే జనవరి 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా తెలిపారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని పేర్కొన్నారు.ఈసదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22ఏ కు సంబంధించిన భూఆక్రమణ సమస్యలతో ప్రభావితమైన వారి నుండి ముందస్తు సమాచారంతో వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్. జాయింట్ కలెక్టర్ జిల్లా షెడ్యూల్‌ను ఖరారు చేసి,గ్రామ,మండల స్థాయి పిటిషన్ల స్వీకరణ,పరిష్కార విధానాన్ని పర్యవేక్షించి సకాలంలో ఆయా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో పొందుపర్చి ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.షెడ్యూల్ ప్రకారం,రెవెన్యూ సదస్సులు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రెవెన్యూ గ్రామంలో నిర్దేశించిన ప్రదేశంలో నిర్వహించాలని సిసోడియా తెలిపారు. ఈనెల 6వతేదీన రెవెన్యూ సదస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంతో మొదలై జనవరి 8వతేదీ వరకు నిర్వహించబడతాయని సిసోడియా వెల్లడించారు.ఈరెవెన్యూ సదస్సులకు జాయింట్ కలెక్టర్‌ను సమన్వయకర్తగా ఉంటారని,సబ్ కలెక్టర్లు,రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లను వారి వారి డివిజన్‌ల్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఈనెల 5వతేదీ లోగా షెడ్యూల్ ఖరారు చేసే విధంగా జిల్లా కలక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పెద్ద రెవెన్యూ గ్రామాల్లో రోజంతా చిన్న రెవెన్యూ గ్రామాలకు ఒకపూటలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తగినంత కూర్చోగలిగే సామర్థ్యం ఉన్న సరైన ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలని చెప్పారు.రెవెన్యూ సదస్సుల గురించి ప్రజలకు తెలియ జేయడానికి స్థానిక మీడియాను ఉపయోగించి విస్తృత అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈసమావేశాల ఉద్దేశ్యం,సదస్సులు జరిగే తేదీలు,వేదిక వివరాలతో కూడిన కరపత్రాలు మరియు పోస్టర్లను అన్ని గ్రామ పంచాయతీల్లో పంపిణీ చేయాలని కలక్టర్లను ఆదేశించారు.రెవెన్యూ సదస్సుల తేదీ మరియు స్థలాన్ని టాంటాం ద్వారా గ్రామస్తులకు తెలియజేయాలని గ్రామ పంచాయతీ కార్యాలయం,పాఠశాల,గ్రామ సంస్థ కార్యాలయం,ఐకెపి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రదర్శించాలని త ా లి ఎ ా ం ు . తహసీల్దార్,రెవెన్యూఇన్స్పెక్టర్,సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ.,మండల సర్వేయర్,రిజిస్ట్రేషన్ శాఖప్రతినిధి,అవసరమైన చోట్ల అటవీ,దేవాదాయ శాఖ,వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఈఅధికార బృందాలు ఆయా గ్రామాల సందర్శన గురించి గ్రామస్తులకు ముందస్తుగా తెలియజేసి విస్తృత ప్రచారం చేయాలని సిసోడియా జిల్లా కలక్టర్లను ఆదేశించారు.జిల్లా స్థాయి అధికారులను మండల నోడల్ అధికారులుగా నియమించి వారి ఆధ్వర్యంలో ఈరెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా జిల్లా కలక్టర్లను ఆదేశించారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది :మంత్రి నాదెండ్ల మనోహార్



అవనిగడ్డ రైతులతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహార్

**విజయవాడ,డిసెంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:** రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహార్ అన్నారు. ధాన్యం తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవద్దని, రైతు పండించిన ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామని హామీ ఇచ్చారు. బుధవారం కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని చల్లపల్లి, ఘంటసాల మండలాల్లో స్థానిక శాసన సభ్యులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ కలసి శ్రీ మనోహార్ గారు క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు. రైతులు రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో సమస్యలపై రైతులను ఆరా తీశారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తేమ శాతం అటూ ఇటూగా ఉన్నా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. సాయంత్రంలోపు రైతులు సిద్ధం చేసిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని దిశానిర్దేశం చేశారు. చల్లపల్లి మండలం పాత మాజేరు, మంగళాపురం, చల్లపల్లి, కాసానగరం, పెదప్రోలు, ఘంటసాల మండలం లంకపల్లి తదితర గ్రామాల పరిధిలో మనోహార్ గారు క్షేత్ర స్థాయి పరిశీలన చేప ట్టారు. రేషన్ బియ్యం అక్రమ రవా ణా, కాకినాడ పోర్టులో వ్యవహారాలపై చర్చించిందన్నారు.దీనిపై కీలక చర్యలు తీసుకుంటుందన్నారు.కాకినాడ పోర్టులో భద్రత వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఇందులో భాగంగా కాకినాడ పోర్టు భద్రత కోసం ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ను నియమించాలని నిర్ణయం తీసుకున్నమన్నారు రేషన్ బియ్యం అక్రమ రవాణాను వ్యవస్థీకృత నేరంగా పరిగణిస్తున్నందున పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు కాకినాడ పోర్టు, పరిసర ప్రాంతాల్లో రవాణా కార్యకలాపాలపై నిఘాను కట్టుదిట్టం చేయనున్నామన్నారు . కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతి చేస్తున్న స్టెల్లా నౌకపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తరువాత నిర్దేశించినట్లు డబ్బు చెల్లింపు ఉం టుం దన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బు జమవు తుందన్నారు.

# 3 సమస్యలపై ఇక ఉద్యమం

>> అధికార పార్టీ బిజీ అయిందన్నారు. ప్రజలకు అండగా నిలబడాల్సిన సమయం ఇది అన్నారు. వారి తరపున అందరం పోరాటం చేయాలి. ఫీజులు కట్టలేని పిల్లలకు బాసటగా ఆందోళన చేబట్టాలన్నారు. మరోవైపు రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నీరు గారిపోయాయి. నానాటికీ అవి దిగజారి పోతున్నాయి.ఫీజు రీయింబర్స్‌మెంట్ చూస్తే మన ప్రభుత్వ హయాంలో ప్రతి క్వార్టర్ అయిపోయిన వెంటనే అంటే.. జనవరి, ఫిబ్రవరి–మార్చి క్వార్టర్ ముగిసిన వెంటనే ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో విడుదల చేసే వాళ్లం. అలాంటిది చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత జూన్‌లో ఇవ్వాల్సిన ఆ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు సరి కదా.. ఏకంగా మూడు త్రైమాసికాల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో పెట్టారు. ఈ డిసెంబరు గడిస్తే నాలుగు క్వార్టర్ల పిల్లలకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని పరిస్థితి. జనవరి వస్తే ఏకంగా రూ.2800 కోట్లు, విద్యాదీవెన బకాయిలు కాగా.. వసతిదీవెనకూ రూ.1100 కోట్లు పెండింగ్ కలిపి, మొత్తం రూ.3,900 కోట్లు పెండింగ్ పెట్టారు.మరోవైపు పిల్లలు కాలేజీలకు వెళ్తుంటే, ఫీజులు కడితే తప్ప కాలేజీలకు రావొద్దని చెబుతుఆన్నరు. దీంతో పిల్లలు చదువులు మానేసి పనులకు వెళ్తున్నారు. ఆరోగ్య శ్రీ బకాయిలు కూడా అలాగే ఉన్నాయి. మార్చి నుంచి ఇంత వరకు నెట్‌వర్క్ ఆస్పత్రులకు సంబంధించిన బకాయిలు ఇవ్వలేదు. మార్చి నుంచి నవంబరు వరకు దాదాపు 9 నెలలకు సుమారు రూ.2,400 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. నెట్‌వర్క్ ఆసుపత్రులు గొడవ చేస్తే ఏదో రూ.200 కోట్లు ఇచ్చారు. పేషెంట్లు ఆస్పత్రులకు వెళ్తే ఉచితంగా వైద్యం అందే పరిస్థితి లేదు. ఆరోగ్యశ్రీ పూర్తిగా నీరుగారిపోతుంది. ఇంకా 108, 104 ఉద్యోగులకు సంబంధించి నాలుగు నెలలకు పెండింగ్. వాళ్లు సర్వీసు అందించే పరిస్థితి లేదు. ఎక్కడా ఏ జిల్లాలో కూడా రైతులకు ధాన్యం సేకరణలో కనీస మద్దతు ధరలు లభించడం లేదన్నారు.

**జిల్లాల పర్యటన:**

సంక్రాంతి తర్వాత నా జిల్లాల పర్యటన కార్యక్రమం మొదలవుతుంది. ప్రతి బుధవారం, గురువారం పార్లమెంటు నియోజకవర్గాల వారీగా కార్యకర్తలతో సమావేశం అవుతాను. 'జగనన్న.. పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం' పేరుతో నేను పర్యటిస్తాను. నా పర్యటన వచ్చేసరికి మీరు జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల నియామకాలు పూర్తి చేయాలి. ప్రతి కార్యకర్తకు ఫేస్ బుక్ , ట్విట్టర్, యూట్యూబ్ అకౌంట్ ఉండాలి. జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి కార్యకర్త ప్రశ్నించాలి. అప్పుడే గ్రామస్థాయిలో తెలుస్తుందన్నారు.

5-12Pg5exN.qxd:5-12Pg5exN.qxd 1/1/02 6:06 AM Page 1



# పిఎస్ఎల్వి-సి59 ప్రయోగం వాయిదా



## • సాంకేతిక వైఫల్యమే కారణం • నేటి సాయంత్రం 4.12 గంటలకు ప్రయోగిస్తాం: ఇస్రో • ఉపగ్రహ శ్రేణి ప్రోబా3లోనే సమస్య?

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 4 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి బుధవారం సాయంత్రం 4.08 గంటలకు జరగాల్సిన పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి చెందిన ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టాల్సి ఉంది. అయితే ఈసా ఉపగ్రహ శ్రేణి ప్రోబా3లో సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రయోగాన్ని 28 నిమిషాల ముందు నిలిపివేశారు. పిఎస్ఎల్వి-సి59 కౌంట్ డౌన్ను కూడా శాస్త్రవేత్తలు ఆపేశారు. ఈసా శాస్త్రవేత్తలు తమ ఉపగ్రహంలో సాంకేతిక లోపాన్ని గుర్తించి సకాలంలో ప్రయోగాన్ని వాయిదా వేయడం వల్ల ఇస్రోకు కూడా ఎంతో మేలయింది. పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగానికి సంబంధించి మంగళవారం మధ్యాహ్నం నుంచి కౌంట్డౌన్ను ప్రారంభించారు. రెండు, నాలుగు దశలలో ద్రవ ఇంధనాన్ని దాదాపు నింపేశారు. అనంతరం ఈ ప్రయోగ వీక్షణకు మిషన్ కంట్రోల్ సెంటర్లో శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఇస్రో పిలుపు మేరకు దూర ప్రాంతాల నుంచి సైతం వచ్చిన సందర్శకులు వీక్షకుల గ్యాలరీలో ఆకాశం వైపు చూస్తున్నారు. అదే సమయాన ప్రయోగం వాయిదా పడినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రయోగాన్ని తిరిగి గురువారం సాయంత్రం 4.12 గంటలకు జరుపుతామని ఇస్రో ప్రకటించింది. వాస్తవానికి బుధవారం ఉదయం నుంచే ఇక్కడ చిరు జల్లులతో మొదలై ఒక దశలో భారీ వర్షం కూడా కురిసింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆన వాయితీగా శ్రీహరికోట సమీపంలోని సూళ్లూరు పేట చెంగాళమ్మ ఆలయానికి దర్శనం కోసం వచ్చినప్పుడుకూడా గొడుగులతోనే ఆయన ప్రవేశించారు. ఈ వర్షం కారణంగా ప్రయోగం ఆపేది లేదని కూడా ఛైర్మన్ స్పష్టం చేశారు. అయితే అనంతరం వర్షం కారణం కాకుండా సాంకేతిక లోపంవలన పిఎస్ఎల్వి-సి59 వాయిదా పడింది. దీనితో అటు యూరోపియన్ శాస్త్రవేత్తలు, ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు, సందర్శకులు సైతం నిరాశ చెందారు. వర్షాన్ని తట్టుకొని ఎంతో దూరం నుంచి తరలివచ్చిన విద్యార్థులు చివరికి ఉసూరుమంటూ వెనుతిరగక తప్పలేదు.

**రాకెట్ ప్రయోగాలు వాయిదాలు కొత్త కాదు**

శ్రీహరికోట నుంచి గతంలో కూడా కొన్ని రాకెట్ ప్రయోగాలు చివరి నిమిషంలో వాయిదా పడ్డాయి. అయితే విదేశీ ఉపగ్రహంలో సాంకేతిక లోపం కారణంగా చివరి క్షణాల్లో వాయిదా పడిన సంఘటన ఇదే కావడం విశేషం. గతంలో కౌంట్డౌన్ సమయంలో తలెత్తిన అవరోధాలు, కొన్ని కీలక సమయాల్లో లీకేజిలు వంటివి గుర్తించి ప్రయోగాలు వాయిదా వేశారు. 2001లోజిఎస్ఎల్వి తొలిప్రయోగం ఇదేవిధంగా వాయిదా పడింది. ఆఖరు క్షణాల్లో రాకెట్లో ఏర్పాటు చేసి ఉన్న సూపర్ కంప్యూటర్ గుర్తించి ఆ ప్రయోగాన్ని నిలిపివేసింది. అప్పట్లో అంతరిక్ష శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి అబ్దుల్కలాం షార్ను చేరుకుని స్వయంగా సాంకేతిక లోపాన్ని సరిదిద్ది మూడువారాల్లో తిరిగి విజయవంతంగా ప్రయోగించేలా చేశారు. అనంతరం కూడా కొన్ని పిఎస్ఎల్వి రాకెట్ ప్రయోగాలు కూడా శాస్త్రవేత్తలు వాయిదాలు వేసి మళ్లీ విజయవంతం చేశారు. ఈ ప్రయోగం సైతం గురువారం సాయంత్రం సక్సెస్ చేసి తీరుతామని శాస్త్రవేత్తలు గట్టి ధీమాతో ఉన్నారు.





## బిబిసి ప్రభావశీలుర మహిళల్లో పూజాశర్మ

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ప్రపంచ ప్రసిద్ధ టివి బిబిసి ఈ ఏడాది విడుదల చేసిన వందమంది స్ఫూర్తిదాయక, ప్రభావశీలుర మహిళల జాబితాలో పూజా శర్మ అనే మహిళస్థానం సాధించింది. మూడేళ్లలో ఇప్పటివరకూ ఆమె నాలుగువేలకుపైగా మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, ఒలింపిక్ అథ్లెట్లు రెబెకా ఆంద్రేడ్, అల్లిసన్ ఫెలిక్స్, భారత స్టార్ రెజ్లర్ వినేశ్ఫొగట్ వంటి వారు ఈ జాబితాలో ఉన్నారు. పూజా శర్మ 1996 జులై ఏడున ఢిల్లీలోని ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించింది. 2022లో వారి కుటుంబంలో అనూహ్య ఘటన జరిగింది. అనారోగ్యం బారినపడి తన తల్లి ప్రాణాలు విడిచింది. దీనికితోడు తన అన్నను పాతకక్షలతో ఆమె కళ్లముందే దారుణంగా హత్యచేసారు. ఆ షాక్లో ఆమె తండ్రి కోమాలోకి వెళ్లిపోయారు. తన సోదరుడి అంత్యక్రియలు చేయడానికి ఎవరిని అడిగినా ముందుకురాలేదు. దీనితో ఆమే స్వయంగా అంత్యక్రియలు నిర్వహించింది. అప్పటినుంచి ఎవ్వరయినాసరే వారికి అంత్యక్రియలు తానే నిర్వహించాలని దృఢ నిర్ణయం తీసుకుంది. మృతులు ఏమతానికి చెదినవారైతే ఆ సాంప్రదాయం ప్రకారమే దహన సంస్కారాలు నిర్వహిస్తోంది. బ్రైట్ది సోల్ ఫౌండేషన్పేరిట ఎన్జీవో స్థాపించింది.

పర్యావరణ సంక్షేమం, వృద్ధాప్య సంరక్షణ, అనాథ పిల్లలకు నివాసం విద్య వంటి వాటికోసం ఈఎన్జీవో కృషిచేస్తోంది. హెచ్ఐవి కౌన్సిలర్ ఉద్యోగం త్యజించింది. తాతయ్య సైనికుడి విదులు నిర్వహించారు. ఆమె అమ్మమ్మకు పింఛన్వస్తుంది. ఆసొమ్ము మరికొందరి ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పూజకు ఇన్స్టాలో 3.50 లక్షలమంది ఫాలోవర్లు ఉన్నారు.



### హెచ్1బి వీసాలపై ఇమిగ్రేషన్ తాజా అప్డేట్

**న్యూఢిల్లీ,డిసెంబరు 4:** భారతీయులంతా ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసే హెచ్వన్బీ వీసాలకు సంబంధించిన అప్డేట్ అమెరికా ఇమిగ్రేషన్శాఖ విడుదలచేసింది. హెచ్వన్బికి ఎంపిక కానివారికి మరికొన్ని రోజుల్లో ఆన్లైన్లో సమాచారం అందిస్తామని తెలిపింది. వీటిని పంపించడం పూర్తయిన తర్వాత ఎంపికకానివారికి స్టేటస్ సందేశాలు ఆన్లైన్లో కూడా అందుబాటులో ఉంచుతామని వెల్లడించింది. హెచ్వన్బి వీసా పిటిషన్ దాఖలుప్రక్రియ ఈ ఏడాది జూన్30తో ముగిసింది. అయితే 30వ తేదీ ఆదివారం కావడంతో జులై ఒకటిన దాఖలయిన పిటిషన్లను కూడా గడువులోగా దరఖాస్తు చేసినట్లుగానే పరిగణిస్తామనియుఎస్సిఐఎస్ వెల్లడించింది. వీసాపరిమితినుంచి మినహాయింపు కలిగిన పిటిషన్ల స్వీకరణ పరిశీలన కొనసాగుతుందని స్పష్టంచేసింది. ముఖ్యంగా హెచ్వన్బి వీసాతో అమెరికాలోపనిచేస్తున్న నిపుణుల ఉద్యోగ నిబంధనలు సంస్థ మార్పువంటి తదితర కారణాలతో దాఖలుచేసే పిటిషన్లను అనుమతిస్తామని తెలిపింది. వివిధ దేశాలకు చెందిన వృత్తినిపుణులసేవలు వినియోగించుకోవాలని భావించే అమెరికా సంస్థలు వీసాలను స్పాన్సర్చేస్తాయి. ఇందుకోసం ప్రతి ఏటా 85 వేల హెచ్వన్బి వీసాలను అమెరికా జారీ చేస్తోంది. వీటిలో 65 వేల వీసాలు రెగ్యులర్ పరిమితికిందకాగా మరో 20 వేల వీసాలను తమ దేశంలో అడ్వాన్స్ డిగ్రీలుచేసినవారికి మాత్రమే ఇస్తుంది. అయితే గూగుల్, ఇన్ఫోసిస్, అమెజాన్, ఐబిఎం వంటి సంస్థలు దిగ్గజ అమెరికన్ సంస్థలు ఈ వీసాల సంఖ్యను ఇటీవల తగ్గించుకుంటున్నట్లు డేటా వివరాలు స్పష్టంచేస్తున్నాయి.

## సంభాల్ సరిహద్దుల్లో రాహుల్ నిలిపివేత



**ఘజియాబాద్, డిసెంబరు 4:** పురావస్తుశాఖ సర్వేచేస్తున్న సంభాల్ మసీదు ప్రాంతంలో పర్యటించేందుకు వెళుతున్న ఎఐసిసి నాయకుడు లోక్సభలో ఇండియా కూటమి నాయకుడు రాహుల్గాంధీని పోలీసులు నిలువరించారు. శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అవుతుందని అందువల్లనిషేధిత ప్రాంతంలోనికి అనుమతులు ఇవ్వడంలేదని పోలీసులు తెలిపారు. ఘాజిపూర్ సరిహద్దుల్లోనే బుధవారం రాహుల్ను అడ్డగించారు. తాను ఒక్కడినే సంభాల్కు వెళతానన్నా కూడా పోలీసులు అనుమతించలేదని ఆరోపించారు. ఒక విపక్ష నాయకుడిగా తనను అనుమతించాలని, ఆప్రాంతంలో పర్యటించేందుకు తనకు రాజ్యాంగపరమైన హక్కు ఉందని అన్నారు. రాహుల్తోపాటు వయనాడ్ ఎంపి ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఆయన వెంట సంభాల్కు బయలుదేరితే ఘాజిపూర్ సరిహద్దుల్లోనే అడ్డుకున్నారు. ప్రియాంకమాట్లాడుతూ రాహుల్గాంధీ రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నారని, ఆయనకు ఆప్రాంతం సందర్శించే హక్కు రాజ్యాంగపరంగా సంక్రమించిందేనని, బాధిత కుటుంబాలను కలుసుకునేందుకు ఆయను అనుమతించాలని అన్నారు. సంభాల్లో నిషేధాజ్ఞలు ఉన్నాయని అందువల్లనే ఆయన్ను నియంత్రించామని జిల్లా పోలీస్ అధికారులు చెపుతున్నారు. తాను ఒక్కడినే సంభాల్కువెళ్లేందుకు సిద్ధమేనని అయినా కూడా తనను అడ్డగించారని రాహుల్ ధ్వజమెత్తారు.

ప్రియాంకతో పాటు ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘాజిపూర్ సరిహద్దులకు బుధవారం ఉదయమే చేరుకున్నారు. అప్పటికే అక్కడ భారీ ఎత్తున పోలీసులు మొహరించారు. బారికేడ్లు ఏర్పాటుచేసి వీరి కాన్వాయ్ను ముందుకు పోకుండా అడ్డుకున్నారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత బిఎన్ఎస్ఎస్ పరిధిలోసెక్షన్ 163 ప్రకారం నిషేధిత ఆంక్షలున్నాయని, అందువల్ల ఆయన్ను అనుమతించలేమని అధికారులు వెల్లడించారు. సంభాల్ జిల్లా మేజిస్ట్రేట్ రాజేంద్ర పెన్సియా ముందురోజే గౌతమ్బుద్ధనగర్, ఘజియాబాద్ఎస్పీలకు లేఖరాసారు.

అమ్రోహా, బులంద్షహర్జిల్లాల్లో నిషేధిత ఆంక్షలు ప్రవేశపెట్టాలనికోరారు. కలెక్టర్జారీ చేసిన నిషేధిత ఉత్తర్వులతోనే తాము రాహుల్ గాంధీ బృందాన్ని యుపి గేట్వద్ద అడ్డగించినట్లు ఘజియాబాద్ పోలీస్ కమిషనర్ అజయ్మిశ్రా తెలిపారు. గతనెల 19వ తేదీ నుంచి సంభాల్ మసీదువద్ద ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ముఘల్ప్రాంత మసీదును సర్వేచేయాలని కోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో ఈ ఘర్షణ ప్రనారంభం అయింది. హరిహర్ దేవాలయాన్ని కూల్చివేసి మసీదునిర్మించారని ఆరోపణలున్నాయి. షాహి జమ ఆ మసీదులో రెండోసారి సర్వేజరుగుతున్న సందర్భంగానే ఘర్షణలు చెలరేగాయి. నలుగురు చనిపోయారు. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు.

## 2025లో వ్యోమగాములు లేని గగన్యాన్

### షార్ నుంచే రోబోతో అంతరిక్ష యానం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 4 ప్రభాతవార్త:** వచ్చే ఏడాది మొదటి భాగంలోనే వ్యోమగాములు లేని గగన్యాన్ ప్రయోగం శ్రీహరికోట నుంచి జరుపుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన సూళ్లూరుపేటలో మీడియాతో మాట్లాడారు. పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగం ఒక భిన్నమైనదని ఆయన చెప్పారు. గతంలో సూర్య పరిశోధనల కోసం ఆదిత్య-ఎల్1ను ఇస్రో స్వయంగా రూపొందించి ప్రయోగించిందని, లాగ్రాంజ్ పాయింట్ వద్ద ఆదిత్య ఇప్పటికీ సూర్య పరిశోధనలు చేస్తోందన్నారు. ప్రస్తుతం పూర్తి కమర్షియల్ ఉపగ్రహాలు యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి చెందిన ప్రోబా3ని శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నామని, ఇది కూడా సూర్యుని రహస్యాలు తెలుసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఎన్ఎస్ఐఎల్ సహకారంతో ఈ ఒప్పందం కుదిరి విదేశీ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నామని సోమనాథ్ చెప్పారు. ఈ ప్రయోగం ప్రత్యేకమైనదని, భూమికి 60వేల కిలోమీటర్ల దూరంలోని అంతరిక్ష కక్ష్యలో మొట్టమొదటిసారి ప్రవేశిస్తుందన్నారు. అంతదూరం నుంచి కూడా శాస్త్రవేత్తలకు విలువైన సమాచారాన్ని అందించే ఉపగ్రహం ప్రయోగిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే షార్ నుంచి పిఎస్ఎల్వి-సి60 రాకెట్ను ప్రయోగిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి శాటిలైట్ తయారవుతుందన్నారు. అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ను ఇస్రో స్వయంగా రూపొందిస్తోందని, భవిష్యత్లో చంద్రయాన్కు సంబంధించి మరిన్ని ప్రయోగాలు ఉంటాయని కూడా ఛైర్మన్ ఈ సందర్భంగా చెప్పారు.

## 36 యేళ్ల జైలుజీవితం నుంచి 104 యేళ్ల వృద్ధుడికి విముక్తి



**కోల్కత్తా, డిసెంబరు 4:** సుదీర్ఘకాలం జైలుశిక్ష అనుభవించిన శతాధిక వృద్ధుడికి విముక్తి లభించింది. పశ్చిమబెంగాల్లోని మాల్డా కరెక్షనల్ హోంనుంచి 104 ఏళ్ల ఖైదీకి జైలుజీవితంనుంచి విముక్తి లభించింది. ఇపుడు తన కుటుంబంతో కలిసి తోటమాలిపనులు చేసుకుంటానని చెపుతున్నాడు. రస్కిత్ మోండల్ 36 యేళ్లక్రితం అంటే 1988లో ఒక భూవివాదంలో తనసోదరుడిని హత్య చేసిందుకుగాను జైలుశిక్ష పడింది. ఏడాది పాటు బెయిల్పై ఉన్నప్పటికీ తిరిగి మళ్లీ జైలుకు వెళ్లాడు. సెషన్స్కోర్టు, హైకోర్టు ఆతని అభ్యర్థనలను తిరస్కరించడంతో మళ్లీ జైలుకే వెళ్లాల్సి వచ్చింది. మాల్డాజిల్లాలోని మానిక్చక్ప్రాంతానికి చెందిన మోండల్ జైలుబయట మీడియాతో మాట్లాడుతూ ఇక తన పూర్తికాలాన్ని తోటమాలిపనికి మొక్కలు పెంచడానికి కుటుంబసభ్యులతో గడిపేందుకు వెచ్చిస్తానని చెప్పాడు. తనకు ఇపుడు 108 ఏళ్లని చెపితే ఆయన కుమారుడు మాత్రం 104 ఏళ్లని చెప్పాడు. జైలు అధికారులు కూడా 104 ఏళ్లు అని నిర్ధారించారు. అయితే తనకు ఎన్నేళ్లు జైలులో ఉన్నానన్నది చెప్పలేనని వృధాప్యం వల్ల గుర్తులేదన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులతో తన తండ్రి విడుదలయ్యారని మోడల్కుమారుడు చెప్పాడు. కొన్నేళ్ల జైలుశిక్ష తర్వాత ప్రతి ఖైదీకి విముక్తి పొందే హక్కు ఉందని జైలుజీవితంలో మంచి రిమార్కులు సాధిస్తే సత్వర విడుదలకు వీలవుతుందన్నారు. అందువల్లనే సుప్రీం తన తండ్రిని విడుదలచేసిందన్నారు. శతాధికవృద్ధులు అత్యంత అరుదుగా మాత్రమే జైలులో ఉంటారని ఈసందర్భంగాజైలు అధికారులు తెలిపారు.

## ఇజ్రాయెల్ దళాలు పాలస్తీనా నుండి వైదొలగాలి



### ఐరాస సర్వసభ్య సమావేశంలో తీర్మానం

**న్యూయార్క్, డిసెంబరు 4:** తమ భూభాగాలను ఇజ్రాయెల్ ఆక్రమించుకోవడం చట్టవిరుద్ధమని ప్రకటించాలని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని పాలస్తీనా కోరుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయెల్ దళాలు వీడాలంటూ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టారు. 1967 నుంచి తూర్పు జెరూసలెం సహా పలు ప్రాంతాలను ఇజ్రాయెల్ ఆక్రమించడంపై శాంతియుత పరిష్కారం కోరుతూ ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానంపై ఐక్యరాజ్యసమితిలో ఓటింగ్ నిర్వహించారు. కాగా దీనికి అనుకూలంగా భారత్తో సహా 157 దేశాలు ఓటు వేశాయి. అమెరికా, ఇజ్రాయెల్, అర్జెంటీనా సహా ఇతర 8 దేశాలు ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటేశాయి. కాగా ఉక్రెయిన్, ఉరుగ్వే, పరాగ్వే, జార్జియా, ఈక్వెడార్, చెకియా, కామెరూన్ వంటి దేశాలు ఓటింగ్కు దూరంగా ఉన్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ముగింపు పలికి, శాశ్వత శాంతిని నెలకొల్పాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో భారత్ పునరుద్ఘాటించింది. ఇజ్రాయెల్ ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో సైనిక దాడులు, విధ్వంసం, ఉగ్రవాద, హింసాత్మక చర్యలను తక్షణమే నిలిపివేయాలని ఈ తీర్మానం స్పష్టం చేసింది. ఆ ప్రాంతాల నుంచి వైదొలగాలని ఇజ్రాయెల్ను డిమాండ్ చేసింది. 1947లో అప్పటికి బ్రిటిష్ పాలనలో ఉన్న పాలస్తీనాకు రెండుగా విభజించి అరబ్బులకు పాలస్తీనా, యూదులకు ఇజ్రాయెల్ ఏర్పాటు చేయాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానించింది. అప్పటికి బ్రిటిషర్ల అధీనంలో ఉన్న భూభాగంలో 55 శాతం ఇజ్రాయెల్కు, 45 శాతం పాలస్తీనాకు ఇవ్వాలని నిర్ణయించారు. యూదులు ఈ ప్రతిపాదనకు అంగీకరించగా, పాలస్తీనావాసులు ససేమిరా అన్నారు. దీంతో ఐక్యరాజ్యసమితి ప్రతిపాదన అమలుకు నోచుకోలేదు.

ఇంతలో ఇజ్రాయెల్ యూదులు అధికంగా ఉండే ప్రాంతాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించుకుంది. వెంటనే చుట్టూ ఉన్న ఇతర అరబ్ దేశాలతోపాటు పాలస్తీనీయులు ఇజ్రాయెల్పై యుద్ధం ప్రకటించారు. ఆ యుద్ధంలో ఇజ్రాయెల్ నెగ్గి మరింత భూభాగాన్ని సొంతం చేసుకుంది. తర్వాత జరిగిన అరబ్ యుద్ధాల్లోనూ విజయం సాధించడంతో ఇజ్రాయెల్ భూభాగం పెరుగుతూ పోయింది. పాలస్తీనీయులు ఇజ్రాయెల్లో వెస్ట్ బ్యాంక్, గాజాలాంటి కొన్ని ప్రాంతాలకే పరిమితం కావాల్సి వచ్చింది. పాలస్తీనా, ఇజ్రాయెల్ల మధ్య సరిహద్దుల విషయంలో ఘర్షణలు చెలరేగాయి.

దీంతో 57 ఏళ్ల క్రితం ఇజ్రాయెల్ ఆక్రమణలో ఉన్న తమ భూభాగాలను తిరిగి అప్పగించి ప్రత్యేక దేశంగా పాలస్తీనాను ఏర్పాటు చేయాలని ఆ దేశం కోరుతోంది. కాగా ప్రస్తుతం ఇరుదేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది.

## రైల్వే టికెట్లపై రూ.56,993 కోట్ల రాయితీ

### కేంద్రం భరిస్తుందన్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. తాజాగా జరిగిన లోక్సభ సమావేశాల్లో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక విషయాలు వెల్లడించారు. అన్ని రకాల టికెట్లపై ఏటా రూ.56,993 కోట్ల రాయితీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ ప్రతి రైల్వే టికెట్పై భారత రైల్వే 46 శాతం రాయితీ ఇస్తోంది. ఒక్కో ప్రయాణికుడు టికెట్పై రూ.100 వెచ్చించాల్సిన చోట రూ.54 మాత్రమే ఖర్చు పెట్టేలా చూస్తున్నాం. ఈ రాయితీ అన్ని తరగతుల ప్రయాణికులకు వర్తింపచేస్తున్నాం అని వివరించారు. అత్యంత వేగవంతమైన రైల్వే సేవలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. భుజ్, అహ్మదాబాద్ల మధ్య ఇప్పటికే నమో భారత్ రైలు సేవలను ప్రారంభించాం. ఈ రెండు ప్రాంతాల మధ్య 359 కిలోమీటర్లు ఉండగా కేవలం 5 గంటల 45 నిమిషాల్లో గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు. భారత రైల్వే అందిస్తున్న సౌకర్యాలపై ప్రయాణికులు సంతృప్తి చెందుతున్నట్లు భావిస్తున్నాం అని కేంద్ర మంత్రి అన్నారు.



### భారత్ విదేశీరుణం 647 బిలియన్ డాలర్లు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** భారత దేశ విదేశీ రుణం 31 బిలియన్డాలర్లుపెరిగి మొత్తం రుణం 646.79 బిలియన్ డాలర్లకు చేరిందని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. 2022లో వడ్డీచెల్లింపులు 15.08 బిలియన్ డాలర్లనుంచి పెరిగి 2023లో అదికాస్తా 22.54 బిలియన్ డాలర్లకు పెరిగిందని బ్యాంకు వివరించింది. 2023లో దీర్ఘకాలిక రుణస్టాక్లు ఏడుశాతం పెరిగి 498 బిలియన్ డాలర్లకు చేరుకోగా 2023లో స్వల్పకాలిక రుణస్టాక్లు స్వల్పంగా క్షీణించి 126.32 బిలియన్ డాలర్లకు చేరినట్లు ప్రపంచ బ్యాంకు వెల్లడించింది.

ఈ నివేదికలోనే ఎగుమతుల్లో బాహ్యరుణ స్టాక్ 80శాతం వరకూ ఉంది. 2023 ఎగుమతుల్లో రుణసర్వీసింగ్కింద చూస్తే పదిశాతం వరకూ మాత్రమే ఉన్నట్లు ప్రపంచ బ్యాంకు సంతృప్తి వ్యక్తంచేసింది. ప్రపంచ బ్యాంకు విడుదలచేసిన అంతర్జాతీయ రుణనివేదికలో నికర రుణాలలు 33.42 బిలియన్ డాలర్లు ఒక్క ఏడాదిలోనే ఉన్నాయి. 2023లో నిరకంగా ఈక్విటీల్లోకి విదేశీ రుణాలు 46.94 బిలియన్ డాలర్లకు చేరినట్లు బ్యాంకు తన నివేదికలో స్పష్టంచేసింది.

## దక్షిణకొరియా అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానం



**సియోల్, డిసెంబరు 4:** దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్సుక్ యోల్పై ఆదేశ పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలు అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. పార్లమెంటులో మూడింటరెండు వంతుల సభ్యుల మద్దతు ఉంటేనే ఈ తీర్మానంనుంచి అధ్యక్షుడు గట్టెక్కుతారు. కనీసం ఆరుగురు రాజ్యాంగ న్యాయమూర్తులు ఇందుకు అనుకూలంగా ఓటువేయాల్సి ఉంటుంది. దక్షిణ కొరియా పార్లమెంట్లో 300 మంది సభ్యులున్నారు. అధనయక్షుడు అభిశంసన గట్టెక్కేందుకు 200మంది సభ్యుల కనీస మద్దతు అవసరం ఈ తీర్మానం శుక్రవారంలోపే ఓటింగ్కు తెస్తారని డెమొక్రటిక్పార్టీ సభ్యుడు కిమ్యోంగ్మిన్ అన్నారు. ప్రతిపక్షాలు దేశవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయనిఆరోపిస్తూ దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్సుక్యోల్ ముందురోజే ఎమర్జెన్సీ మార్షల్లా విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతోయూన్సుక్ తన ప్రకటన విరమించుకున్నా ఆయన తన పదవికీ రాజీనామాచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్చేసాయి. ఈక్రమంలో మార్షల్లా అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మార్షల్లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు. తాజాగా ప్రతిపక్ష డెమొక్రటిక్పార్టీ దక్షిణకొరియా అధ్యక్షుడిపై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. కాగా యూన్సుక్ యోల్ దక్షిణకొరియా అధ్యక్షపదవినుంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు సీనియర్ సలహాదారులు వెల్లడించారు.

## ఇడి సమన్లపై హైకోర్టును ఆశ్రయించిన జార్ఖండ్ సిఎం సోరెన్



**రాంచి, డిసెంబరు 4:** ఇడి అధికారులు జారీచేసిన సమన్లను ఆదరించనందుకుగాను కోర్టులో స్వయంగా హాజరుకావాలని జారీచేసిన సమన్లపై జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్సోరెన్ హైకోర్టును ఆశ్రయించారు. స్థానిక కోర్టు బుధవారం స్వయంగా హాజరుకవాలని సమన్లు జారీచేసింది. ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసిన సోరెన్ తనకు జారీ అయిన సమన్లను రద్దుచేయాలని లేదా స్టే విధించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. తమ విచారణకు హాజరుకావాలని వరుసగా ఎనిమిది సమన్లు జారీచేసినా స్పందించలేదని, అందువల్ల విచారణకు హాజరుకావాలని ఆదేశాలివ్వాలని స్పెషల్ ఎంపి ఎమ్మెల్యేకోర్టు గతనెల 25వ తేదీన ఇడి పిటిషన్వేసారు. దీనితో కోర్టు బుధవారం హాజరుకావాలని ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాలను సోరెన్ హైకోర్టులో సవాల్చేసారు. ఈ ఫిర్యాదు తొలుత చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలుచేసారు. తదనంతరం ఎంపిఎమ్మెల్యే కోర్టుకు గత జూన్3వ తేదీ బదలాయించారు. వాస్తవానికి ఈ ఫిర్యాదును ఫిబ్రవరి 20న దాఖలుచేసారు. మనీలాండరింగ్నిరోధక చట్టం సెక్షన్ 63 నిఅనుసరించి ఐపిసి 174 ప్రకారం సోరెన్ ఇడి సమన్లను నిర్లక్ష్యంచేస్తున్నారని పిటిషన్ దాఖలుచేసింది.

## ఆర్మీపోస్ట్పై ఉగ్రవాదుల గ్రెనేడ్ల దాడి



**జమ్ము, డిసెంబరు 4:** జమ్ముకాశ్మీర్లోని పూంచ్ జిల్లాలోని ఆర్మీపోస్టుపై ఉగ్రవాదులు రెండు గ్రనేడ్లను విసరడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. రెండింటిలో ఒకటి పేలింది. అయితే ఎలాంటి హాని జరగలేదని ఆర్మీ వెల్లడించింది. దీనితో ఇపుడు భద్రతా దళాలు ఆప్రాంతంలో ముమ్మర గాలింపుచేపట్టారు. ఆర్మీక్యాంప్ వెనుకనే ఉన్న ఆర్మీపోస్ట్పై ఉగ్రవాదులు ఈగ్రనేడ్లు విసిరారు. వాటిలో ఒకటి పేలితే మరోటి పేలకుండా పక్కనపడిపోయింది. దీనితో వెంటనే నిపుణులు ఆ గ్రేనేడ్ను పేలకుండా నిర్వీర్యం చేసి గాలింపు చేపట్టారు. పేలిన గ్రేనేడ్ సేఫ్టీపిన్ను ఆర్మీ క్యాంప్ గోడపక్కన లభించింది. భారీ ఎత్తున గాలింపు వేగవంతంచేసారు. ఆర్మీ, పోలీసులు ఈప్రాంతంలో ఉగ్రవాదులను ఏరివేసేందుకు ప్రతి ప్రాంతాన్ని సునిశితంగా పరిశీలిస్తున్నారు.

## శాసనమండలి ఎన్నికలకు అంతా సిద్ధం



(మొదటి పేజీ నుంచి)

పురుషులు, 46 మంది మహిళా ఓటర్లు మొత్తం 121 మంది ఓటర్లు కలరని, గంగవరం మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ అప్పర్ ప్రైమరీ స్కూల్ బాలికల పాఠశాలలో 34 మంది పురుషులు, 17 మంది మహిళలు మొత్తం 51 మంది ఓటర్లు కలరని, రంపచోడవరం మండలంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 77 మంది పురుషులు, 47 మంది మహిళలు మొత్తం 124 మంది ఓటర్లు కలరని, దేవీ పట్టణం మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఇందుకూరు పేటలో 40 మంది పురుషులు, 18 మంది మహిళలు మొత్తం 58 మంది ఓటర్లు కలరని సబ్ కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా వైరామవరం మండలంలోని ఏగువ ప్రాంతంలోని ఒక పోలింగ్ స్టేషన్, మండల కేంద్రంలోని ఒక పోలీస్ స్టేషన్ మిగతా అన్ని మండలాల్లో ఒక్కొక్క పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. మొత్తం రంపచోడవరం, చింతూరు డివిజన్ లో పురుషులు 388 మంది,మహిళలు 249 మంది మొత్తం 637 మంది ఉపాధ్యాయ ఓటర్లు కలరని ఆమె తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణ కొరకు 15 మంది పి.ఓ.లు, 15 మంది ఏపీఓలు, 45 మంది ఓ పి ఓ లు, 14 మంది మైక్రో అబ్జర్వర్లు, ఏడుగురు సెక్టార్ అధికారులు, ఏడుగురు రూటు అధికారులు, అదేవిధంగా 11 జోనల్ వాహనాలు, ఏడు బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. డిసెంబర్ 5 ఉదయం 8 గంటల నుండి సాయంకాలం 4 గంటల వరకు ఎన్నికలు సంబంధించిన పోలింగ్ జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా పోలింగ్ అనంతరం రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సెంటర్లో అన్ని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బాక్సులను తీసుకున్న తర్వాత కాకినాడ జేఎన్టీయూ కళాశాలకు ప్రత్యేకమైన భద్రత వలయంలో బాక్సులు తరలించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా చింతూరు డివిజన్ కు సంబంధించిన ఎన్నికల ఏర్పాట్లు చింతూరు ప్రాజెక్ట్ అధికారి వారు పర్యవేక్షించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం తాసిల్దార్ రామకృష్ణ, డిప్యూటీ తాసిల్దారులు యస్ వి వి. సత్యనారాయణ, శివ,సరిత, తేజస్విని, భాష, త్రిమూర్తులు, సుధాకర్ రావు, బాలాజీ, తేజస్విని, ఎలక్షన్ సెల్ మణికంఠ, అలెగ్జాండర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో మరో దారుణం..



విశాఖపట్నం, డిసెంబర్, 04, ప్రభాతవార్త

నగరంలో మరో దారుణం చోటు చేసుకుంది. అంగన్వాడి ఉపాధ్యాయురాలపై మరో మహిళ పెట్రోల్ తో దాడి చేసినట్లు సమాచారం వివరాల్లోకి వెళ్తే జీవీఎంసీ పరిధి 43 వ వార్డు శ్రీనివాస్ నగర్ లో ఓ మహిళపై మరో మహిళ పై పెట్రోలు జల్లి నిప్పు అంటించి పరారయినట్లు సమాచారం. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపేంది. దీంతో అక్కడి వారిని భయబ్రాంతులకు గురయ్యారు .రామ్మూర్తి కల్యాణ మండపంలో ఒక పబ్లిక్ హెల్త్ సెంటర్ లో ఉన్న ఓ అంగన్వాడీ కేంద్రంలో రహి మున్నీషా బేగం ఉపాధ్యాయురాలు గా పని చేస్తోంది. బుధవారం ఉదయం ఓ గుర్తు తెలియని మహిళ ద్విచక్ర వాహనంపై అక్కడికి వచ్చి ఆమె కు ఫోన్ చేయడం తో అంగన్వాడీ లో ఉన్న టీచర్ వెంటనే బయటకు వచ్చింది. తర్వాత ఆ ఇద్దరు దగ్గర్లో ఉన్న ఓ ఆటో వద్ద నిలబడి మాట్లాడుకుంటున్న సమయంలో గుర్తుతెలియని మహిళ తనతో పాటు తీసుకువచ్చిన పెట్రోల్ ను టీచర్ పై విసిరి నిప్పు అంటించి అక్కడే తన వాహనాన్ని వదిలి పరారైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో భయపడిన ఉపాధ్యాయురాలు మంటలు మంటలు అని గట్టిగా కేకలు వేయడంతో అక్కడ వారు చేరుకొని మంటలు అదుపు చేశారు. అనంతరం దగ్గర్లో ఉన్న ఓ మహిళ కానిస్టేబుల్ అక్కడకు చేరుకుని, జరిగిన ఘటనపై వివరాలు అడగగా బాధిత మహిళ అక్కడికి వచ్చిన మహిళా కానిస్టేబుల్ కు ఆ వివరాలు చెప్పేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. వెంటనే తన భర్తకు ఫోన్ చేయడంతో అతని అక్కడికి వచ్చి ఆమెను అంబులెన్స్ ద్వారా ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

**కేసు నమోదు చేసిన పోలీసులు..**

ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఆర్థికపరమైన లావాదేవీలు లేదా కుటుంబ గొడవల నేపథ్యంలో కానీ వివాహేతర సంబంధాల నేపథ్యంలో కానీ ఈ ఘటన జరిగి ఉండవచ్చు అని పోలీసుల భావిస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఈ దిశగా విచారణ చేపట్టారు. నిందితురాలు అక్కడే తన వాహనాన్ని వదిలి వెళ్లిపోవడంతో ఆమె కోసం మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## 10న అరకులో పర్యటించనున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

### మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ: - 6న పాడేరుకు మంత్రి నాదెండ్ల

పాడేరు, డిసెంబర్, 04, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ ఈనెల 6 వ తేదీన పాడేరు లో పర్యటించనున్నారనీ జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జి డా.వ%శీ%పూరు గంగులయ్య పేర్కొన్నారు. మంత్రి నాదెళ్ల మనోహర్ పాడేరులో పర్యటనలో భాగంగా ఉచిత గ్యాస్ సిలెండర్లు మహిళలకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వివిధ డిఆర్ డిపో లను పరిశీలించి అనంతరం అరకు మీదుగా అనంతగిరి చేరుకుని అక్కడ రాత్రి బస చేసి 7 వ తేదీ విశాఖ బయలు దేరి వెళ్లనున్నట్టు .వ%శీ%పూరు గంగులయ్య తెలిపారు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 10 వ తేదీన అరకు నియోజకవర్గం పర్యటించనున్నారని డిప్యూటీ సి ఏం పవన్ కళ్యాణ్ పర్యటన వివరాలు పూర్తిగా సమాచారం అందవలసి ఉందని .వంపూరు గంగులయ్య తెలిపారు.

# పెందుర్తిలో భారీ దోపిడీ..!

### వృద్ధురాలు పై పంజా విసిరిన రోబరీ గ్యాంగ్
### సినిమా తరహాలో రోబరీ గ్యాంగ్ అర్ధరాత్రి హల్చల్!
### భారీగా నగలు, నగదు దోచుకున్నారు
### రెక్కీలు నిర్వహించి మరి నేరాలు చేస్తున్నారు
### క్రైం పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు!

విశాఖపట్నం, డిసెంబర్, 04, ప్రభాతవార్త

సినిమా తరహాలో రాబరీ గ్యాంగ్ రెచ్చిపోతున్నారు. అవకాశం ఉన్న ప్రతీ చోట వరుస నేరాలకు పాల్పడడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దారి దోపిడీల నుంచి ఇళ్లను దోపిడీ చేసేంత వరకు బరితెగిస్తున్నారు. రెక్కీలు నిర్వహించి మరి ఈ దోపిడీలకు తెగబడుతున్నారు.ఇళ్లల్లో ఒంటరి వ్యక్తులున్న సమయంలో అలాగే నిర్మానుష్య ప్రాంతాల్లో వెళ్లే వారిని అడ్డగించి మరణాయుధాలతో భయపెట్టి,బెదిరించి వారి నుంచి విలువైన నగలు, నగదు దోచుకుంటున్నారు. తాజాగా పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటువంటి ఘటన చోటు చేసుకుని స్థానికంగా కలకలం రేపింది. ప్రజలను భయ బ్రాంతులను చేసింది.ఒక పక్క సిపి నేరాల నియంత్రణకు కృషి చేస్తూ పటిష్ట చర్యలు తీసుకుంటూ ఉంటే మరోపక్క నేరస్తులు పోలీసులు అంటే ఎటువంటి భయం లేకుండా విచ్చలవిడిగా తమ నేర కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. పటిష్టమైన పోలీస్ నిఘాతో పాటు రాత్రి సమయాలలో పోలీస్ గస్తీని మరింత ముమ్మరం చేస్తే ఈ దొంగలకు చెక్ పెట్టవచ్చని ప్రజలు అంటున్నారు.

**పెందుర్తి లో దోపిడీ..**

పెందుర్తిలో మంగళవారం అర్ధరాత్రి ఓ ఇంట్లో భారీ దోపిడీ జరిగింది.భారీగా నగదుతో పాటు విలువైన నగలను కూడా దొంగలు దోచుకెళ్లారు. షేక్ షకీనా (50) అనే వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గురు వచ్చి తలుపు కొట్టగా, బాధితురాలు తన కుమారుడు వచ్చారేమో అనుకుని తలుపులు తీయగా హఠాత్తుగా ముగ్గురు వ్యక్తులు బలవంతంగా ఇంట్లోకి చొరబడ్డారు.ఆ ముగ్గురిలో ఒకరు బాధితురాలు మెడమీద కత్తి పెట్టి అరవ వద్దు అని చెప్పి మిగిలిన ఇద్దరు వ్యక్తులు ఇంటి లోపలికి ప్రవేశించి బీరువాలో ఉన్న రూ.4,20,000ల నగదు అలాగే సుమారు 5 తులాల బంగారు ఆభరణాలు పట్టుకొని వెళ్లిపోయినట్లు భాదిత కుటుంబ సభ్యులు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి వృద్ధురాలు ఒకరే ఉన్నట్లు గమనించి రెక్కీ చేసి మరి దుండగులు ఈ దోపిడీకి తెగబడినట్లు తెలుస్తుంది.

# ఉత్తరాంధ్ర దశతిరిగింది!

నిర్మాణానికి శంకుస్థాపన జరిగినప్పుడే ఉత్తరాంధ్ర అభివృద్ధికి బీజం పడినట్లు అయింది. సుమారు 4,500 కోట్ల రూపాయల వ్యయంతో జిఎంఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నిర్మాణ పనులు రెండు సంవత్సరాల కిందట మొదలయ్యాయి. యుద్ధ ప్రాతిపదికన ఎయిర్పోర్ట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మరో ఏడాదిన్నర కాలంలో ఈ ఎయిర్పోర్ట్ ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం ఈ ఎయిర్పోర్ట్ నిర్మాణ పనుల్లో రోజుకు 2,500 నుంచి 3, 000 మంది పనిచేస్తున్నారు. ఎయిర్పోర్ట్ తో పాటు, ఇదే ప్రాంతంలో ఏవియేషన్ యూనివర్సిటీ, మిషన్ రిపేర్ ఓవర్హల్ యూనిట్లు ఏర్పాటు కానున్నాయి. ఇవి కార్యరూపం దాలిస్తే ఉత్తరాంధ్రవాసులకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయి.

ఇదే జిల్లాలో 4,350 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న మూలపేట పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరో రెండేళ్లలో ఈ పోర్టు నుంచి రవాణా కార్యకలాపాలు ప్రారంభం కాబోతున్నాయి. ప్రస్తుతం ఇక్కడ 1500 నుంచి 2000 మందికి ఉపాధి లభిస్తుంది. పోర్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సుమారు మూడువేల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నారు.

**శరవేగంగా భారీ పరిశ్రమల నిర్మాణ పనులు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర అభివృద్ధిపై మరింత దృష్టి కేంద్రీకరించింది. 30 వేల కోట్ల రూపాయలు పెట్టుబడితో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్( టిసిఎస్) విశాఖలో అడుగుపెట్టబోతుంది. ఇందులో 10,000 మందికి కల్పించనున్నారు. తొలిదశలో కార్యకలాపాలు నిర్వహించేందుకు ఇప్పటికే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభిస్తే దానికి అనుబంధంగా మరిన్ని టెక్ కంపెనీలు ఇక్కడ ఏర్పాటు కానున్నాయి. అలాగే 65 వేల కోట్ల రూపాయలు పెట్టుబడితో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వచ్చింది ఇందులో 2.5 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయి. ఇదిలా ఉండగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద 61,780 కోట్ల రూపాయల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించి భూసేకరణ పనులు దాదాపు పూర్తయ్యాయి. అదే విధంగా 5,000 కోట్ల రూపాయలు పెట్టుబడితో ఎల్జి ఎలక్ట్రానిక్స్ కర్మాగారం ఈ ప్రాంతానికి రాబోతోంది. ఇందులో 1,500 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయి. ఇంకా రెండు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో ఎన్టిపిసి ముందుకు వచ్చింది. త్వరలోనే దీనికి సంబంధించిన రూట్ మ్యాప్ సిద్ధం కాబోతోంది. ఎన్ టి పి సి కార్యకలాపాలు ప్రారంభిస్తే సుమారు లక్ష మందికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద 2000 ఎకరాల్లో ఫార్మా పార్క్ నిర్మాణానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఇది సాకారం అయితే సుమారు 100 ఫార్మా కంపెనీలు విశాఖకు తరలిరానున్నాయి. విశాఖ నగరాన్ని ఆర్థిక రాజధానిగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకురావడంతో పాటు, విశాఖ నగరాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ నగరంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నారు. విశాఖ నలుమూలలను కలుపుతూ మెట్రో రైల్ ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపారు. గతంలో అనేక సార్లు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించిన, అవి కార్యాచరణకు నోచుకోలేదు. ఇప్పుడు 11,498 కోట్ల రూపాయలు వ్యయంతో మెట్రో ప్రాజెక్టు రూపుదిద్దుకోబోతోంది. సుమారు 46.23 కిలోమీటర్ల పరిధిలో నడిచే ఈ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన ప్రగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా సమీక్షించబోతున్నారు. ఐదు, ఆరు తేదీల్లో విశాఖపట్నంలో పర్యటించనున్న చంద్రబాబు నాయుడు వీఎమ్ఆర్డీఏలో నిర్వహించే సమీక్షలో ప్రధానంగా మెట్రో అంశంపై చర్చించనున్నారని తెలుస్తోంది. తన హయాంలోనే ఈ ప్రాజెక్టు పనులు పూర్తి అవ్వాలన్న లక్ష్యంతో చంద్రబాబు నాయుడు అధికారులకు తగిన విధంగా దిశా నిర్దేశం చేయబోతున్నారని కూడా తెలుస్తుంది. కాగా విశాఖలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు 12 ఫ్లై ఓవర్లు కూడా నిర్మించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.







**గిఫ్ట్ సిటీ హొదా కావాలంటున్న పారిశ్రామికవేత్తలు**

విశాఖ నగరం ఆర్థిక రాజధానికే ఎదగాలంటే గుజరాత్ తరహాలో ఈ నగరానికి గిఫ్ట్ సిటీ హొదా కల్పించాలని పారిశ్రామికవేత్తలు కోరుతున్నారు. గుజరాత్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ప్రధాని మోదీ ఆ నగరానికి ఏ విధంగా గిఫ్ట్ సిటీ హొదా ఇచ్చారో అదే విధంగా విశాఖకు కూడా ఆ హొదా కల్పించాలని కోరుతున్నారు. దీనివలన ఆదాయపన్ను, జిఎస్టి చెల్లింపులలో రాయితీ లభిస్తుందని, దీనివలన పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి మొగ్గు చూపుతారని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగా స్పందిస్తుందని పారిశ్రామిక ప్రముఖులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మన్యంలో.. భూప్రకంపనలు

### గోదావరి- శబరి పరివాహక ప్రాంతంలో అలజడి

చింతూరు, డిసెంబర్, 04, ప్రభాతవార్త

చింతూరు ఏజెన్సీ తో పాటు గోదావరి, శబరి పరివాహక ప్రాంతాల్లో బుధవారం ఉదయం భూ ప్రకంపనలు సంభవించాయి. ఉదయం 7 గంటల 27 నిమిషాల నుండి భూమి స్వల్పంగా కంపించింది. దీంతో ప్రజలు తీవ్రస్థాయిలో ఆందోళన చెందారు. అనేక ప్రాంతాల్లో భూమి కంపించినట్టు వచ్చిన వార్తలు మరింత ఆందోళనకు గురిచేశాయి. ఏపీ, తెలంగాణ,ఛత్తీస్గఢ్ ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలతో పాటు కాకినాడ మారేడుమిల్లి ప్రాంతంలో కూడా స్వల్పంగా భూమి కంపించినట్టు ప్రజలు చెబుతున్నారు. తెలంగాణలోని ములుగు జిల్లాలో సెప్టెంబర్ 4న సుమారు 50వేల భారీ వృక్షాలు కూకటి వేళ్లతో నేలమట్టం ఐనాయి.అప్పట్లో ఆ వార్త సంచలనం గా మారింది. అదే ప్రాంతంలో భూకంప కేంద్రం భూమికి 40 కిలోమీటర్ల లోతులో ఉన్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించినట్టు తెలిసింది. ఉదయం 07:27:02 (04/12/2024) సమయంలో, 40కి.మీ లోతులో, 5.3 తీవ్రతతో భూ కదలికలు సాంబావించాయి.సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతం, గోదావరి నది కి దగ్గరగా ఉన్న ప్రాంతల్లో భూకంపం తీవ్రత కనిపించింది. గోదావరి నదీ పరివాహక ప్రాంతం భూకంపాల ప్రభావంతో నిర్ధిష్ట స్థాయి ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాల జోన్లో ఉండడం, 1969 నుండి ఈ ప్రాంతంలో భూకంపాలు సంభవిస్తూ ఉండడం, భవిష్యత్లో వీటి తీవ్రత మరింత అధిక స్థాయిలో ఉండే అవకాశం ఉన్నట్టు వార్త గుప్పుమంటున్నాయి.ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

## కంపించిన భూమి..

### కదిలిన టేబుళ్ళు,అలమారాల్లోని వస్తువులు....

వి.ఆర్.పురం, డిసెంబర్, 04, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా,వి.ఆర్.పురం మండలంలో బుధవారం ఉదయం 7.30 గంటల సమయంలో భూకంపం సంభవించింది. సుమారు 3.సెకండ్లపాటు భూమి కంపించటంతో, ఇళ్లలోని టెబుళ్ళు, అలమారాల్లోని వస్తువులు కదిలాయి. మూడు సెకండ్లపాటు సంభవించిన భూకంపానికి చాలా మంది ఏంజరుగుతుందో, తెలియక అయోమయానికి గురయ్యారు. జనం తేరుకొని జరిగిన ఘటన గురించి ఒకరికి ఒకరు చర్చించుకునేలోగానే, భూకంపం సంభవించిన విషయం దామనంలా వ్యాపించింది. సామాజిక మాధ్యమాల్లో ప్రధాన వార్తగా చక్కర్లు కొట్టింది.

**సరిహద్దు నాలుగు రాష్ట్రాల్లోను కంపించిన భూమి.......**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, సరిహద్దులోని ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం, సుక్మ జిల్లా, కుంటలోను, ఒడిస్సా రాష్ట్రం, మల్కనగిరి జిల్లా, మోటు లోను భూకంపం రిక్టర్ స్కేల్ పై 4.4 గా నమోదైంది. దీని ప్రభావంతో, గోడల పై ఉన్న ఫ్రేంలలో కదలిక, మంచాల కదలిక జరిగిందని సంఘటనను ప్రత్యక్షంగా చూసినవారు చెప్తున్నారు. భూకంపం కారణంగా ఎక్కడ ఎలాంటి దుర్ఘటనలు చోటు చేసుకొనప్పటికి, భూకంపం వచ్చిందని తెలియటంతో కొందరు ఆందోళనకు గురయ్యారు. మరి కొందరు భూకంపం తొలిసారిగా చూసి అనుభూతి చెందమని,తమ మనోభావాన్ని వ్యక్తం చేశారు.

## ఆత్మహత్య మహాపాపం : ఎమ్మెల్యే పి గణబాబు



గాజువాక, డిసెంబర్, 04, ప్రభాతవార్త

ఆత్మహత్య మహా పాపమని,జీవితం పట్ల అనురాగం, జీవితాన్ని ప్రేమించడం, ఆత్మ విశ్వాసాన్ని పెంచుకోవడం ద్వారా ఆత్మ హత్యలకు దూరం కావచ్చునని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.జి. వి.ఆర్. నాయుడు ( గణబాబు ) అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ హాస్పిటల్ ఆవరణలో పారిశ్రామిక ప్రాంత విలేకరుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆత్మహత్యల నివారణ పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ– ఒత్తిడి ఎక్కువ అవడం వల్ల ఆత్మహత్యలు సంభవిస్తున్నాయని, విద్యార్థుల్లోయువత లో ఒత్తిడిని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరికి వారి సమస్యలపై కౌన్సిలింగ్ అవసరమని ఆయన అన్నారు. ఆత్మహత్యలు నివారణను ఒక ఉద్యమంగా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన విశాఖ పారిశ్రామిక ప్రాంత విలేకరుల సంఘం అధ్యక్షులు ఎం.వి.గిరి మాట్లాడుతూ – సామాజిక చైతన్యాన్ని కలిగించడానికి సామాజిక సేవకు విలేకరులు ఎప్పుడు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ములగాడ రెవెన్యూ అధికారి భుజంగరావు మాట్లాడుతూ– యువత వివేకానందుడిని స్పూర్తిగా తీసుకుని ఆత్మవిశ్వాసంతో జీవించాలని అన్నారు. మల్కాపురం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ– ఆత్మహత్య మహా పాపమే కాక నేరం కూడా అని అన్నారు. ఆత్మహత్యలను ప్రేరేపించేవారు నేరస్తులని అన్నారు. ఆర్థిక సమస్యల వల్ల, కుటుంబ కలహాల వల్ల, ప్రేమలో విఫలం అవడం వల్ల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి మాట్లాడుతూ – ఆత్మహత్య చేసుకోవడం స్వార్థపరత్వం అని, ఇతరుల కోసం జీవించే వారు మరణించాలని ఏనాడు అనుకోరని అన్నారు. సమావేశంలో సెయింట్ ఆన్స్ హాస్పిటల్ పరిపాలన అధికారి సిస్టర్ బిన్సీ , ప్రముఖ న్యాయవాది గిల్బర్ట్, సీనియర్ పాత్రికేయులు ఎస్. చలపతిరావు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, నవజ్యోతి మహిళా సంఘానికి చెందిన వెంకటలక్ష్మి, బౌద్ధ భిక్షు దమ్మానంద, పలువురు సీనియర్ పాత్రికేయులు, విద్యార్థులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి పారిశ్రామిక ప్రాంత విలేకఖరులు, సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు, నవజ్యోతి మ్యాక్స్ మహిళా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాంత్ నగర్‌లో అర్ధరాత్రి లారీ దగ్ధం


ఆరిలోవ, డిసెంబర్, 04, ప్రభాతవార్త

ఆరిలోవ శ్రీకాంత్ నగర్ లో మంగళవారం అర్ధరాత్రి లారీ దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు.. మెటీరియల్స్ తరలించే లారీని లారీ డ్రైవర్ ఖాళీ స్థలంలో పార్క్ చేసి వెళ్లారు. అయితే అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో లారీ నుండి మంటలు వ్యాపించి, మంటలు ఎగిసిపడడంతో చుట్టూ ప్రక్కల నివాసితులు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఆపే ప్రయత్నం చేశారు. అప్పటికే లారీ పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. ఆకతాయిలు లారీకి నిప్పంటించి ఉంటారని, రాత్రి వేళల్లో మద్యం సేవించి ఇటువంటి కార్యకలాపాలు సృష్టించే ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# ఏజెన్సీ సమగ్ర అభివృద్ధి వ్యూహం ప్రకటించాలి

### అదానితో హైడ్రో ఒప్పందాలన్నీ రద్దు చేయాలి:
### పాడేరు బహిరంగ సభలో ప్రభుత్వానికి
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ రావు డిమాండ్:

పాడేరు, డిసెంబర్, 04, ప్రభాతవార్త




పాడేరు ఏజెన్సీలో హైడ్రో పవర్ ప్రాజెక్టులు నిర్మాణం కోసం అదా నీతో చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో 9 హైడ్రో ప్రాజెక్టులు నిర్మాణం కోసం దాదాపు 5 వేల ఎకరాలు అటవీ భూములను అక్రమంగా అదాని కట్టబట్టేందుకు ప్రభుత్వం ఒప్పందాలు చేసిందని అన్నారు. అల్లూరి జిల్లా సిపిఎం ప్రథమ మహాసభను పురస్కరించుకుని బుధవారం పాడేరు పాత బస్టాండ్ అంబేద్కర్ జంక్షన్ ఆవరణలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగం లోని షెడ్యూలు5, నిబంధనలకు విరుద్ధంగా పెసా చట్టాన్ని ఉల్లంఘించి గ్రామసభలు నిర్వహించకుండా భూమిని అదానీకి కట్టబట్టేందుకు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసిందన్నారు ఇది చట్ట విరుద్ధమైనదని అన్నారు. గ్రీన్ విద్యుత్తు ఉత్పత్తి పేరుతో అల్లూరి జిల్లాతో సహా అనేక జిల్లాల్లో వేలాది ఎకరాలు పదానికి కట్టబెట్టేందుకు, అధిక ధరలు పెట్టి విద్యుత్ ఒప్పందాలను చేసుకున్నారని ఆయన ఆరోపించారు. విద్యుత్ నియంత్రణ మండలి స్వతంత్రంగా నిర్ణయం తీసుకోకుండా గుడ్డిగా వీటిని ఆమోదించిందని చెప్పారు దీని రీత్యా విద్యుత్తు ట్రూఅప్ చార్జీలు పేరుతో పెంచిన ధరలకు ఎలాంటి ప్రాతిపదిక లేదని, చార్జీలను పెంచి నియోగదారులను కొల్లగొట్టి ఆదానికి కట్టబెట్టడానికే ఈ ఒప్పందాలన్నీ జరిగాయని ఆయన విమర్శించారు, నాడు స్మార్ట్ మీటర్లు ధ్వంసం చేయాలని చెప్పి నేడు పెట్టుకోమని చెప్పడం ఆదానీ కి దోచిపెట్టడానికేనని విమర్శించారు, మోడీ చెప్పడం వల్లే అదానీతో ఒప్పందాలన్నీ చేసామని మాజీ సీఎం జగన్ బహిరంగంగా చెబుతున్నారని అన్నారు ఈ ఒప్పందాలను కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకి దాచిపెట్టి అదాని అక్రమాలను కొమ్ము కాయడానికి రాష్ట్రంలోని కూటమి పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. అదా నీ కుంభకోణం బట్టబయలు అయిన నేపథ్యంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ ఒప్పందాలన్నీ రద్దు చేయాలన్నారు. పెంచిన ట్రూ అప్ చార్జీలు స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని అవినీతిపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి వ్యతిరేకంగా వామపక్షాలు ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్నాయని ప్రజలు దీనికి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**చంద్రబాబు హామీతో నిరుద్యోగుల నిరీక్షణ:-**

ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలతో తమకు బాబు అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు ఆశగా నిరీక్షిస్తున్నారని శ్రీనివాసరావు చెప్పారు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబు తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీకి నేటికీ అతిగతి లేదన్నారు. జీవో నెంబర్ 3 రద్దు పై ఆదివాసి నిరుద్యోగుల్లో నిస్పృహ అలుముకుందని, ఎన్నికల సభల్లో దీన్ని పునరుద్ధరిస్తామని బాబు ఇచ్చిన హామీలపై ఎటువంటి చర్యలు లేవని అన్నారు, మెగా డీఎస్సీ తో పాటు ఆదివాసి డీఎస్సీ కూడా నిర్వహించి గిరిజనులకు న్యాయం చేయకుంటే వారి ఆగ్రహం చవిచూడాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ ఎన్నికల హామీలు ఎప్పుడెప్పుడు అమలు చేస్తారో నని ప్రజలు ఎదురుచూస్తున్నారని దీనిపై షెడ్యూల్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని పి వి టి జి గిరిజనుల పథకాలను మోడీ ఊడగొట్టారని, డోలిమోతలతో ఆదివాసి మరణాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు పంచాయతీకొక ఫీడర్ అంబులెన్స్ పెట్టి ఈ పరిస్థితిని నిర్మూలించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి లేని వెనుకబడిన జిల్లాగా అట్టడుగున ఉన్న అల్లూరి జిల్లా సమగ్ర అభివృద్ధికి సిపిఎం ప్రథమ మహాసభలో భవిష్యత్ పోరాటాలపై ఒక ఉద్యమ ప్రణాళికను రూపొందించనున్నామని ఆయన వెల్లడించారు.

**ఆదివాసి వ్యతిరేకి బిజెపి ...**

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. లోకనాథం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదివాసీలకు వ్యతిరేకని, 11 ఏళ్ల నుంచి ఆదివాసీలపై బిజెపి యుద్ధం చేస్తోందని రాజ్యాంగంలోని 5,6, ఆ షెడ్యూల్ కు భిన్నంగా మార్పులు చేస్తోందని విమర్శించారు. ఎన్నో అభివృద్ధి పథకాలను ఆదివాసీలకు దూరం చేసిందని జీవో నెంబర్ త్రీ రద్దుకు కారణం బిజెపి ప్రభుత్వమేనని మన్యం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు ఆదివాసీల వినాశనానికి కొనుక్కుంటే సిపిఎం ఊరుకోదని అన్నారు. ఆదివాసీలకు అండగా సిపిఎం పోరాడుతుందని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జిల్లాలోని ఆ పార్టీ నాయకులకు జిసిసి ఆర్టిసి చైర్మన్ ల పదవులు ఇచ్చిందని గిరిజనులు పండించే కాఫీకి అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని అన్ని ఉత్పత్తులను జిసిసి ద్వారా కొనుగోలు చేసి వారికి మెయిల్ చేయాలని అలాగే చింతపల్లి అరకు ప్రాంతాల్లో ఆర్టీసీ డిపోలు ఏర్పాటు చేయించాలని అన్ని ప్రాంతాలకు బసౌకర్యాలు పెంపొందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సభలో సిపిఎం నాయకులు పాలిక లక్కు,ఎల్.సుందరరావు, వి.ఉమా మహేశ్వరరావు,జయ,చిన్నయ్య పడాల్,వై.హైమావతి,తిరుమలరావు,అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు అధిక సంఖ్యలో గిరిజనులు,సి పి ఎం శ్రేణులు పాల్గొన్నారు.




## మన్యంలో.. భూ ప్రకంపనలు

గోదావరి- శబరి

పరివాహక ప్రాంతంలో అలజడి

భయాందోళనలో గిరిజనవాసులు

- మిగతా 6 లో..







# ఉత్తరాంధ్ర... దశ తిరిగింది..!

ఉత్తరాంధ్ర పేరు చెబితే వెనకబడిన ప్రాంతమే గుర్తుకు వస్తుంది.. వెంటాడుతున్న నిరుద్యోగ సమస్య.. ఆదాయ వనరులు లేక కుటుంబాలకు కుటుంబాలు రాష్ట్రాలకు వలసబాట పట్టే దుస్థితి. రాష్ట్ర విభజన తర్వాత ఇది మరింత దయనీయంగా మారింది. విభజన సమయంలో ఉత్తరాంధ్రను ఆదుకునేందుకు కేంద్రం ఆర్థిక సాయం ప్రకటించినప్పటికీ.. ఆ మొత్తం ఈ ప్రాంతానికి అందుకుండానే పోయింది. మారుతున్న ప్రభుత్వాలలో ఏ ప్రభుత్వం అయినా తమను ఆదుకుంటుందని గంపెడాశతో ఎదురుచూసే ఉత్తరాంధ్రవాసులకు నిరుత్సాహమే మిగిలింది. ఈ దుర్భర పరిస్థితి నుంచి ఉత్తరాంధ్రవాసులను ఆదుకుంటామని ప్రభుత్వాలు చెప్పినా అవి కార్యరూపం దాల్చలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర అభివృద్ధిపై దృష్టి సారించింది. వెనుకబాటు తనం నుంచి ఉత్తరాంధ్రను బయటకు తీసుకువచ్చి ప్రగతి వైపు నడిపించాలని లక్ష్యంతో అడుగులు ముందుకు వేసింది. ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం తప్ప వేరే మార్గం లేదని భావించిన ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకురావడంపై ప్రధానంగా దృష్టి సాధించి అనతి కాలంలోనే ఈ ఆలోచనను కార్యరూపంలోకి తీసుకువచ్చింది.

- తరలివస్తున్న దిగ్గజ కంపెనీలు
- సీఎం చంద్రబాబు చొరవతో భారీగా పెట్టుబడులు
- తీరనున్న నిరుద్యోగ సమస్య.. తగ్గనున్న వలసలు
- ఆర్థిక రాజధానిగా రూపుదిద్దుకుంటున్న విశాఖ
- గిఫ్ట్ సిటీ హోదా కల్పించాలని కోరుతున్న పారిశ్రామికవేత్తలు

విశాఖపట్నం, డిసెంబర్, 04, ప్రభాతవార్త

ఒకప్పుడు ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించాలంటే వెనకడుగు వేసిన పారిశ్రామిక దిగ్గజాలే, ఇప్పుడు ఉత్తరాంధ్రలో పెట్టుబడులు పెట్టడానికి పోటీ పడుతున్నారు. కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు మొగ్గు చూపారంటే ఉత్తరాంధ్ర దశ ఏ విధంగా తిరగబోతోంది అన్నది అర్థం చేసుకోవచ్చు. శ్రీకాకుళం జిల్లా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్

మిగిలింది 6లో..



## ధాన్యం కొనుగోలుపై మంత్రితో రైతులు

మధ్యకు 'బోడపాటి'



నక్కపల్లి, డిసెంబర్, 04, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం లో బుధవారం పర్యటించారు. మంత్రి మనోహర్ పర్యటన సందర్భంగా రైతులతో చర్చించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు ఉన్నారు. మంత్రి మనోహర్ తో పాటు రైతులతో బోడపాటి శివ దత్తు ధాన్యం కొనుగోలు పై వారి అభిప్రాయాలు మంత్రి ఆదేశాల మేరకు కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాడపాటి శివ దత్త మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని, కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులు ఖాతాలో డబ్బులు జమ అయ్యేటట్లు చర్యలు తీసుకుంటుందని, ఈ విషయాన్ని మంత్రి మనోహర్ నేరుగా రైతులకు తెలియజేయడం జరిగిందని చెప్పారు.

## నగరంలో మరో దారుణం..

అంగన్వాడీ టీచర్‌పై పెట్రోల్ దాడి..

43వ వార్డులో చోటు చేసుకున్న ఘటన

మహిళపై మరో మహిళ పెట్రోల్ దాడి చేసినట్లు సమాచారం..?

అంగన్వాడి టీచర్ గా పని చేస్తున్న బాధిత మహిళ

పరారైన నిందితురాలు..?

కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్న పోలీసులు



6 లో

## శాసనమండలి ఎన్నికలకు అంతా సిద్ధం

12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ



రంపచోడవరం డిసెంబర్, 04, ప్రభాతవార్త

ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎక్కడికి అక్కడ పూర్తి ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం సబ్ కలెక్టర్, శాసనమండలి ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె ఆర్. కల్పశ్రీ పేర్కొన్నారు. ఈసందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్.కల్ప శ్రీ మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్, చింతూరు డివిజన్లో మొత్తం 12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. యాటపాక మండలంలో తాసిల్దార్ కార్యాలయ పోలింగ్ స్టేషన్లో పురుషులు 6 మంది మహిళలు 4 మొత్తం 10 మంది ఉపాధ్యాయ ఓటర్ల కలరని ఆమె అన్నారు. కూనవరం మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 20 మంది పురుషులు, 21 మంది మహిళలు మొత్తం 41 మంది ఉపాధ్యాయ ఓటరు కలరని, చింతూరు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 21 మంది పురుషులు, 16 మంది మహిళలు మొత్తం 37 మంది ఓటర్లు కలరని, వి ఆర్ పురం మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 10 పురుషులు, 13 మంది మహిళలు మొత్తం 23 మంది ఓటర్లు కలరని, మారేడుమిల్లి మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 20 మంది పురుషులు, 17 మంది మహిళలు మొత్తం 37 మంది ఓటర్లు కలరని, వై.రామవరం మండలంలోని మండల పరిషత్ ఎలిమెంటరీ స్కూల్లో 23 మంది పురుషులు, 11 మంది మహిళలు మొత్తం 34 మంది ఓటర్లు కలరని అదేవిధంగా వై.రాంబరం మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఈస్ట్ రూమ్లో పురుషులు 1, మహిళల 2 మొత్తం 3 (ముగ్గురు) ఓటర్లు కలరని, అడ్డతీగల మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 61 మంది పురుషులు, 37 మంది మహిళలు మొత్తం 98 మంది ఓటర్లు కలరని, రాజవొమ్మంగి మండలంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 75 మంది

- తరువాయి 6లో..



10న అరకులో డిప్యూటీ సీఎం

## పవన్ కళ్యాణ్ పర్యటన

మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

6న పాడేరుకు మంత్రి నాదెండ్ల

6 లో

## అగ్రస్థానంగా విశాఖ అభివృద్ధి

- భవిష్యత్తు విశాఖపట్నం....
- అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు...

అగనంపూడి, డిసెంబర్, 04, ప్రభాతవార్త

విశాఖపట్నంకి భవిష్యత్తు ఉంది అన్ని రంగాల్లో కూడా ముందు ఉంటది. అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.బుధవారం అగనంపూడి వీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారని, విశాఖపట్నం సుందరగా చేయడానికి మెట్రో తీసుకు వస్తున్నారని ఆయన తెలిపారు. గాజువాక నియోజవర్గం రూరల్ ప్రాంతంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా షాపింగ్ మాల్ థియేటర్లో నిర్మించడం శుభపరణమని ఆయన అన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఇలాంటి షాపింగ్ మాల్ నిర్మించడం శుభపరణమని రానున్న రోజుల్లో అగనంపూడి అభివృద్ధి చెందడం సంతోష్కరమైన విషయం అని ఇంకా అభివృద్ధి చెందాలని కోరుకున్న ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే,శిరీష, వీఎంఆర్ అధినేత వెంకన్న చౌదరి, ఎమ్మెల్సీ చిరంజీవి, కార్పొరేటర్లు, ఎల్లపు వరలక్ష్మి, రౌతు శ్రీనివాసరావు,గంధం శ్రీనివాసరావు, బొండా జగను, స్థానిక నాయకులు, సత్యారావు, దసంద్ర, సత్యనారాయణ, అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు, పాల్గొన్నారు






## శ్రీకాంత్ నగర్‌లో అర్ధరాత్రి లారీ దగ్ధం

మిగతా 6లో

## పెందుర్తిలో భారీ దోపిడీ..!

వృద్ధిరాలు పై పంజా విసిరిన రోబరీ గ్యాంగ్

సినిమా తరహాలో రోబరీ గ్యాంగ్ అర్ధరాత్రి హల్చల్!

భారీగా నగలు, నగదు దోచుకున్నారు

రెక్కీలు నిర్వహించి మరీ నేరాలు చేస్తున్నారు

క్రైం పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు!



విశేషాలు 6లో..

# యాక్సిస్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్గా సీతం కళాశాల విద్యార్థిని ఎంపిక

**మాధవధార, డిసెంబర్, 04, ప్రభాతవార్త**



స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.ఇ.ఇ విభాగంలో గత సంవత్సరం విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకున్న అరసాడ ప్రీతికి యాక్సిస్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ హోదాలో బ్రాంచ్ రిలేషన్షిప్ ఆఫీసర్ గా ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదివి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని,భవిష్యత్తులో మరెన్నో ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బొత్స సత్యనారాయణ మరియు కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో ఇ.ఇ.ఇ విభాగాధిపతి డాక్టర్ వై.నరేంద్ర కుమార్,ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయంలో బాలల సంక్షేమ కార్యక్రమాలు ఆరంభం హర్షణీయం

**జగదాంబ, డిసెంబర్, 04, ప్రభాతవార్త**




శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వార్షిక మార్గశిర మాసోత్సవాలను పురస్కరించుకుని బాలల హక్కులతో ముడిపడి ఉన్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభిస్తుండడం హర్షనీయమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. ఇటీవల ఈ ఉత్సవాల నిర్వహణపై దేవస్థానం అధికారులతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జరిపిన సమీక్షలో సూచించిన,ప్రతిపాదించిన వివిధ బాలల సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటులో భాగంగా దేవస్థానం అధికారులు బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆరు తల్లిపాలు ఇచ్చే ప్రత్యేక కేంద్రాలు,క్యూ లైన్లలో ఉండే పిల్లలకు వేడి పాలు,బిస్కెట్లు పంపిణీ కేంద్రాలను ప్రారంభించారు,ఈ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరం పిల్లలు,బాలింతలు, గర్భిణీలు,దివ్యాంగ పిల్లల దర్శన సౌలభ్యార్థం ప్రత్యేకంగా ఎటువంటి చర్యలు చేపట్టారో కార్యనిర్వాహణాధికారి కె.శోభారాణి,సహాయ కార్యనిర్వాహణాధికారి తిరుమలేశ్వరరావు, ఈ.ఈ.రమణ, అసిస్టెంట్ ఇంజనీర్లు, సూర్యారావు, సూరిబాబు, పౌర సంబంధాల అధికారి ప్రసాద్ తదితరులతో కలిసి క్యూ లైన్లలో పరిశీలించారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ ఇటీవల దేవస్థానం అధికారులతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సమీక్షించిన అంశాలు,సూచనలు మేరకు అన్ని సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటులు చొరవ చూపాలన్నారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కె.శోభారాణి మాట్లాడుతూ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఆదేశాలు,ప్రభుత్వ సూచనలతో బాల హక్కులతో అనుసంధానమయ్యే ప్రతి సంక్షేమ అంశాన్ని ఈ ఉత్సవాల్లో అమలు చేసి మాసోత్సవాలు విజయవంతం చేస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

### ఘంటసాల విగ్రహ ప్రాంగణంలో

# ఓపెన్ ఆడిటోరియం నిర్మించాలి

**జగదాంబ, డిసెంబర్, 04, ప్రభాతవార్త**



అమర గాయకుడు ఘంటసాల విగ్రహ ప్రాంగణంలో ఫుడ్ కోర్ట్ నిర్మాణం చేపట్టడం విరమించుకోవాలని ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు ఆందోళన చేశారు. ఘంటసాల 102 వ జయంతి సందర్భంగా ఆర్కే బీచ్ రోడ్డు లో ఉన్న ఘంటసాల కాంస్య విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ గతంలో ఘంటసాల విగ్రహాన్ని తొలగించి ఫుడ్ కోర్ట్ నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు ఘంటసాల అభిమానులు ఆందోళన చేస్తున్నప్పుడు ఇప్పటి స్పీకర్ అయ్యన్న పాత్రుడి మద్దతుతో పనులు ఆగాయన్నారు. ఇక్కడ ఘంటసాల పార్క్, ఘంటసాల స్మారక ఓపెన్ ఆడిటోరియం నిర్మించి కళాకారులకు అంకితం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు మహ్మద్ గౌస్, సంస్థ గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, గాయకులు ఎన్. ప్రభాకర్, కె. రాజేంద్ర ప్రసాద్, బొమ్మిడి సత్యనారాయణ, మధుపాద రమణి, పోలమరశెట్టి అప్పారావు తదితరులు పాల్గొని ఘంటసాల విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటించారు.

# మధురంగా అపరాధ ప్రాయశ్చిత్త సంకీర్తన

**జగదాంబ, డిసెంబర్, 04, ప్రభాతవాం**

మధురంగా అపరాధ ప్రాయశ్చిత్త సంకీర్తన . హెచ్ బి కాలనీ త్రిమూర్తిక వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శ్రీ శారద అన్నమయ్య సంగీత విద్యాలయం వ్యవస్థాపకులు పారుపల్లి సత్యనారాయణ గారి సారధ్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నివేదించే లడ్డులో కల్తీ జరిగిన కారణంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని మన్నించమని వేడుకుంటూ అపరాధ ప్రాయశ్చిత్త సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని సాహితీవేత్త పారుపల్లి శ్రీరామచంద్రమూర్తి , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్లు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . ఈ సందర్భంగా పారుపల్లి శ్రీరామచంద్రమూర్తి భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ వెంకటేశ్వర స్వామివారిని భక్తితో స్మరించాలి తప్ప వెకిలి చేష్టలు చేయకూడదన్నారు . భక్తితో స్మరిస్తే సకల సంపదలు కలుగుతాయని స్వామి వారితో పెట్టుకుంటే పుట్టగతులు కూడా ఉండవని అన్నారు . భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టి ప్రత్యేక జీవో తీసుకురావాలన్నారు . అనంతరం పారుపల్లి సత్యనారాయణ వారి బృందం మధురంగా ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు , ప్రసాదంపై పలు భక్తి గీతాలు విచ్చేసిన భక్తులందరినీ ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ వి ఎన్ శెట్టి , చాగంటి సోమ సుందర్ , ఆలయ కమిటీ సభ్యులు సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# ఈనెల 6 నుంచి రెవెన్యూ గ్రామ సదస్సులు

**ఆనందపురం, డిసెంబర్, 04, ప్రభాతవార్త**



రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కారం కోసం ప్రజల నుంచి వినతుల స్వీకరించేందుకు ఈ నెల 6 నుంచి రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహించనున్నామని తహసీల్దార్ శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ సదస్సులలో అన్ని రకాల భూ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తారు. తహసీల్దార్ లేదా ఆ స్థాయి అధికారులు సదస్సులలో పాల్గొంటారు. రెవెన్యూ గ్రామ సదస్సులలో ఇచ్చే వినతులు, ఫిర్యాదులపై 45 రోజుల్లో పరిష్కారాలను చూపిస్తారు. అలాగే సర్వే రాళ్లపై గతంలో ఏర్పాటు చేసిన మాజీ సీఎం జగన్ బొమ్మలను చెరిపి వేయడానికి చర్యలు తీసుకుంటారు. ఈనెల 6 న గొట్టిపల్లి, 7 న కుసులవాడ, 9 న గిడిజాల 10 న ఆనందపురం, 11 న రామవరం, 12 న దబ్బంద, 13 న కనమాం, గొరింట 16 న ఎన్ జి ఆర్ పురం- 2, 17 న ఎన్ జి ఆర్ పురం-2, 18 న భీమన్నదొరపాలెం, 19 న కోలవానిపాలెం, 20 న పాలవలస, 21 న పందలపాక, బాకురుపాలెం రెవెన్యూ గ్రామాలలో సదస్సులు ఉంటాయి. అలాగే 23 న గుడిలోవ 27 న తర్లువాడ, 28 న వెండ, 30 న జగన్నాధపురం, 31 న ముకుందపురం, వేమేడ జనవరి 2 న లొడగలవానిపాలెం, 3 న పెద్దిపాలెం, వెల్లంకి 4 న గండిగుండం, 6 న గంభీరం, 7 న తంగుడుబిల్లి, ముచ్చర్ల 8 న శొంఠ్యాం, బోని గ్రామాలలో రెవెన్యూ గ్రామ సదస్సులు ఉంటాయని అధికారులు తెలిపారు.

# జీవీఎంసీ కనికరించదు... పంచాయితీకి అవకాశం లేదు...!

## బోయపాలెంలో మురుగునీటి కాలువ నిర్మాణములో విచిత్ర పరిస్థితి - దుర్గంధంతో స్థానికులకు నరకయాతన



**ఆనందపురం, డిసెంబర్, 04, ప్రభాతవార్త**

రెండు పరిపాలన వ్యవస్థల మధ్య సమన్వయం కుదరక పోవడంతో ఏళ్ల తరబడి మురుగునీటి కాలువల నిర్మాణానికి నోచుకోని వైనమిది. జాతీయ రహదారికి కూత వేటు దూరంలో జీవీఎంసీ, పంచాయతీల సరిహద్దు ప్రాంతంలో నెలకొన్న విచిత్ర పరిస్థితి ఇది. దీంతో ఏళ్ల తరబడి మురుగు నీటి కాలువలు నిర్మాణానికి నోసుకోక పోవడంతో దుర్గంధం మధ్య ఈగలు, దోమలతో సావాసం చేస్తూ రోగాలు బారిన పడుతున్నారు. ఇది ఆనందపురం మండలంలోని గంభీరం పంచాయితీ బోయపాలెం గ్రామంలో నెలకొన్న విచిత్ర వైనం. గంభీరం పంచాయతీ జాతీయ రహదారికి అనుకొని జీవీఎంసీ పరిధికి సరిహద్దుగా ఉంది. కాగా జాతీయ రహదారి నుంచి గ్రామానికి పోయే సిమెంట్ రోడ్డుకు కుడివైపున బోయపాలెం పరిధిలోని నివాస గృహాలు ఉండగా ఎడమవైపు జీవీఎంసీ పరిధిలోని నివాస గృహాలు ఉన్నాయి. అలాగే ఎడమవైపే గ్రామ సచివాలయ భవనాల కూడా ఉన్నాయి. కాగా సిమెంట్ రోడ్డుకు ఎడమ వైపు గల నివాస గృహాల వాడుక నీరు ఎక్కడి కక్కడే నిల్వ ఉండి పోవడంతో మురుగునీటి కాలువలు నిర్మించాలని తలసిన పంచాయితీ పాలకవర్గం మట్టి తవ్వకాల పనులు ప్రారంభించింది. ఈలోగా జీవీఎంసీ అధికారులు అక్కడికి వచ్చి ఆ ప్రాంతం తమ పరిధిలో ఉందని కాలువలు నిర్మించడానికి వీలులేదని అడ్డగించారు. దీంతో ఎటు పాలు పోని పంచాయతీ పాలకవర్గం ఆ పనులను అర్థాంతరంగా నిలిపివేయవలసి వచ్చింది. దీంతో తవ్విన గోతులు మరింత పెద్దవయ్యాయి. వాడుక నీరు పోవడానికి ఎటువంటి మార్గం లేకపోవడంతో ఆ గోతులలోనే నీరు నిల్వ ఉండిపోతోంది. దీంతో నివాస ప్రాంతాల ముందు భాగం మురుకు కూపంగా మారి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో ఈగలు, దోమలు వృద్ధి చెంది అంటు రోగాలు ప్రభలుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. పందులు కూడా విచ్చలవిడిగా సంచరిస్తుండడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. జీవీఎంసీ పరిధిలోని ప్రాంతం అంటూ చెబుతున్న సిమెంట్ రోడ్డుకు ఎడమవైపున గల ప్రాంతంలోనే పంచాయితీ సచివాలయం, సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాలు కూడా ఉన్నాయి. కాగా ఆ కార్యాలయాల ముందు భాగంలో కూడా కాలువలు లేకపోవడంతో చెక్కలు వేసుకుని లోపలికి వెళ్తున్నారు. దీంతో పంచాయితీ కార్యాలయానికి కూడా కాలువ నిర్మించుకోలేని పరిస్థితి నెలకొంది. అలాగని జీవీఎంసీ అధికారు లైనా కాలువలు నిర్మాణానికి పూనుకోకపోవడం శోచనీయమని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రెండు పరిపాలన సంస్థలను సమన్వయం చేసి మురుగునీటి కాలువలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





# స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాంపై శిక్షణ కార్యక్రమం

**ఆనందపురం, డిసెంబర్, 04, ప్రభాతవార్త**



మండలంలోని వెల్లంకిలో బుధవారం జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగమైన ఈ కార్యక్రమంలో విశాఖ కేంద్రీయ విద్యాలయం విద్యార్థిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం ఏడిఎ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భూసార పరిరక్షణ, భూసార పరీక్షల గురించి విద్యార్థుల పాత్రను వివరించారు. గతంలో ఇదే విద్యార్థులు మట్టి నమునాలు సేకరించారని. ఆ మట్టి నమూనాలను పరీక్ష చేసి పరీక్ష ఫలితాల వివరాలను విద్యార్థులే గ్రామ సభలో రైతులుకు అందించడం జరిగిందన్నారు. పంటల సాగులో ఎరువులు, పురుగు మందుల వాడకంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్రియ విద్యాలయం జీవ శాస్త్రం లెక్చరర్ డా.ఎర్రయ్య మాట్లాడుతూ పరీక్షల అనంతరం భూసార పరీక్షల కార్డులను అనుసరించి ఎరువులు ఏయే మోతాదుల్లో వాడాలో వివరించారు. స్థానిక ఎంపీటీసి సభ్యుడు పడాల అప్పలనాయుడు భూసార పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏడి ఎ హరికృష్ణ, టీచర్ కల్పన, రైతు సేవా కేంద్రం సహాయ వ్యవసాయాధికారి జి.రమేష్, రైతులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతికి న్యాయవాదులు తరలిరండి

**జగదాంబ, డిసెంబర్, 04, ప్రభాతవార్త**

డా : బి. ఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 6 న న్యాయవాది మిత్రులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సభ్యులు ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి , భారత దేశానికి డా. అంబేద్కర్ చేసిన సేవలు గుర్తు చేసుకుందామని న్యాయవాది పినిపే వెంకట రామకృష్ణ . ప్రపంచ దేశాలలో సింబల్ ఆఫ్ ది నాలెడ్జ్ గా కీర్తించబడతున్న , డా: అంబేద్కర్ జీవితం , బావి తరాలు చదివే పుస్తకం అవుతుందనే , నిజాన్ని నిర్భయంగా అందరికీ తెలియ చేద్దాం . భారత రాజ్యాంగాన్ని సక్రమముగా అమలు చేస్తే , మన దేశంలో ఉన్నా నిరుద్యోగం , పేదరికం , కులవివక్షత , వంటి సామాజిక అసమానతలు నిర్మూలించడం సాధ్యమే . డా : అంబేద్కర్ రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షులు గా నియమించడం , భారత రాజ్యాంగములో పొందు పరచిన ఆర్టికల్స్ , ప్రాథమిక హక్కులు మరియు అదేశ సూత్రాలు, నియమ నిబంధనలు , క్రింది స్థాయి బార్ అసోసియేషన్ లలో ఉన్నా న్యాయవాది మిత్రులు సంఘటితం కావాలలన్నారు. 2024 డిసెంబర్ 6 న డా. అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పిద్దాం . ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని న్యాయవాది మిత్రులకు తెలియచేసారు.

### తుంగ్లాం నుంచి భద్రాచలం పాదయాత్ర

# విశాఖ ప్రజలకు అంకితం

## జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి

**గాజువాక, డిసెంబర్, 04, ప్రభాతవార్త**



భద్రాద్రి రాముడు పై ఉన్న భక్తి, నారా చంద్రబాబు నాయుడు పై ఉన్న అభిమానంతో ఈ తుంగ్లాం నుంచి భద్రాచలం వరకు పాదయాత్ర చేపట్టానని దిగ్విజయంగా పూర్తి చేశానని ఇది విశాఖ ప్రజలకు అంకితం అని జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును ఖండిస్తూ జైల్ నుంచి విడుదల కావడంతో పాటు తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ కాకి గోవింద్ రెడ్డి భద్రాద్రి రాముని వేడుకుంటూ మొక్కుకున్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అత్యధిక మెజారిటీతో ఎన్నిక కావడంతో ఆ మొక్కను తీర్చుకునేందుకు పాదయాత్రను గోవిందరెడ్డి చేపట్టారు. గత నెల 26వ తేదీన తుంగలం రాఘవ స్వామి ఆలయం నుంచి ప్రారంభించిన పాదయాత్ర 12 రోజులపాటు సాగింది. 13వ రోజున భద్రాద్రి శ్రీరాముని దర్శించుకొని మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం తుంగలం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 378 కిలోమీటర్ల మేర 12 రోజులు పాటు సాగిన తన పాదయాత్రకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, కూటమి నేతలకు,భక్తులకు అయిన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు భద్రాద్రి పాదయాత్రలో పాల్గొన్న సంద్రానా ముత్యాల రాజు, నరసింగరావు, గోపిశెట్టి దేముడు తదితరులు పాల్గొన్నారు.

# బలివాడ కమాలాబాయికి ఘననివాళి

**గాజువాక, డిసెంబర్, 04, ప్రభాతవార్త**



శిష్టకరణ సంఘాలలోనే కాకుండా, రాజకీయాలలో, సామాజిక సేవలో కూడా చురుకైన పాత్ర పోసిస్తున్న బలివాడ సత్యారావుకు మాతృవియోగం చాలా బాధకరం అని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. సత్యారావు మాతృమూర్తి పెదకర్మ బుధవారం జగ్గు జంక్షన్ అమరావతి నగర్ వద్ద నున్న బలివాడ సత్యారావు ఇంట జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతోపాటుపలువురుప్రముఖులు, కళాభిమానులు,బంధు మిత్రులు పాల్గొని స్వర్గీయ కీ. శే. బలివాడ కమలాబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో ఉక్కుఇంటక్, వై ఎస్ ఆర్ సి పి నాయకులు మంత్రి రాజశేఖర్ ,కార్పొరేటర్ గంధ%శీ% శ్రీనివాసరావు,గాజువాక శిష్టకరణ సంఘం ప్రధాన కార్యదర్శి బాసంగి తిరుపతి రావు,కరకవలస గౌరిప్రసాద్, నాగుమంత్రి వెంకటేశ్వర రావు, కరకవలస ప్రసాద్ ,విజయలక్ష్మి మణిపాత్రుని సత్యనారాయణ ,సన్ మూర్తి , మంత్రి శ్యామ్ , బిజెపి నాయకులు ప్రసాద రావు, ( వెళ్ళంకి )..రాధ , బలివాడ బిందురాణి, పి వి టి రమణారావు,శేఖర్మంత్రి శ్రీనివాస్ ,మంత్రి జగదీశ్ చంద్రమహంతి గిరీష్ , డబ్బీరు వెంకటరావు, విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు గొడబ ప్రభాకర్ దాస్ , ప్రధాన కార్యదర్శి బలివాడ హరిబాబుగారు,బలివాడ జగదీశ్, బలివాడ బుచ్చిబాబు,ఆర్ వి ఎన్ శర్మ తెలుగుదేశం పార్టీ శిష్టకరణ నాయకులు అక్కుమహంతి రాజా , తిలక్ పట్నాయక్ ,ఎన్ ఎస్ వి ప్రసాద రావు, ఘాన్సీవరలక్ష్మి, బాసంగి తిరుపతి రావు,యువత,ఫౌండేషన్ నాయకులు తదితరులు హాజరై నివాళు లు అర్పించారు.

# ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల వృద్ధికి టాటా మోటార్స్ తోడ్పాటు

**విశాఖపట్నం, డిసెంబర్, 04, ప్రభాతవార్త**

పెద్ద ఎత్తున పెట్టుబడులు, ప్రాజెక్టులు కీలక పరిశ్రమలకు ఉత్పాదక శక్తి కేంద్రంగా మారడంతో ఆంధ్ర ప్రదేశ్ గణనీయమైన మౌలిక సదుపాయాల వృద్ధిని సాధిస్తోంది. ఈ వేగవంతమైన విస్తరణ నిర్మాణం, మైనింగ్, లాజిస్టిక్స్ కార్యకలాపాలలో పెరుగుదల ద్వారా గుర్తించబడింది. ఈ రంగాలు కార్గో, నిర్మాణ సామగ్రి మొదలైన వాటి తిరుగులేని మొబిలిటీకి మద్దతు ఇవ్వడానికి నమ్మకమైన హెవీ-డ్యూటీ ట్రక్కులను డిమాండ్ చేస్తాయి.

# టాటా మోటార్స్ పురోగతిలో భాగస్వామి

**విశాఖపట్నం, డిసెంబర్, 04, ప్రభాతవార్త**

భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారుగా టాటా మోటార్స్ రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పాటునందించ డంలో హెవీ-డ్యూటీ టిప్పర్లు, ట్రక్కులు, ట్రాక్టర్ల సమగ్ర శ్రేణితో విభిన్న మొబిలిటీ అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది. టాటా మోటార్స్ తన ఫ్లాగ్షిప్ ప్రైమా ప్లాట్ఫామ్లో విస్తృత శ్రేణి పరిష్కారాలను అందిస్తుంది. అధిక ఉత్పాదకత, ప్రీమియం, ఎర్గోనామిక్ క్యాబిన్ల కోసం నిర్మించబడింది. ఎక్కువ గంటలు కూడా అలసట లేకుండా డ్రైవింగ్ చేసేలా ఉత్తమ ఫీచర్లను అంది స్తుంది. ఇది సాటిలేని డ్రైవర్ సౌకర్యాన్ని అందించే ప్రీమియమ్ టఫ్ డిజైన్ తాత్వికతను కలిగి ఉంటుంది. అదే సమయంలో కఠినమైన భూభాగాల గుండా వెళ్లేందుకు పటిష్టంగా రూపొందించబడింది. సిగ్నా శ్రేణి వాహనాలు మన్నిక, తక్కువ మొత్తం యాజమాన్యం కోసం నిర్మించబడ్డాయి. టాటా మోటార్స్ విస్తృతమైన పరిశోధన, కస్టమర్ అవసరాలపై లోతైన అవగాహన, విభిన్న కస్టమర్ అవసరాలకు తగిన పరిష్కారాలను అందించడానికి కంపెనీకి వీలు కల్పిస్తుంది.

# ఎరువుల ఆవిష్కరణ పర్యావరణ అనుకూల సుస్థిర వ్యవసాయానికి సిఐఎల్, ఐఎఫ్ డీసీ భాగస్వామ్యం

**విశాఖపట్నం, డిసెంబర్, 04, ప్రభాతవార్త**

భారతదేశంలోని ప్రముఖ అగ్రి-ఇన్పుట్ కంపెనీలలో ఒకటైన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సిఐఎల్), యుఎస్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన లాభాపేక్షలేని సంస్థ అయిన ఇంటర్నేషనల్ ఫెర్టిలైజర్ డెవలప్మెంట్ సెంటర్ (ఐఎఫ్ డీసి )లు ఎరువుల అభివృద్ధిలో ఆవిష్కరణ మరియు స్థిరత్వాన్ని పెంపొందించడానికి వ్యూహాత్మక మాస్టర్ పరిశోధన ఒప్పందం పై సంతకం చేశాయి. పోషక సామర్థ్యాన్ని పెంపొందించడం, పంటల ఉత్పాదకతను మెరుగుపరచడం మరియు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం లక్ష్యంగా నూతన ఎరువులను పరిచయం చేయడం ద్వారా వ్యవసాయంలో క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించే దిశగా ఈ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. ఎరువుల పరిశోధన మరియు ఉత్పత్తి సాంకేతికతలలో ఐ ఎఫ్ డి సి యొక్క ప్రపంచ స్థాయి నైపుణ్యంతో సిఐఎల్ యొక్క విస్తృతమైన మార్కెట్ పరిధిని మరియు అధునాతన ఆర్ & డి సౌకర్యాలను ఈ ఒప్పందం కలిసి తీసుకువస్తుంది.

**భాగస్వామ్య పరంగా కీలకప్రాంతాలు**

విశాఖపట్నం, ఐఐటి బాంబే మరియు కోయంబత్తూరులో ఉన్న తమ మూడు అత్యాధునిక ఆర్ & డి కేంద్రాలలో నూతన మరియు సమర్థవంతమైన ఎరువుల అభివృద్ధిని కోరమాండల్ ఇంటర్నేషనల్ చురుకుగా కొనసాగిస్తోంది. ఈ ప్రయత్నాలు భారత మార్కెట్కు వినూత్న పరిష్కారాలను తీసుకురావడం, భూసారాన్ని పెంపొందించడంతో పాటు ఉత్పాదకతను మెరుగుపరిచే అధునాతన ఉత్పత్తులతో రైతులను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయని కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ శంకరసుబ్రమణియన్, ఐఎఫ్ డి సి ప్రెసిడెంట్ హెంక్ వాన్ డుయిజ్న్ తెలిపారు.

# డాక్టర్ ఖాన్ శాస్త్రీయ పరిశోధన కథనాలకు అరుదైన గౌరవం

**ఆరిలోవ, డిసెంబర్, 04, ప్రభాతవార్త**



ఆరిలోవ అపోలో హాస్పిటల్స్ ఆర్థోపెడిక్స్ హెచ్ ఓ డి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ సమర్పించిన నాలుగు శాస్త్రీయ పరిశోధన కథనాలకు అరుదైన గౌరవం దక్కింది. ఈ ఏడాది డిసెంబర్లో బెంగళూరులో జరిగే ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ వార్షిక సమావేశంలో ( ఐ ఓ ఏ సి ఓ ఎన్ ) ప్రదర్శన కోసం ఆమోదించబడిందని ఈ మేరకు ఐఓఏ సైంటిఫిక్ కమిటీ లేక పంపినట్లు డాక్టర్ ఖాన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆస్టియో అర్థరైటిస్ అండ్ రుమటాయిడ్, అర్థరైటీస్ లో మొత్తం మోకాలి మార్పిడి పోలికపై రాసిన కథనాలకు లో పోటీ డాక్టర్ కె.పి శ్రీ వాస్తవ మెడల్ అవార్డుకు అంగీకరించబడింది. శాస్త్రీయ కథనాలలో మా ప్రాంతంలో ఉపయోగించిన వివిధ రకాల మొత్తం మోకాలి మార్పిడి ఫలితాలు ఉన్నాయని ఫలితాలు అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చదగినవని, రోగులందరూ త్వరగా సాధారణ స్థాయికి చేరి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ అపోలో హాస్పిటల్స్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని డాక్టర్ ఖాన్ తెలిపారు.

# శ్రావ్యంగా ఘంటసాల గీతాలు




**జగదాంబ, డిసెంబర్, 04, ప్రభాతవార్త**

గాన గంధర్వుడు ఘంటసాల 102 జయంతి సందర్భంగా ఘంటసాల గాననిధి, ఎంవీఆర్ ఈవెంట్స్ సంయుక్తంగా బుధవారం సాయంత్రం ద్వారకా నగర్ విశాఖ పౌర గ్రంధాలయంలో ఓ నాన్నా నీ మనసే వెన్న శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. నూకల ప్రభాకర్, గంటి ఉష పాడిన టౌన్ పక్కకెళ్లొద్దురా, కె. రాజేంద్ర ప్రసాద్, శశిరాణి పాడిన దివి నుండి దిగివచ్చే, శ్రీనివాస్ పాడిన తిరుమల మందిర సుందరా, రామ్ నరసింహం, అమ్ము సత్యవతి పాడిన పగటి పూట చంద్రబింబం, ఎంవీఆర్ నాగేశ్వరరావు, ఉదయ భాష్కరి పాడిన వెన్నెలలోన వేడి ఏలనో, పెమ్మరామ్, ప్రభ పాడిన ఇంగ్లీష్ లోన మ్యారేజీ, వంటి గీతాలు ఆలపించి ప్రేక్షకుల్ని తన్మయత్వంలో ముంచెత్తారు. తొలుత ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు జ్యోతిని వెలిగించి మాట్లాడారు. కార్యక్రమానికి ఎం. రూపవాణి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



## కుక్కలు.. బాబోయ్ కుక్కలు..

ఎలమంచిలి, డిసెంబర్ 4, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో పట్టణములోని కుక్కల బెడద అధికముగా ఉన్నది. ఏ వీధిలో చూసిన పదుల సంఖ్యలో కుక్కలు హల్చల్ చేస్తున్నాయి. కుక్కలతో భయపడి పట్టణ ప్రజలు తమ పిల్లలను బయటికి పంపించాలంటే హడలెత్తిపోతున్నారు. పిల్లలపై కుక్కలు ఎప్పుడు దాడి చేస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. మునిసిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి కుక్కలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. చిన్నపిల్లలు బయటికి పంపించాలంటే తల్లిదండ్రులు భయపడవలసిన పరిస్థితి ఏర్పడింది. వీధి కుక్కలు ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తాయో తెలియని పరిస్థితి నెలకొన్నాయి. ఒక ప్రక్కన కుక్కలు మరో ప్రక్కన కోతులతో పట్టణం ప్రజలు బిక్కుబిక్కుమంటు జీవించవలసిన పరిస్థితి ఏర్పడింది. మరో పక్క పందులతో పట్టణమంతా జనసంచారం కంటే జంతు సంచరమే ఎక్కువగా ఉంది. ఏ వీధిలో చూసిన కుక్కలు, పందులు, కోతుల ఎక్కువగా ఉన్నాయి. మున్సిపాలిటీలోని కౌన్సిల్ సమావేశంలో వీటిపై చర్యలు తీసుకుంటామని చెబుతున్న ఇప్పుడు వచ్చి ఏ చర్యలు తీసుకోలేదు. మాటలకే పరిమితం అవుతున్న పాలకుల తీరుపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ప్రగడ, భీమరశెట్టి

అనకాపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త



రాష్ట్ర రోడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వర రావు, రాష్ట్ర గవర వెల్ఫేర్ డవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావులు బుధవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. నూతనంగా పదవులు చేపట్టిన వీరిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ భవాని భాస్కర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, దాడి మునిలి నాయుడు, మద్దాల దొరమ్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఘంటసాల జయంతి వేడుకలు



ఎలమంచిలి, డిసెంబర్ 4, ప్రభాతవార్త

అమరగాయకుడు ఘంటసాల వెంకటేశ్వర రావు 102వ జయంతి ఉత్సవాలు పట్టణ ములోని ఘంటసాల కళామందిర్‌లో, ఘంట సాల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, ఎంపీపీ బోదెపు గోవింద్ ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. పిల్లా రామా కుమారి మాట్లాడుతూ దేశంలోనే అత్యుత్తమ గాయకుడిగా ఘంటసాల వెలుగుందారని, ఆయన పాటలు ఎంతోమంది గాయని గాయకులుగా ప్రతిభ కనబరిచారని అన్నారు. ఎంపీపీ బోదేపు గోవింద్ మాట్లా డుతూ గంటసాల కళామందిర్ ప్రస్తుతం రేకుల షెడ్డులో నిర్వహిస్తున్నారని దీనిని కళామందిర్ గా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని త్వరలోనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలియ జేశారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు మాటలు పోటీలు నిర్వహించి మొదటి బహు మతి 5000, ద్వితీయ బహుమతి 3000, తృతీయ బహుమతి 2000, పాల్గొన్న ప్రతి గాయకుడికి కూడా కౌన్సిలేషన్ బహుమతులు ఇవ్వనున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు. అసోసియేషన్ సభ్యులు నాగేశ్వరరావు,రామారావు, కొండలరావు, సాంబశివరావు సభ్యులు గాయని గాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో వినాయకుని విగ్రహం ఏర్పాటు

ఎలమంచిలి, డిసెంబర్ 4, ప్రభాతవార్త



పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో బుధవారం తహశీల్దార్ వరహాలు ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వినాయక విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు

అనకాపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త



పట్టణములోని జి.వి.ఎమ్.సి.ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం అమరగాయకులు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిద్ధార్థ సోషల్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘంటసాల పాటలపోటీలు, విజేతలకు బహుమతి ప్రదానం జరిగాయి. ఆయన ఘంటసాలకి భారతరత్న పురస్కారమును ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందుగా ఘంటసాల చిత్రపటానికి జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ జి.రాధిక పూలమాల వేసి ఘన నివాళి లర్పించారు. అనంతరం కాలేజీ విద్యార్థులకు ఘంటసాల పాటల పోటీలలో గెలుపొందిన విజేతలకు రాధిక చేతుల మీదుగ ప్రశంసాపత్రంలు, ఘంటసాల చిత్రమెడల్స్, గిఫ్టలను విజేతలుగా నిలిచిన ఐదుగురుకు అందజేసారు. సంస్థ కార్యదర్శి వినకోట నీలేష్ గుప్తా, ఉపాధ్యక్షులు పట్నాల క్రిష్ణ మోహన్, సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వర రావు, కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు, నందేల అప్పారావు, ఉజ్జి సత్యనారాయణ, పిరాట్ల నరశింహమూర్తి కాలేజీ అధ్యాపకులు, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 80వ వార్డులో ఇంటింటికీ స్క్రీనింగ్ పరీక్షలు

అనకాపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త



శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో 80వ వార్డు 23వ సచివాలయం పరిధిలో ఉన్న పల్లపువీధి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బివిఎస్ జయ దీప్ వారి బృందంతో ఇంటింటికీ వెళ్లి వైద్య, ఆరోగ్య సిబ్బంది స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 80వ వార్డు అధ్యక్షులు బియస్ఎంకె.జోగి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారందరికీ ఆరోగ్య పరీక్షలు 80వ వార్డులో అసంక్రమిత వ్యాధుల మరణాలు తగ్గించడానికి కూటమి ప్రభుత్వం బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. బొడ్డేడ మురళి మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులకు చెక్ పెట్టడానికి ఒక వ్యక్తి ఎత్తు, బరువు, బీపీ, షుగర్ పరీక్షలు చేస్తున్నారని మహిళలో రొమ్ము, గొంతు, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ లక్షణాలు తెలియజేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. టిడిపి నాయకులు గోవాడ రాజు, బుద్ద మహాలక్ష్మి నాయుడు, ఏఎన్ఎం నాగజ్యోతి, ఆశా వర్కర్ రూన్సీ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై రైతులతో 'బోడపాటి'





నక్కపల్లి డిసెంబర్ 4, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో బుధవారం పర్యటించారు. మంత్రి మనోహర్ పర్యటన సందర్భంగా రైతులతో చర్చించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు ఉన్నారు. మంత్రి మనోహర్ తో పాటు రైతులతో బోడపాటి శివ దత్తు ధాన్యం కొనుగోలు పై వారి అభిప్రాయాలు మంత్రి ఆదేశాల మేరకు కూడా అడిగి తెలుసుకున్నారు.వాడపాటి శివ దత్త మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని, కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులు ఖాతాలో డబ్బులు జమ అయ్యేటట్లు చర్యలు తీసుకుంటుందని, ఈ విషయాన్ని మంత్రి మనోహర్ నేరుగా రైతులకు తెలియజేయడం జరిగిందని చెప్పారు.

## దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు పంపిణీ

నక్కపల్లి డిసెంబర్ 4, ప్రభాతవార్త



దివ్యాంగుల దినోత్సవాన్ని స్థానిక భవిత కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించి స్థానిక మండల విద్యాశాఖాధికారులు వేమగిరి నూకరాజు, కె.నరేష్‌ల చేతుల మీదుగా బహు మతులను అందజేశారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక సమా వేశంలో వేమగిరి నూకరాజు మాట్లాడుతూ చదువుకు అంగవైకల్యం అడ్డుకాదని, వివిధ రంగాలలో తమ ప్రతిభను వెలికితీసి సమాజంలో ఒక మహత్తరమైన శక్తిగా ఎదిగిన ఎందరో దివ్యాంగులను ఆదర్శంగా తీసు కోవాలని, ఆత్మస్థైర్యం, ఆత్మ విశ్వాసం ఉంటే దానిలోని రాణించగలమన్నారు. స్థానిక హెచ్.ఎమ్.రాణీ లలిత మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల పట్ల చిన్నచూపు చూడడం తగదని, వారు దైవస్వరూపులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనూష, గౌరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జీవితాన్ని జయించి జీవనం సాగిస్తున్న దివ్యాంగులు అందరికీ ఆదర్శప్రాయులు



పాయకరావుపేట డిసెంబర్ 4,ప్రభాతవార్త

జీవితాన్ని జయించి జీవనాన్ని సాగిస్తున్న దివ్యాం గులు అందరికీ ఆదర్శప్రాయులని జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు అన్నారు. అంతర్జాతీ య దివ్యాంగుల దినోత్సవాలలో భాగంగా పట్టణం లోని పాత హరిజనవాడలో గల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ దివ్యాంగులు సానుకూల దృక్పథం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిపోవాలని సూచించారు. మరో ముఖ్య అతిథి పట్టణ మాజీ అధ్యక్షులు మజ్జూరు నారాయణరావు మాట్లాడుతూ వైకల్యంతో ఎన్నో అవరోధాలు, కష్టాలను ఎదుర్కొంటూ మనందరికీ స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులను మనమంతా గౌరవించడంతోపాటు వారికి అన్ని విధాల చేయూతనివ్వాలని నారాయణరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు దివ్యాంగుల పరికరాల కొనుగోలు కోసం కొద్దిపాటి నగదును కోఆర్డినేటర్ విజయ్‌కు వితరణగా అందజేశారు. అలాగే శ్రీసత్య సాయి ట్రస్టు ద్వారా కాళ్ళ మాతినాయుడు,నానిల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఫిజియోథెర పిస్టలు సిహెచ్ అనూష,క్రాంతి కుమారిలు దివ్యాంగులకు ఫిజియోథెరపీని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ప్రతి మంగళవారం దివ్యాంగులకు నిర్వహించే ఫిజియోథెరపీ కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొని తగిన ట్రీట్మెంట్ పొందుతున్నట్లు తెలియజేశారు. టిడిపి యువ నాయకుడు గొల్లపల్లి నాగు,సీనియర్ నాయకులు పడాల కోటి,దాసరి రాజేష్, సిపిఐ నాయకులు అర్జున్, ఎంఈఓ 2 రమేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంత లక్ష్మి, ఉపాధ్యాయులు కురందాసు శ్రీను, దివ్యాంగులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

కసింకోట, డిసెంబర్ 4, ప్రభాతవార్త



జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు అనకాపల్లి డి.ఎస్.పి ఎం శ్రావణి అన్నారు. రోడ్డు రవాణా, రోడ్ల భవనాల శాఖ, నేషనల్ హైవే అథారిటీ అధికారుల తో కలిసి జాతీయ రహదారిపై ఉన్న జంక్షన్ లను పరిశీలించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే చోట ట్రాఫిక్ సూచనలు, స్టాఫ్ బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే జాతీయ రహదారిని అనుకొని ఉన్న ప్రధాన గ్రామాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. మండలంలోని నూతన గుంట పాలెం, నరసింగ బిల్లి, చింతలపాలెం, గొబ్బూరు, గొబ్బూరు పాలెం, తాళ్లపాలెం, పరవాడపాలెం, జమాదులు పాలెం, బయ్యవరం, కసింకోట జంక్షన్‌లను ఆమె పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలుపై పలు సూచనలు చేశారు. ఈమె వెంట కసింకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు, ఎంబీఐ ప్రకాష్, నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యాన్ ఢీ.. అయ్యప్ప భక్తుడు మృతి..!

నక్కపల్లి డిసెంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని దేవవరం పంచాయితీ వడ్డీ మెట్ట జాతీయ రహదారిపై వ్యాన్ ఢీకొట్టిన ప్రమాదంలో అయ్యప్ప భక్తుడు మృతి చెందాడు. నక్కపల్లి సిఐ కె కుమార్ స్వామి అందించిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి పీరుమల చంటి (75) తను పనిచేసిన కూలీ డబ్బులు కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో యజమాని వద్ద ఆదివారం ఉదయం తీసుకొని ఏపీ 39 హెచ్ ఎక్స్ 7980 (టీవీఎస్ ఎక్సెల్) బండిపై తన గ్రామానికి వస్తుండగా అదే మార్గంలో వెనుక నుండి వస్తున్న వ్యాను అదుపుతప్పి ఢీకొట్టిన ప్రమాదంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చంటి అక్కడికక్కడ మృతి చెందినట్లు కుమారుడు హరి ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారని తెలిపారు. కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ కుమారస్వామి తెలిపారు.

## నర్సింగ్ విద్యార్థులు రోగుల పట్ల సేవాభావం కలిగి ఉండాలి..

మాకవరపాలెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన నర్సింగ్ విద్యార్థులు రోగులు పట్ల ప్రేమతో అంకితభావంతో పనిచేయాలని బిషప్ కె.ఆర్ సింగ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని కొండల అగ్రహారం ఇమ్మానియేల్ నేతంజ హాలు నందు ఇమ్మానియేల్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ మొదటి స్నాతకోత్స వం ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సరం బీఎస్సీ నర్సింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ఎనిమిది మంది విద్యార్థులకు సెర్మినీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జర్మనీ అతిథులు మదర్ సుపీరియర్ క్రిస్టెన్ కిల్లిస్, హేలేనా షేరర్, బ్రిగెట్ హమన్, గౌరవ అతిథులుగా బిషప్ కె.ఆర్ సింగ్ డైరెక్టర్ బిషప్ కె.జీవన్ రాయ్ డాక్టర్ నలినీరాయ్ ఆధ్వర్యంలో నర్సింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డిగ్రీ పట్టాలు అందజేశారు. బిషప్ కేఆర్ సింగ్ మాట్లాడుతూ ఈ తరం నర్సింగ్ విద్యార్థులు "టెక్సుట్ "మెసేజ్‌తో కాకుండా 'టచ్'తో రోగులు బాధలు నయం చేయాలి అన్నారు. ఇమ్మాని యేల్ మినిస్ట్రీస్ అధినేత బిషప్ డా.కే జీవన్‌రాయ్ మాట్లాడుతూ ఇమ్మానియేల్ నర్సింగ్ కళాశాల నుంచి ఎనిమిది మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని పట్టాలు అందుకోవడం ఎంతో ఆనందం కలిగించింది అన్నారు. ఇమ్మానియేల్ నర్సింగ్ కళాశాల నుంచి మొదటి బ్యాచ్‌గా ఎనిమిది మంది పట్టాలు తీసుకో వడం పట్ల జీవన్ రాయ్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. నర్సింగ్ విద్యార్థులు రోగులను స్పర్శ ద్వారా వైద్య సేవలు అందించి రోగాలు నయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలేజ్ ఆఫ్ నర్సింగ్, స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు ఇతర అతిథులు ఇమ్మానియేల్ సంస్థ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసిన ఉద్యోగి ఎల్లప్పుడూ గుర్తింపు

మాకవరపాలెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగికి ఎల్లవేళలా గుర్తింపు ఉంటుం దని పిహెచ్‌సి వైద్యులు డాక్టర్, శ్రీవిద్య డాక్టర్ సీతాలక్ష్మి అన్నారు. ఈ మేరకు బుధవారం స్థాని క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిహెచ్‌ఓ(కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్)గా పని చేస్తూ ఇటీవల పదవీ విరమణ చేసిన అనురాధ దంపతులను మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిహెచ్‌ఓగా తన విధులను అంకితభావంతో పనిచేసిన అనురాధ మిగిలిన శేషజీవి తం ఆరోగ్యంగా ఆనందంగా గడపాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. అనురాధ ఎటువంటి వివాదాలకు తావులేని సిబ్బందితో నవ్వుతూ పలకరిస్తూ అవసరమైన పని చేయించేవారని ఆమెను కొని యాడారు. సన్మాన కార్యక్రమంలో భాగంగా మండలంలోని హెల్త్ క్లినిక్‌లకు చెందిన ఎంఎల్‌హెచ్‌పి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యుడిసి చినబాబు పిహెచ్‌ఎన్ సరస్వతి హెచ్,వి ఫ్లోరెన్స్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ల సహాయంతో చెక్



అనకాపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త

అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ట్రాఫిక్ నియం త్రణకు డ్రోన్లు ద్వారా ఇకపై చెక్ పెట్టనున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సిబ్బందికి డ్రోన్లు ఆపరేటింగ్ పై ప్రత్యేక శిక్షణ, మెళకువలపై తర్ఫీదు ఇచ్చినట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల నుండీ డ్రోన్లు ఆపరేటింగు కోసం సిబ్బంది కేటాయింపు జరిగిందని, జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో డ్రోన్లు ఎగురవేసేలా విస్తరింపు చేపట్టామని తెలిపారు. అసాంఘిక కార్యకలా పాల కట్టడి, నేరాల నియంత్రణకు, డ్రోన్లతో చెక్ పెట్టాలని ఆదేశించడం జరిగిందని అన్నారు. గంజాయి రవాణా జరుగు దారులను గుర్తించుటకు, తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను డ్రోన్ ద్వారా గుర్తించి తదుపరి ప్రణాళికను సిద్ధం చేయుటకు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించుటకు, పండగ బందోబస్తు, ఇతర బందోబస్తుల్లో ఎంతోగాను ఉపయోగపడ తాయని అన్నారు. ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం, పేకాట, గంజాయి సేవించడం, అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంట రిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, చోరీలకు పాల్ప డటం, చైన్ స్నాచింగ్ చేసి పరారవ్వడం ఇలా నేరాలకు పాల్పడేవారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చన్నారు. అసాంఘిక కార్యకలా పాలు, నేరాల విజువల్స్ డ్రోన్లలో సేవ్ అవుతాయన్నారు. టి.కళ్యాణి, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ

నక్కపల్లి డిసెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలో రాజయ్యపేట ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు హెచ్.ఎమ్. జి.నారాయణరావు స్టడీ మెటీరియల్ బుధవారం అందజేశారు. పదిలో మంచి మార్కులను సాధించ డానికి ఈ మెటీరియల్ ఉపయోగపడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## అనకాపల్లిలో చినజీయర్ స్వామికి ఘన స్వాగతం

అనకాపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త



పరమహంస పరి వ్రాజకులు, త్రిదండి చిన్న శ్రీ రామానుజ జీయర్ స్వామికి బుధవారం అనకాపల్లిలో ఘన స్వాగతం లభించింది. శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠాశతజయంతి ఉత్సవాలు భాగంగా దేవాల యం వెనుక ప్రాంగణంలో వికాస తరంగిణి అనకాపల్లి శాఖ, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సమన్వయంతో జీయర్ స్వామి సహకారంతో సామూహిక దంపతులచే శ్రీరామ పాదు కా పట్టాభిషేకము ఘనంగా జరిగింది. ముందుగా అనకాపల్లి పట్టణానికి వచ్చిన స్వామివారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. శారదా నది బ్రిడ్జి నుండి స్వామి వారు శోభాయాత్ర మెయిన్ రోడ్డు గుండా ఆలయానికి చేరుకుంది. శ్రీ వాసవీ మాతకు స్వామి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ప్రతిష్ట శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లింగ్ సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా

మాకవరపాలెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



గంజాయి అక్రమ రవాణా, సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు నర్సీపట్నం డిఎస్పి జి,ఆర్,ఆర్ మోహన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మాకవరపాలెం పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్‌డిపిఎస్ గంజాయి అక్రమ రవాణా సైబర్ నేరాలు పై ప్రత్యేక దృష్టి సారించినట్లు డిఎస్పి తెలిపారు. "సంకల్పం"కార్యక్రమం ద్వారా ప్రజలకు స్మార్ట్ ఫోన్ ద్వారా జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిపించడం జరుగుతుందన్నారు. మరి ముఖ్యంగా గృహిణి మహిళలు స్మార్ట్ ఫోన్ వాడకములో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఇంటి వద్ద ఉండే డబ్బు సంపాదించడం అనే అంశంపై రకరకాల ప్రలోభాలకు గురిచేస్తారన్నారు. మహిళలకు అవగాహన కలిగే విధంగా సంకల్పం కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళా పోలీసుల సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమం చేపట్టనున్నట్లు డీఎస్పీ మోహన్ తెలిపారు. స్మార్ట్ ఫోన్లు వాడే మహిళలు సైబర్ నేరాలకు మోసపోయే అవకాశం ఎక్కువగా ఉందని, మహిళలు పరిచయం లేని వ్యక్తులు చెప్పే విషయాలను, డబ్బు ఆశ చూపించే విధానము పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రికార్డులు పరిశీలించిన డి.ఎస్.పి పెండింగ్ కేసుల వివరాలు ఆరా తీశారు. కార్యక్రమంలో మాకవరపాలెం సబ్ ఇన్స్పెక్టర్ పి. దామోదర నాయుడు పాల్గొన్నారు.

## 40 లీటర్ల నాటు సారాతో ఒకని అరెస్టు

చోడవరం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



చోడవరం ఐటిఐ కాలనీలో 40 లీటర్ల నాటు సారాయితో జలగదుగల దుర్గని పట్టుకున్నట్టు చోడవరం ఎక్సైజ్ సీఐ కెవి పాపునాయుడు బుధవారం తెలిపారు. ఆమెను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం చోడవరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచగా మెజిస్ట్రేట్ ఆదేశాలు మేరకు సెంట్రల్ జైలుకు రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగిందన్నారు. ఎస్సై ఎం శేఖరం, కానిస్టేబుల్స్ రాధా, అప్పలనాయుడు, భీమ, రాము నాయుడుతో కలిసి ఐటిఐ కాలనీ పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ వ్యక్తిని నాటుసారాయితో పట్టుకున్నట్టు తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో బ్యూటీ థెరపీస్టు శిక్షణకు దరఖాస్తు చేసుకోండి..

చోడవరం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

చోడవరం డిగ్రీ కళాశాల స్కిల్ హబ్ నందు అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ శిక్షణకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాల వ్యవధి 2 నెలలు ఉంటాదని ఉచితంగానే శిక్షణ ఇవ్వడంతో పాటు సర్టిఫికేట్ ఉపాధి కల్పిస్తామన్నారు. అభ్యర్థులు ఈ నెల 8వ తేదీలోగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని స్కిల్ హబ్ స్పోకు వెన్నెల అప్పలనాయుడు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తెలియజేశారు .ఆసక్తి ఉన్న అభ్యర్థులు స్థానిక కళాశాల స్కిల్ హబ్ నందు సంప్రదించాలన్నారు. ఈనెల పదో తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నక్కపల్లి డిసెంబర్ 4, ప్రభాతవార్త



గత నెలలో నిర్వహించిన సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన, పోటీలలో చినదొడ్డిగల్లు హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారని హెచ్.ఎమ్. బి.కవిత తెలిపారు. విజేతలకు బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సమావేశంలో నక్కపల్లి సత్యసాయి సేవా సంస్థ నిర్వాహకులు కొత్త భగవాన్, కక్కిరాల సురేష్, నున్న విశ్వేశ్వరరావు, దొండపాటి కిరణ్ కుమార్ లు విచ్చేసి వారి చేతులమీదుగా ప్రశంసాపత్రములు,బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 100 కేజీల గంజాయి పట్టివేత


అనకాపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త




గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన కచ్చితమైన సమాచారం మేరకు అనకాపల్లి మండలం, వూడేరు జంక్షన్ వద్ద వుంది కేజీల గంజాయిని పెట్టుకున్నట్లు డీఎస్పీ శ్రావణి తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ వాహనాలు తనిఖీ చేస్తుండగా సుమారు మధ్యాహ్నం 14.30గం.లకు చోడవరం వైపు నుండి ఒక తెలుపు రంగు గల కారు అనకాపల్లి వైపుగా వస్తూ వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీస్ వారిని చూసి కొంత దూరంలో కారును ఆపివెనుకకు తిప్పి పారిపోవుటకు ప్రయత్నించారని అన్నారు. అనకాపల్లి రూరల్ తన సిబ్బందితో కారుని చుట్టుముట్టి ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకోగా ఒక వ్యక్తి తప్పించుకొని పారిపోయాడని తెలిపారు. సదరు కారును తనిఖీ చేయగా కారు వెనుక సీటులో 5 గోనెసంచుల మూటలు ఉన్నాయని, విప్పి చూడగా అందులో మొత్తం 50 పాకెట్స్, ఒక్కొక్క ప్యాకెట్ సుమారు 2 కేజీలు చొప్పున మొత్తం 100 కేజీల గంజాయి ఉందని తెలిపారు. పరారీ అయిన ముద్దాయి గతంలో గంజాయి కేసులో జైలుకి వెల్లిన పుడు ఏ 4 ముద్దాయి అయిన ఉల్లి కొండబాబుతో పరిచయం ఏర్పడిందని అప్పటి నుండి ఇరు వురు చెడు వ్యసనాలకు అలవాటు పడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపా రం చేయాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. ముద్దాయిలు ఒరిస్సా నుండి కొండబాబు ద్వారా గంజాయి ని ఏజెన్సీ ప్రాంతం జి.మాడుగుల మండలం ద్వారా తీసుకువస్తూ అనకాపల్లి వైజాగ్ హైవే ప్రాంతాల్లో బయట రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు అమ్ముతున్నారని అన్నారు. అనకాపల్లి రూరల్ ఎస్ఐ రవికుమార్ కేసు నమోదు చేయగా, అనకాపల్లి రూరల్ సిఐహెచ్అశోక్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

## దివ్యాంగుల పోటీలలో ఇమ్మానియేల్ విద్యార్థుల ప్రతిభ

మాకవరపాలెం డిసెంబర్ 4 ప్రభాతవార్త



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయిలో అనకాపల్లి రైతు భారతి గవరపాలెం లో జరిగిన పోటీలలో ఇమ్మానియేల్ విద్యార్థులు వివిధ పోటీలలో బహు మతులు సాధించారు. జిల్లా స్థాయి పోటీలలో ఇమ్మాని యేల్ స్కూల్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. చదరంగం పోటీలలో మొదటి స్థానం పి.హరి సత్య శ్రీచంద్ర క్యారమ్స్ పోటీల్లో రెండవ స్థానం ఆర్ సందిని ప్రియా సాధిం చారు. బాలుర రన్నింగ్ పోటీలలో బి శ్యామ్యుల్ మొదటి స్థానం కైవసం చేసుకోగా రెండవ రెండవ స్థానం స్వరూప్ సాధించాడు. బాలికల రన్నింగ్ పోటీలలో రెండవ స్థానంలో గ్రేష్మారాణి నిలిచారు. క్రీడాకారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ అనకాపల్లి ఆర్డీవో తదితరుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఇమాన్యుల్ స్కూల్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు వివిధ పోటీలలో రాణించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఇమాన్యుల్ మినిస్ట్రీస్ అధినేత బిషప్ జీవన్ రాయ్ డాక్టర్ నళిని రాయ్ ఇమ్మానియేల్ క్యాంపస్ నిర్వాహకులు ప్రిన్సిపల్ సుధాకర్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

## వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యంపై 9వ తేదీ నుంచి ఉచిత శిక్షణ

పాడేరు,డిసెంబర్4, ప్రభాతవార్త

స్థానిక పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల9వ తేదీ నుంచి ఎనిమిది(8) రోజులు పాటు జనరేట్ యువర్ బిజినెస్ (జీవైబి) స్టార్ట్ యువర్ బిజినెస్ (ఎస్వైబి) పై ఉచిత శిక్షణ నిర్వహించనున్నామని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డా.పి.రోహిణీ తెలిపారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా జరిపి ఈ శిక్షణకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేయాలని కోరారు. వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు, ఔత్సాహిక పారిశ్రామికవేతగా ఎదగడానికి కావలసినటువంటి మెళకువలు, వ్యాపారం చేసుకొనుటకు కావలసినటువంటి విధి విధానాలు అనే అంశంపై శిక్షణ, వ్యాపార అభివృద్ధిలో మార్కెటింగ్, కొనుగోలు, స్టాక్ నియంత్రణ, ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపార ప్రణాళిక, ఉత్పాదక అంశాలపై అవగాహన కల్పిస్తామని మరియు శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ ఇస్తామని తెలియజేశారు. ఇతర వివరాలకు కె.ఎస్.పవన్ కుమార్ స్కిల్ హబ్ కోఆర్డినేటర్ 6302636174 నంబర్‌ను సంప్రదించాలన్నారు. కనీస వయస్సు: 18 నుండి 45 సంవత్సరాల వయసు కలవారు. విద్యార్హత: 8వ తరగతి ఆపై చదివినవారు అర్హులు వేదిక: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, పాడేరు యువతి యువకులు ఏదైనా వ్యాపారం ప్రారంభించాలనే ఆసక్తి, ఆలోచన కలిగిన వారు అర్హులు అని తెలిపారు.

## ఉద్యావన పంటలు మంజూరుకు దరఖాస్తులు ఆహ్వానం

పాడేరు, డిశంబర్4,ప్రభాతవార్త

ఉద్యాన పంటల రైతులకు రాయితీ వివిధ ఉపకరణాలు మంజూరు చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా వ్యవసాయధికారి ఎ.రమేష్ కుమార్ రావు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పండ్ల తోటల అభివృద్ధి విస్తరణ ద్వారా హెక్టారు మామిడి పంటకు రూ.7980, జీడిమామిడి పంటకు 12 వేలు, హెక్టారుకు, డ్రాగన్ ఫ్రూట్ 30 వేలు, అవకాడ్ 18 వేలు హెక్టారుకు, స్ట్రాబెర్రీ 50 వేలు, హెక్టారుకు గరిష్ట రాయితీ ఉద్యానవనశాఖ ద్వారా మంజూరు చేస్తామన్నారు. పునరుద్ధరణ పతాకము ద్వారా హెక్టారుకు జీడిమామిడి 10 వేలు వరకు రాయితీ అందిస్తామని చెప్పారు. కూరగాయల విస్తరణ పథకము క్రింద హైబ్రిడ్ విత్తనము కొరకు 3వేలు,హైబ్రిడ్ కూరగాయల సాగు కొరకు 20 వేలు పర్మినెంట్ పందిరులు చేసుకొనుటకు హెక్టారుకు రూ.2,50,000 రాయితీ ఇస్తామన్నారు. రక్షిత సాగు పథకము ద్వారా పాలి హౌస్ ప్లాస్టిక్ మల్చింగ్ హెక్టారుకు16 వేలు రాయితీ ఇవ్వబడునన్నారు. కోత అనంతర యాజమాన్యాలు పథకాలు ద్వారా కలక్షన్ సెంటరు (సేకరణ కేంద్రాలు) 60/ 40/15' పరిమాణంతో రూ.11.25 లక్షలు గరిష్ట రాయితీ పొందవచ్చు. సోలార్ కోల్డ్ రూమ్‌కు రూ.9.515 లక్షలు గరిష్ట రాయితీ పొందవచ్చునని చెప్పారు. సమగ్ర నీటి యాజమాన్య పథకము క్రింద నీటి కూడలు కొరకు గరిష్టంగా రూ.15000 రాయితీ ఇస్తామన్నారు. మినీ ట్రాక్టరు కొరకు రూ.75000 రాయితీ, పవర్ టిల్లర్‌కు రూ.60వేలు గరిష్ట రాయితీపై మంజూరు చేస్తామన్నారు. తినే తట్టలకు రూ.800 రాయితీ మరియు హెవీ ఎక్స్ట్రాక్టర్ పరికరమునకు8 వేలు గరిష్ట సబ్సిడీ ఇస్తామన్నారు. పూర్తి వివరాలకు జిల్లా వ్యవసాయాధికరులతో సంప్రదించగలన్నారు.

## నెల్లిపాక ఉన్నత పాఠశాలను సందర్శించిన డి.ఇ.ఓ.

ఎటపాక, డిసెంబర్ 4, ప్రభాతవార్త



మండల పరిధిలోని నెల్లి పాక ఉన్నత పాఠశాలతో పాటు పలు పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి సియాచ్ బ్రహ్మజీ రావు బుదవారం సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణ శాతం కోసం పెట్టిన వందరోజుల యాక్షన్ ప్లాన్ గురించి విద్యార్థులతో చర్చించారు. పాఠశాల అసెంబ్లీ సమయంలో పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే పాఠశాల సమస్యలు నాబార్డు బిల్డింగ్ ప్రహరీ గోడ టాయిలెట్స్ నిర్మాణం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమయ పాలన పాటించడంలో నిర్లక్ష్యంగా ఉన్న ఉపాధ్యాయులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే నెల్లిపాక పాఠశాలలో కొందరు ఉపాధ్యాయులు కనీసం సి.యల్ లెటర్ లేకుండా సెలవు తీసుకున్న వారి కి షోకాజ్ నోటీసులు ఇచ్చారు

## 6న విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు,డిసెంబర్4,ప్రభాతవార్త

ఈనెల 6వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు సబ్ స్టేషన్ పరిధిలోని పలు మండలాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ వివిఎన్ ఎం అప్పారావు బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.33/11 కేవీ దుంబ్రిగుడ సబ్ స్టేషన్ మరమత్తులు నిమిత్తం దుంబ్రిగుడ మండలం లో అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉండును. 33/11కేవీ చింతపల్లి సబ్స్టేషన్లో 11 కేవీ తాజంగి ఫీడర్ పరిధిలో తాజంగి, లంబసింగి,జెర్రిలగెడ్డ, అంజలిశనివారం గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. 33/11 కేవీ జి.మాడుగుల సబ్‌స్టేషన్లో సొలభం ఫీడర్ పరిధిలో సొలభం, పెదలోచలి, వంతల, గడుతూరు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉండును. 33/11 కేవీ కిండంగి సబ్స్టేషన్లో 11కేవీ వంట్లమామిడి ఫీడర్ పరిధిలో వంట్లమామిడి, ఐనాడ, మినిములూరు, దేవాపురం గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉండును. 33/11 కేవీ అనంతగిరి సబ్స్టేషన్లో 11కేవీ టైడ ఫీడర్ పరిధిలో కొండిబ, పైనంపాడు, లొంగపర్తి, గుమ్మ,కివర్ల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడనుందన్నారు. కోయ్యూరు మండలం లో 11 కేవీ రాజన్నపాలెం ఫీడర్ పరిధిలో డౌనూరు, ధర్మవరం, మల్లవరం బచింత గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించ వలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు తెలియజేసారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వ పథకాలు..


పాడేరు,డిసెంబర్4, ప్రభాతవార్త



రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వ పథకాలు అందించి ప్రోత్సహిస్తామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పెదబయలు మండలం గలగండ పంచాయతీ సింసపల్లి గ్రామం వద్ద సుసాగు చిరుధాన్య చెల్లమ్మల చిరుధాన్యాలు సేకరణ కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ప్రతి గిరిజన గ్రామంలో ఏర్పాటు చేయాలని చెప్పారు. గిరిజన రైతుల అభివృద్ధికి రైతు ఉత్పత్తిదారుల సంఘాలు సహకారం అందిస్తాయని అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సహకారంతో రైతులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. జిల్లాలో కొత్తగా మరో 35 రైతు ఉత్పత్తిదారు సంఘాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కలెక్టరేట్ లో స్వచ్ఛంద సంస్థలతో జిల్లా లాభాపేక్ష లేని ఫోరం ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ ఫోరంలో 64 స్వచ్ఛంద సంస్థలు నమోదు చేసుకున్నాయని చెప్పారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్ నంద్ మాట్లాడుతూ జిల్లాలో చిరుధాన్యాల సాగు పెరగాలన్నారు. చిరుధాన్యాలను అధికంగా సాగు చేస్తే మాన వాళికి ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. చిరుధాన్యాలలో పోషక విలువలు అధికంగా ఉంటాయని చెప్పారు. చిరుధాన్యాలు సాగుచేస్తే అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. సుసాగు చిరుధాన్య చెల్లెళ్ల సంఘం చైర్‌పర్సన్ ఎం.విజయ మాట్లాడుతూ 250 మంది రైతులతో సంఘం ప్రారంభించమని ప్రస్తుతం 1130 మంది సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో జీవవైవిధ్య జాతరను నిర్వ హించి ప్రజలను చిరుధాన్యాల సాగుపై చైతన్యవంతం చేస్తున్నామని చెప్పారు. కెవికె ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కోళ్లను పంపిణీ చేశారు. జిల్లా ఉద్యానవన అధికారి ఏ.రమేష్ కుమార్ రావు, ప్రకృతి వ్యవసాయం డీపీఎం భాస్కరరావు, కాఫీ బోర్డు అధికారి సుదీప్, ఎంపీడీవో పూర్ణయ్య, తాహసిల్దార్ రంగారావు, ఎంఈఓ పుష్ప జోసెఫ్, కెవికె శాస్త్రవేత్త రాజ్ కుమార్ ఎంపీపీ వరహాలమ్మ, సర్పంచ్ లోహిత థాస్, సంస్థ సీఈవో టి.శాంతి, పిఆర్ఓ చైతన్య పాల్గొన్నారు.

## వెదురు ఉత్పత్తుల పూర్వవైభవానికి శ్రీకారం

చింతూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త



చింతూరు కేంద్రంగా వెదురు వస్తువుల తయారీకి అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తుంది. చింతూరు కేంద్రంగా యూనిట్ నెలకొల్పి, యంత్రాల సహాయంతో సులభంగా వెదురు వస్తువులు తయారు చేసేలా సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం జాతీయ వెదురు ఉత్పత్తుల డిజైన్ బృందం, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారితో కలిసి చింతూరులోని వారపు సంతలో అమ్మే అటవీ ఉత్పత్తులు, వెదురు వస్తువులను పరిశీలించారు. అక్కడ నుండి కూనవరం మండలంలో నీ టేకులొద్ది గ్రామంలో వెదురు బొంగులతో వివిధ రకాల వస్తువుల తయారీకి సంబంధించి సమావేశం నిర్వహించారు. త్వరలోనే గిరిజనులకు నాణ్యమైన వెదురు బొంగులతో తయారు అయే వివిధ వస్తువుల తయారీ శిక్షణ చింతూరు డివిజన్ పరిధిలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అన్ని రకాల యంత్రాలతో చింతూరు యూనిట్ స్థాపించి, కొండారెడ్లు, గిరిజనులకు శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. అందులో భాగంగా ప్రణాళిక రూపొందిస్తున్నారు. రాష్ట్ర విభజన కు ముందు భద్రాచలం ఐటీడీఏ ద్వారా టేకులది గ్రామంలో వెదురు వస్తువుల తయారీ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు, ఆ విధంగానే ప్రస్తుతం చింతూరు ఐటీడీఏ పరిధిలో ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ప్రభుత్వం స్థాయిలో ఆ విధంగా చేయగలిగితే, దేశవ్యాప్తంగా చింతూరు ఏజెన్సీలో లభించే వెదురు వస్తువులకు మరోసారి ప్రాముఖ్యత రానున్నది. అమరావతి బృందంతో పాటు,ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ పాల్గొన్నారు.

## నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్..

రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం ఎనిమిది గంటలు నుండి సాయంత్రం నాలుగు గంటల వరకూ రాజవొమ్మంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఓటింగు జరుగుతుందని రాజవొమ్మంగి తహసీల్దారు అల్లు సత్యనారాయణ తెలిపారు. మండలంలో గల 75 మంది పురుషులు, 46 మంది మహిళా ఓటర్లు కలిపి 121 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉందని తహసీల్దారు వెల్లడించారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దారు తెలియజేస్తున్నారు.

## యోగాసనాలు ఆచరించడం శారీరకంగా దృఢంగా ఉంటాం..

పాడేరు,డిసెంబర్4, ప్రభాతవార్త



యోగాసనాలు ఆచరించడం వలన మానసికంగా శారీరకంగా ధృడంగా ఉంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కెజిబి పాఠశాలలో యోగా గురు పతంజలి శ్రీనివాస్ నిర్వహించిన యోగా శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాదులను నివారిస్తుందని పేర్కొన్నారు. యోగా హుకుంపేట, పాడేరు, జి.మాడుగుల మండలల్లో యోగా శిక్షణ కార్యక్రమాలు ముందుగా నిర్వహిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో నిర్వహిస్తామన్నారు. యోగా ప్రాణయామం, జ్ఞాన ముద్ర, సూర్యముద్రా ఆసనాల ఆచరిస్తే ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఆచరించడం వలన ఒత్తిడి తగ్గుతుందన్నారు. యోగాసనాలు యోగా చేయడం వలన మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉంటామని అన్నారు. యోగా గురు ప్రణవ సంకల్ప యోగా సమితి వ్యస్థాపకలు, పతంజిలి శ్రీనివాస్ ముందుగా విద్యార్థులతో సూర్యనమస్కారాలు, పశ్చిమోత్తాసనం, సర్వాంగాసనం, హలాసనం, చక్రాసనాలను చేయించారు. ఆయన మాట్లాడుతూ వ్యాయామ విద్యార్థులు ధ్యాన యోగా శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. యోగాసనాలు అభ్యసన వలన సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. నీటి ధర్మం, ఆహార ధర్మాలు యోగాసనాలు విద్యార్థులకు నేర్పిస్తమాన్నరు. ఆసనాలు నేర్చుకున్న విద్యార్థులు చలాకీగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నీటి సమస్యను గుర్తించాలి..

రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త



మండలంలో గల 101 అంగన్వాడీ కేంద్రాలు పరిధిలో మరుగుదొడ్లు, నీటి సౌకర్యం లేని వాటిని గుర్తించి నివేదికను వెంటనే ఇవ్వాలని రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌కు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో వారాంతపు చేయాల్సిన పనులపై సమావేశాన్ని నిర్వహించారు. త్రాగునీటి పథకాల క్లోరినేషన్, శానిటేషన్, ప్రతీ శుక్రవారం నిర్వహించాల్సిన డ్రై డే, ఫ్రైడేపై చర్చించారు. మహిళా పోలీసులు పెళ్లి రిజిస్ట్రేషన్‌ల రికార్డులను నిర్వహించాలన్నారు. ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఆర్‌డబ్ల్యు.ఎస్.ఏ. ఇ.సీతారాం నాయక్, ఇన్ ఛార్జి ఇ.ఓ.పి.అర్. డి.కోటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసరావు, కిషోర్, వంశీ, శిరీష, బాలు రెడ్డి, నాగూర్ వల్లీ, రాంబాబు, శ్రీనివాస్, రాంబాబు, హేమశ్రీ, కృష్ణమూర్తి, సచివాలయ ఉద్యోగులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు రీషెడ్యూల్ రూ.56 కోట్లు లక్ష్యం పూర్తి చేయాలి

రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త



మండలంలో మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన రూ.56కోట్లు రుణ లక్ష్యం పూర్తి కావాలని యం.పి.డి.ఓ ఎల్.యాదగిరేశ్వరరావు వి.ఓ.ఏ.లకు సూచించారు. బుధవారం మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో మండల సమైఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన వి.ఓ.ఏ.లతో సమావేశం జరిగింది. ఎంపీడీఓ మాట్లా డుతూ మండలంలో 1,156 మహిళా సంఘాల్లో 681 సంఘాలు రుణ అర్హత ఉండగా, ఇప్పటివరకూ 242 సంఘాలకు రూ.15 కోట్లు రీషెడ్యూల్ రుణాలను ఇవ్వడం జరిగిందని ఎంపీ.డి.ఓ ఎల్.యాదగిరేశ్వరరావు అన్నారు. మిగతా ప్రణాళికా లక్ష్యం పూర్తి కావాలని వి.ఓ.ఏ లకు ఎంపీడీఓ సూచించారు. స్త్రీ నిధి, ఉన్నతి, వివిధ రుణాల వసూళ్ల రికవారీలు, హెచ్.డి, ఎఫ్.పి.ఓ కార్యక్రమాలపై ఏ. పి.యం.రామాంజనేయులు వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ. పి.యం రామాంజనేయులు, మండల సమైఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ, ఉపాధ్యక్షులు ఎల్లం మంగ, ట్రెజరర్ కోసూరి లక్ష్మి, సి.సిలు యం.సుధాకర్, సి.హెచ్.వి.వి.సత్యనారాయణ, కె.లక్ష్మీనారాయణ,వి.కళ్యాణ చక్రవర్తి, ఎల్.రామకృష్ణ, ఎల్.లింగమ్మ, సిబ్బంది రాజశేఖర్, విజయ్ రాజ్, వి.ఓఏలు పాల్గొన్నారు.

## చింతూరు సిపిఎం మండల కార్యదర్శిగా పల్లపు వెంకట్

చింతూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త




సిపిఎం మండల కార్యదర్శిగా పల్లపు వెంకట్‌ను ఎన్నుకున్నారు. మండల మహాసభలో చింతూరు మండల నూతన కార్యదర్శిగా పల్లపు వెంకట్‌ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వెంకట్ తో పాటుగా మరో నలుగురు కార్యదర్శివర్గ సభ్యులుగా సీసం సురేష్, మల్లం సుబ్బమ్మ, మోట్టుమ్ రాజయ్య, పోడియం లక్ష్మణ్ మహాసభ ఎన్నుకోవడం జరిగింది. మొత్తంగా 15 మందితో నూతన కమిటీని మహాసభ ఎన్నుకోవడం జరిగింది. విద్యార్థి దశలో విద్యార్థి ఉద్యమం నుండి చురుకుగా ఉన్న వెంకట్ ప్రస్తుతము కార్మిక వర్గ నాయకుడిగా జిల్లా స్థాయిలో పని చేస్తున్నారు. సిపిఎం పార్టీకి గతం నుండి ప్రాధాన్యత కలిగినటువంటి మండలం చింతూరు మండలం. అనేక మంది అమరవీరులను కోల్పోయి ఇప్పటికీ మండలంలో ఒక మంచి స్థానం సిపిఎం పార్టీకే ఉంది. ఇటువంటి మండలానికి వెంకట్ ని మహాసభ కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా ఎర్రంశెట్టి శ్రీనివాస్, మొర్రం రంగమ్మ,సవలం కన్నయ్య,వేక రాజ్ కుమార్, మడకం చిన్నయ్య, మడకం రమేష్, చింతా రాంబాబు, పత్రా రమేష్, కారం నాగేష్ లను మహాసభ ఎన్నుకుంది.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం..


పాడేరు,డిసెంబర్4, ప్రభాతవార్త



రాష్ట్ర రాజధాని విజయవాడలో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రజలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను ప్రజలు ఇచ్చిన వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కష్టాలు కోరికలు నెరవేర్చడం టిడిపి ప్రభుత్వం భాద్యత అన్నారం ప్రజలు వివిధ సమస్యలపై వినతులు చేసి ఉన్నారానీ సంభందిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలోనే గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి ఆయా శాఖల దృష్టికి ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను పంపిస్తున్నామన్నారు.ఎప్పుడు ప్రజా సమస్యలపైనే తెలుగుదేశం పార్టీ దృష్టి పెడుతుందని అది ఒక్క విజన్ ఉన్న నాయకుడు సి ఏం చంద్రబాబుకే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కారానికి వేదికగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఉంటుందని ఏ సమస్య ఉన్న నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తో కలిసే అవకాశం ఉంటుందని టిడిపి అనేది ప్రజల పార్టీ అని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు మాజీ మంత్రి, రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే రాధాకృష్ణ రాష్ట్ర పర్యావరణ కార్పొరేషన్ చైర్మన్ పొలం రెడ్డి దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి జోలికి వెళ్తే భవిష్యత్తు నాశనమే..

ముంచంగిపుట్టు డిసెంబర్ 4 ప్రభాతవార్త



ముంచంగిపుట్ట మండలం పెద్దపేట గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి మాట్లాడుతూ గంజాయి జోలికి ఎవ్వరు వెళ్ళవద్దని ఎవరైనా గంజాయి సరఫరా చేస్తే సమాచారం ఇవ్వాలని గంజాయి వ్యాపారం చేస్తే భవిష్యత్ నాశనం అవుతుందని ఆయన అన్నారు.గంజాయి వ్యాపారం చేసిన వారు కుటుంబాలకు దూరంగా సెంట్రల్ జైల్లో ఉండే పరిస్థితి చూస్తున్నామని గంజాయి సాగు కన్నా పూర్వపు పంటలు పసుపు, పిప్పళ్ళు, రాజ్మా , సామలు, రాగులు ,కాఫీ ,మిర్యాలు వరి పంటలు సాగు చేసుకోవాలని గంజాయి వ్యాపారం ఎంతటి వారు చేసిన వారు నాశనం అవ్వక తప్పదన్నారు.వ్యవసాయ పంటలపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని యువత అనేకమంది గంజాయికి బానిస అవుతున్నారని అటువంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని దారెల సర్పంచ్ పాండురంగ స్వామి ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరీష్ తెలుగుదేశం పార్టీ నాయకులు లైకోన్ సవిత్యా గోపాల్ సత్తి వార్డు మెంబర్ రామకృష్ణ వైస్ సర్పంచ్ మధు సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కైప్ ఇంటర్వ్యూల్లో అరకు సీడాప్ స్కిల్ కాలేజ్ విద్యార్థులు ఎంపిక

అరకులోయ, డిసెంబర్ 4, ప్రభాతవార్త



ప్రముఖ 5 స్టార్ హోటల్స్ విశాఖపట్నం నోవోటల్, విజయవాడ నోవోటల్, రడ్డీసన్ బ్లు, ది పార్క్, సన్ రే పై వైసెరోయ్, శరవార్ ప్రీమియర్, అంబికా సి గ్రీన్లోలో జరిగిన ఇంటర్వ్యూలో అరకు సీడాప్ స్కిల్ కాలేజ్ విద్యార్థులు ఎంపికైనట్లు సెంటర్ ఇన్చార్జి రామరత్నం తెలిపారు. బుధవారం విలేకరితో మాట్లాడుతూ తమ విద్యార్థులు 5 స్టార్ హోటల్స్‌లో ఎంపిక అవడం చాలా సంతోషంగా వుంది అన్నారు. గిరిజన విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కలిపించటం కోసం అరకులో స్కిల్ కాలేజ్ పెట్టడం జరిగింది అన్నారు. ఇప్పటి వరకు 240 గిరిజన విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు.




## సాగిరివలస రోడ్డుకు మోక్షం లేదా?

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని సోవ్వ పంచాయతీ సాగిరివలస, కమలబంధ గ్రామల్లో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఆ ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుకు నిధులు ఉన్న అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతోనే రోడ్డు నిర్మాణంలో జాప్యం చేస్తున్నారని ఆ గ్రామాల గిరిజనులు ఆరోపిస్తున్నారు. వర్షా కాలంలో వాహనాలు నడిపేందుకు, గిరిజనులు అనారోగ్య అన్న పాలైతే 108, 104 అంబులెన్సులు వచ్చేందుకు అవకాశం లేదని తక్షణమే రోడ్డు సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

## కుటుంబ కలహాలతో పురుగులు మందు తాగి గృహిణి ఆత్మహత్య

ముంచంగిపుట్టు, డిసెంబర్ 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం బాబుసాల పంచాయితీ బల్లు గూడ గ్రామానికి చెందిన వంతాల.జీరో(33) అనే గృహిణి కుటుంబ కలహాల కారణంగా మనస్థాపానికి గురై మంగళవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక ఎస్పై జె రామకృష్ణ బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు మృతదేహాన్ని అప్పగించడం జరిగిందని మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఆయన తెలిపారు.

## 'రీ సర్వే'లో లోపాలను సరి చేయండి..!

కొయ్యూరు, డిసెంబరు 4 ప్రభాతవార్త



భూముల రీ సర్వే విధి విధానాల్లో, నియమ నిబంధన ల్లో, తీసుకునే ప్రామాణికాల్లో మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరం ఉందని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు. కొంతమంది రైతులు సాగు చేస్తున్న సాగుభూములకు సంబంధించి నేటికీ వారివద్ద సరైన ధ్రువపత్రాలు లేవు, తమ భూముల సరి హద్దులను కొంతమంది రైతులు నేటికీ పూర్తిగా చెప్పలేకపోవడం రీ సర్వేలో ఇబ్బందిగా పరిణమిం చింది. కొన్ని సాగు భూములకు సంబంధించి వెబ్ లాండ్‌లో స్పష్టంగా లేకపోవడంతో ఆ భూములు తమవంటే తమవంటూ రైతులు వాగ్వాదానికి దిగుతున్న సందర్భాలు చోటు చేసుకుంటున్నాయి. బుధ వారం మండలంలోని రాజేంద్రపాలెం దరి శనివారపు పాడు సాగు భూములకు రీ సర్వే నిర్వహించే సమయంలో ఇటువంటి సన్నివేశాలు కనిపించాయి. రైతులు సాగు చేసుకుంటున్న భూములను గుర్తించి వారికి కనీసం 1బీ మంజూరు చేసినట్లు అయితే రీ సర్వే చేసుకోవడం సులభతరం అవుతుందని రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఈ సమస్యను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## చురుగ్గా కొయ్యూరు- కాకరపాడు రోడ్డు మరమ్మతులు

కొయ్యూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని కాకరపాడు జంక్షన్ నుండి మండల కేంద్రమైన కొయ్యూరు వరకు ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తు పనులు చురుగ్గా సాగుతున్నాయి. కాకరపాడు నుండి కొయ్యూరు రోడ్డు బాగా శిధిలావస్థకు చేరుకోవడంతో మరమ్మత్తు పనుల నిమిత్తం రూ.12 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేయడంతో ఈ మరమ్మత్తు పనులకు మోక్షం లభించినట్టయింది. రోజుకు వందల సంఖ్యలో వాహనాలు తిరిగే ఈ రోడ్డును మరమ్మతు చేస్తుండడంతో వాహన చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


## పర్యావరణ పరిరక్షణలో రైతులు కీలక భూమిక పోషించాలి

వి.ఆర్.పురం,డిసెంబర్ 4, ప్రభాతవార్త



ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ లో రైతులు కీలక భూమిక పోషించాలని ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు రైతులకు పిలుపు నిచ్చారు. ప్రకృతి వ్యవసాయంపై అయిదు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన శిక్షణా తరగతులు బుధవారం స్దానిక ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు శిక్షణా తరగతుల్లో చింతూరు డివిజన్ పరిధిలోని 26. గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ చేస్తున్న రైతులు పాల్గొన్నారు. శిక్షణా తరగతుల్లో సంస్థ డైరెక్టర్ గాంధీబాబు పాల్గొని రైతులకు ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ ఇచ్చారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో రోజు, రోజుకు పెరుగుతున్న రసాయన ఎరువుల వాడకంతో ప్రకృతి, పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రసాయన ఎరువులతో పండిస్తున్న పంటలతో ప్రజలు అనేక రుగ్మతలకు గురవుతున్నారని అన్నారు. ధనార్జనే ధ్యేయంగ రైతులు పంటలు పండించటం ప్రకృతికే కాక, భావితరాల మానవ మనుగడకే ప్రమాదమని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా రైతులు రసాయన ఎరువులకు స్వస్తి చెప్పి, ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ, కమ్యూనిటి మేనేజ్ నేచర్ ఫార్మింగ్ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం ఇదే అని ఆయన అన్నారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## జన్ మన్ గృహాల నిర్మాణాలను వేగవంతం చెయ్యండి..



కొయ్యూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త

పీవిటిజి లబ్ధిదారులు పిఎం జన్ మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలను ఎంత వేగంగా నిర్మిస్తే.. అంతే వేగంతో పేమెంట్ అందిస్తామని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరక్టర్ పి.బాబు అన్నారు. మండలంలోని డౌనూరు పంచాయితీ శివారు రెల్లలపాలెంలో పివిటిజి లబ్దిదారులు నిర్మిస్తున్న ఇళ్ల ను బుదవారం పిడి బాబు, ఏ ఈ గోవింద్ సందర్శించి పరిశీలించారు. ఇక్కడ ఏడుగురు పివిటిజి లకు మంజూరైన 7 ఇళ్ల పనులను పరిశీలించిన పిడి బాబు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పిడి మాట్లాడుతూ– ప్రధాన మంత్రి అవాచ్ యోచనపథకంలో మంజూరైన ఇళ్ళు చరవేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఎలాంటి గ్రామాల్లో ఇళ్ల ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా మండల పరిదిలో మారుమూల నున్న దాదాపు అన్నీ గ్రామాలకు ప్రభుత్వం పక్క రోడ్లను మంజూరు చేసిందన్నారు. త్వరలోనే ఆయా శాఖల అధికార్లు తో వాటి పనులను ప్రారంభించనున్నట్టు పిడి తెలిపారు. ఈ ఇల్లు పరిశీలించిన వారిలో ఏ ఈ గోవింద్, డేటా ఎంట్రీ అధికారి దినేష్ , వర్క్ ఇన్స్పెక్టర్ కుమార్‌లు పాల్గొన్నారు.

### జన్ మన్ ఇళ్ల యూనిట్‌కు రూ.5 లక్షలు ఇవ్వండి

మండల పరిధిలో పివిటిజి గ్రామాల్లో మంజూరు చేసిన జన్ మన్ గృహాల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే రూ.2.39 లక్షలతో ఇళ్ళు నిర్మంచటం సాధ్యం కాదని ప్రభుత్వం పునరాలోచన చేసి కనీసం రూ.5 లక్షలు మంజూరు చేయాలని పిడి బాబును పలు గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టే పివిటిజి లబ్దిదారులు కోరారు. అత్యంత మారుమూల నున్న తమ గ్రామాల్లో ఇసుక, సిమెంట్, స్టీల్ తరలించాలన్న, మరియు ఇళ్ల నిర్మాణం చేసే లేబర్ రావాలన్న అనేక వ్యయ ప్రయాసలతో కూడిన పని అని వీటి నిర్మాణానికి అయ్యే ఖర్చు మూడింతలు అవుతుందని అన్నారు అధికార్లు పునరాలోచనతో కనీసం 5 లక్షలకు పెంచాలని పివిటిజి లబ్దిదారులు కోరారు.

## 19న ఛలో అమరావతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..



పాయకరావుపేట, డిసెంబర్ 4,ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా మాలమహానాడు దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 19న నిర్వహించ తలపెట్టిన ఛలో అమరావతి పోరాట కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ విజ్ఞప్తి చేశారు. జిల్లా మాలమహానాడు జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ వి.ఎల్ రాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీలా గోపి, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఎంపి రాజేష్ తదితర నేతలు ఇచ్చిన పిలుపుమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వర్గీకరణ జరిగితే ఏపీలో మెజార్టీ మాలలు భవిష్యత్తు నాశన మవుతుందన్నారు. క్రిమిలేయర్ వలన మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందన్నారు. వర్గీకరణ మీద సుప్రీం కోర్ట్ ఇచ్చిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారని అన్నారు. దీని వెనక ప్రధాని నరేంద్ర మోడీ. ఎన్ డిఏ పాలకుల హస్తం ఉన్నదని డిబిపి వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ స్వరూప్ ఆరోపించారు. ఈ తీర్పు పై దేశ వ్యాప్తంగా దళిత జాతి ఆందోళన చేస్తున్నందున భారత పార్లమెంట్‌లో చర్చ జరగాలని బీజేపీ కేంద్ర సర్కార్‌ను డిమాండ్ చేసారు.వర్గీకరణ క్రిమిలేయర్ అమలు కోసం రిటైర్డ్ ఐఏఎస్ రంజన్ అధికారితో నియమించిన ఏకసభ్య కమిషన్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. వర్గీకరణను అడ్డుకోకపోతే మాలలుతో పాటు దళిత జాతికి బానిసత్వం తప్పదన్న అభిప్రాయాన్ని దళిత బహుజన పార్టీ కృష్ణ స్వరూప్ వ్యక్తం చేశారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పారిశుద్ధ్య కార్మికురాలికి సర్పంచ్ ఉషశ్రీ ప్రసాద్ పరామర్శ

పాయకరావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త



బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి న్యూరో ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు గుడాల సత్యవతిని సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్ బుధవారం పరా మర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో సంబంధిత విభాగం వైద్య నిపుణులను కలిసి ప్రమాద బాధితురాలు సత్యవతి వైద్య సేవ గురించి అడిగి తెలుసుకునన్నారు. పరిశుద్ధ్య కార్మికురాలు సత్యవతికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

## జాతీయ హాకీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నక్కపల్లి డిసెంబర్ 4, ప్రభాతవార్త



నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కొల్నాటి నాగతరుణ్, మనబాల దిలీప్ కుమార్ జాతి స్థాయిలో జరిగే హాకీ పోటీలకు ఎంపికయ్యారు. నక్కపల్లిలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీలులో విజేతలుగా నిలిచి జాతీయ స్థాయికి ఆడే అవకాశం దక్కింది. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ కమిటీ చైర్మన్ అద్దూరి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కొల్నాటి రేవతి, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు రాణీ లలిత, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు టి.సుందరరావు, తెలుగు ఉపాధ్యాయుడు టి.వి.రమణ, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్.కె. బీబీలు అభినందించారు జాతీయ స్థాయిలో కూడా రాణించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకు రావాలని ఆకాంక్షించారు. తోట అప్పారావు ఉన్నారు.

## ఘంటసాల 102వ జయంతి

ఎలమంచిలి, డిసెంబర్4, ప్రభాతవార్త



ఎలమంచిలి పట్టణంలో ఘంటసాల 102వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎల మంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని, విజేతలకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, ఎంపీపీ బోదుపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు నానాజీ, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, ఘంటసాల కల్చర్ అసోసియేషన్ సభ్యులు, ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు.

## మెగా తల్లిదండ్రుల సమావేశానికి సమాయత్తమవుతున్న ఉపాధ్యాయులు..

నక్కపల్లి డిసెంబర్ 4, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు పాఠశాల అభివృద్ధి విషయం విద్యార్థులు చదువు విషయంలో భాగస్వామ్యం చేసేందుకు డిసెంబర్ 7వ తేదీన ఏర్పాటు చేసే మెగా తల్లిదండ్రుల విస్తృతస్థాయి సమావేశానికి మండలంలోని డీఈవో అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో ఉపవిద్య శాఖ అధికారి పి.అప్పారావు పర్యవేక్షణలో ఎంఈఓలు నరేష్, వేమగిరి నూకరాజులు పర్యవేక్షణలో జయ ప్రదం చేయాలని మండలంలోని ఎలిమెంటరీ, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు బుధవారం పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పాఠశాలల్లో ఆయా పాఠశాల కమిటీ చైర్మన్‌ల సారథ్యంలో ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాఠశాలలో ఈ మెగా తల్లిదండ్రుల సమావేశానికి సంబంధించి విస్తృతస్థాయిలో మండల స్థాయి అధికారులు పర్యటించి సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఈ మేరకు నక్కపల్లి బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సుందర్రావు కేజీబీవీ ప్రిన్సిపాల్ సలీమాలు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశం జయప్రదం చేసేందుకు ఇప్పటికే తల్లిదండ్రుల కమిటీతోపాటు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు నేరుగా ఉపాధ్యాయులు కలిసి సమాచారం ఆ సమావేశం ప్రాధాన్యతను తెలియజేయడం జరిగిందని చెప్పారు. ఈ తల్లిదండ్రుల సమావేశాన్ని జయప్రదం చేయాలని సుందర్రావు, సలీమాతో పాటు ప్రధానోపాధ్యాయులందరూ పిలుపునిచ్చారు.

## ఇంటర్మీడియట్ విద్య అర్హతతోనే అగ్నిపత్ స్కీం ద్వారా ఉద్యోగ అవకాశాలు



పాడేరు,డిసెంబర్4,ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాల, జి.మాడుగుల కేంద్రంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇండి యన్ ఎయిర్ ఫోర్సులో అగ్ని పద్ స్కీం క్రింద ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా 17 1/2 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల మధ్య వయసు ఉన్న యువతి యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు సార్జంట్, ఎస్ది జాట్, కార్పరల్ సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేవలం ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ చదివి ఉన్న గిరిజన యువతి యువకులు సద్వినియోగపరచుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. 10o2 విద్య పూర్తి చేసి ఉండాలి, సైన్స్ సబ్జెక్ట్, అదర్ దెన్ సైన్స్ సబ్జెక్టు వారు కూడా ఈ అవకా శాన్ని చదివినయగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు పాడేరు ప్రభుత్వ, ప్రైవేటు, ఏపీఆర్జేసీ,జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంగళ,బుధవారాల్లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు ఈ అవగాహన కార్యక్రమాన్ని వివిధ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి అవగాహన కల్పిస్తారు. కేవలం ఇంటర్మీడియట్ విద్యార్థులతోనే ఇండియన్ ఎయిర్ఫోర్స్‌లో ప్రవేశించే అవకాశాన్ని గిరిజన ప్రాంత యువతి యువకులకు ఉపయోగించుకొని దేశరక్షణ కొరకు పాటుపడుతూ ఉపాధి అవకాశాలు పొందే మంచి అవకాశాలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో నోడల్ అధికారి కే. సింహాచలం నాయుడు, జి మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గౌరీ ప్రసాద్, ఏపీ టీ డబ్ల్యూ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యండమూరి పారయ్య .ఈ కార్యక్రమం , వివిధ కళాశాలల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీ సమగ్ర అభివృద్ధి వ్యూహం ప్రకటించాలి




పాడేరు,డిసెంబర్4,ప్రభాతవార్త:

పాడేరు ఏజెన్సీలో హైడ్రో పవర్ ప్రాజెక్టులు నిర్మాణం కోసం అదా నీతో చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీని వాసరావు డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో 9 హైడ్రో ప్రాజెక్టులు నిర్మాణం కోసం దాదాపు 5 వేల ఎకరాలు అటవీ భూములను అక్రమంగా అదాని కట్టబట్టేందుకు ప్రభుత్వం ఒప్పందాలు చేసిందని అన్నారు. అల్లూరి జిల్లా సిపిఎం ప్రథమ మహాసభను పురస్కరించుకుని బుధవారం పాడేరు పాత బస్టాండ్ అంబేద్కర్ జంక్షన్ ఆవరణలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగంలోని షెడ్యూలు5, నిబంధనలకు విరుద్ధంగా పెసా చట్టాన్ని ఉల్లం ఘించి గ్రామసభలు నిర్వహించకుండా భూమిని అదానీకి కట్టబట్టేందుకు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసిందన్నారు ఇది చట్ట విరుద్ధమైనదని అన్నారు. గ్రీన్ విద్యుత్తు ఉత్పత్తి పేరుతో అల్లూరి జిల్లాతో సహా అనేక జిల్లాల్లో వేలాది ఎకరాలు పదానికి కట్టబెట్టేందుకు, అధిక ధరలు పెట్టి విద్యుత్ ఒప్పందాలను చేసుకున్నారని ఆయన ఆరోపించారు. విద్యుత్ నియంత్రణ మండలి స్వతంత్రంగా నిర్ణయం తీసుకో కుండా గుడ్డిగా వీటిని ఆమోదించిందని చెప్పారు దీని రీత్యా విద్యుత్తు ట్రూఅప్ చార్జీలు పేరుతో పెంచిన ధరలకు ఎలాంటి ప్రాతిపదిక లేదని, చార్జీలను పెంచి నియోగదారులను కొల్లగొట్టి ఆదానికి కట్టబెట్ట దానికే ఈ ఒప్పందాలన్నీ జరిగాయని ఆయన విమర్శించారు, నాడు స్మార్ట్ మీటర్లు ధ్వంసం చేయాలని చెప్పి నేడు పెట్టుకోమని చెప్పడం ఆదానీ కి దోచిపెట్టడానికేనని విమర్శించారు, మోడీ చెప్పడం వల్లే అదానీతో ఒప్పందాలన్నీ చేసామని మాజీ సీఎం జగన్ బహిరంగంగా చెబుతున్నారని అన్నారు ఈ ఒప్పందాలను కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకి దాచిపెట్టి అదాని అక్రమాలను కొమ్ము కాయడానికి రాష్ట్రంలోని కూటమి పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. అదా నీ కుంభకోణం బట్టబయలు అయిన నేపథ్యంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ ఒప్పందాలన్నీ రద్దు చేయాలన్నారు. పెంచిన ట్రూ అప్ చార్జీలు స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని అవినీతిపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి వ్యతిరేకంగా వామపక్షాలు ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్నాయని ప్రజలు దీనికి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### చంద్రబాబు హామీతో నిరుద్యోగుల నిరీక్షణ...

ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలతో తమకు బాబు అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు ఆశగా నిరీక్షిస్తున్నారని శ్రీనివాసరావు చెప్పారు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబు తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీకి నేటికీ అతిగతి లేదన్నారు. జీవో నెంబర్ 3 రద్దు పై ఆదివాసి నిరుద్యోగుల్లో నిస్పృహ అలుముకుందని, ఎన్నికల సభల్లో దీన్ని పునరుద్ధరిస్తామని బాబు ఇచ్చిన హామీలపై ఎటువంటి చర్యలు లేవని అన్నారు, మెగా డీఎస్సీ తో పాటు ఆదివాసి డీఎస్సీ కూడా నిర్వహించి గిరిజనులకు న్యాయం చేయకుంటే వారి ఆగ్రహం చవిచూడాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ ఎన్నికల హామీలు ఎప్పుడెప్పుడు అమలు చేస్తారో నని ప్రజలు ఎదురుచూస్తున్నారని దీనిపై షెడ్యూల్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని పి వి టి జి గిరిజనుల పథకాలను మోడీ ఊడగొట్టారని, డోలిమోతలతో ఆదివాసి మరణాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు పంచాయతీకొక ఫీడర్ అంబులెన్స్ పెట్టి ఈ పరిస్థితిని నిర్మూలించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి లేని వెనుకబడిన జిల్లాగా అట్టడుగున ఉన్న అల్లూరి జిల్లా సమగ్ర అభివృద్ధికి సిపిఎం ప్రథమ మహాసభలో భవిష్యత్ పోరాటాలపై ఒక ఉద్యమ ప్రణాళికను రూపొందించనున్నామని ఆయన వెల్లడించారు.

### ఆదివాసి వ్యతిరేకి బిజెపి ...

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.లోకనాథం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదివాసీలకు వ్యతిరేకని, 11 ఏళ్ల నుంచి ఆదివాసీలపై బిజెపి యుద్ధం చేస్తోందని రాజ్యాంగంలోని 5,6, ఆ షెడ్యూల్ కు భిన్నంగా మార్పులు చేస్తోందని విమర్శించారు. ఎన్నో అభివృద్ధి పథకాలను ఆదివాసీలకు దూరం చేసిందని జీవో నెంబర్ త్రీ రద్దుకు కారణం బిజెపి ప్రభుత్వమేనని మన్యం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు ఆదివాసీల వినాశనానికి కొనుక్కుంటే సిపిఎం ఊరుకోదని అన్నారు. ఆదివాసీలకు అండగా సిపిఎం పోరాడుతుందని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జిల్లాలోని ఆ పార్టీ నాయకులకు జిసిసి ఆర్టిసి చైర్మన్‌ల పదవులు ఇచ్చిందని గిరిజనులు పండించే కాఫీకి అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని అన్ని ఉత్పత్తులను జిసిసి ద్వారా కొనుగోలు చేసి వారికి మెయిల్ చేయాలని అలాగే చింతపల్లి అరకు ప్రాంతాల్లో ఆర్టీసీ డిపోలు ఏర్పాటు చేయించాలని అన్ని ప్రాంతాలకు బసౌకర్యాలు పెంపొందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఎం నాయకులు పాలిక లక్కు,ఎల్.సుందరరావు, వి.ఉమామహేశ్వరరావు,జయ,చిన్నయ్య పడాల్, వై.హైమావతి, తిరుమలరావు,అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు గిరిజనులు,సిపిఎం శ్రేణులు పాల్గొన్నారు.

## ఎన్సీపీ సీఐ నమోదును వేగవంతం చేయాలి



చింతపల్లి నవంబర్ 4, ప్రభాతవార్త

ప్రభుత్వం తలపెట్టిన హౌస్ హోల్డ్ సర్వేతో పాటు ఎన్సీపీ సీఐ నమోదును వేగవంతం చేయాలని చింతపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం అయ్యారు. జిల్లా కలెక్టర్ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సర్వే పూర్తి చేయడంలో అలసత్వం వహించరాదని ఆయన కార్యదర్శులు కోరారు.

## వారంలో యువకుడి కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు

అరకులోయ, డిసెంబర్ 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ మండలంలోని మాడగడ గ్రామానికి చెందిన దినేష్ కుమార్ (16) కిడ్నాప్ కేసును పోలీసులు వారం రోజు ల్లో ఛేదించారు. దీనికి సంబంధించి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పాడేరు డి.ఎస్.పి ప్రమోద్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 27న మాడగడ గ్రామానికి చెందిన దినేష్ కుమార్ కిడ్నాప్ కాగా, దీనిపై దినేష్ కుమార్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు 29న పోలీసులు కేసు నమోదు చేసారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కిడ్నాప్ కేసును అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి నేతృత్వంలో అరకు ఎస్ఐ గోపాలరావు, డుంబ్రిగుడ ఎస్ ఐ పాపి నాయుడు అన్ని కోణాల్లో సమగ్ర విచారణ జరిపారు. గుంటూరు జిల్లా, వినుకొండ గ్రామానికి చెందిన వృత్తి రీత్యా డ్రైవర్ అయిన షేక్ యాసిన్ మూడు నెలల క్రితం అరకు వచ్చి, దినేష్ కుమార్ అతని స్నేహితులైన ప్రకాష్ సుశీల్ కుమార్‌తో పరిచయం ఏర్పాటు చేస్తుకున్నాడు. కొద్దిరోజుల తర్వాత షేక్ యాసిన్ నవంబర్ 22 వ తేదీన గంజాయి కోసం తన స్నేహితుడైన సంతోష్ తో పాటు మరో వ్యక్తిని అరకు పంపించాడు. గంజాయి ని ఏర్పాటు చేయమని దినేష్ కుమార్ స్నేహితులైన ప్రకాష్, సుశీల్ కుమార్ కి కొంత నగదును, మరికొంత నగదును ఫోన్ పే చేశారు. అయితే ప్రకాష్, సుశీల్ కుమార్ లు డబ్బులు తీసుకుని గంజాయి ఇవ్వకుండా సంతోష్, షేక్ యాసిన్ నెంబర్లను బ్లాక్ లిస్టులో పెట్టారు. దీంతో సంతోష్ , షేక్ యాసీన్ కి ఫోన్ చేసి మనల్ని ప్రకాష్, సుశీల్ కుమార్ లు మోసం చేశారని చెప్పాడు. దీనికి యాసిన్ అక్కడి నుండి సంతోష్ ని వెనక్కి కి వచ్చేయమని చెప్పాడు. ఈ క్రమంలో నాలుగు రోజులు తర్వాత షేక్ యాసిన్, సంతోష్, ఇంకొక వ్యక్తి కలిసి మరలా అరకు వచ్చి ప్రకాష్, సుశీల్ కుమార్ ల కోసం గాలించారు. వాళ్లు కనిపించకపోవడంతో, వాళ్ల స్నేహితుడైన దినేష్ ను కిడ్నాప్ చేశారు. అనంతరం దినేష్ కుమార్ వాళ్ల తల్లిదండ్రులకు ఫోన్ చేసి గంజాయి ఇవ్వకుండా దినేష్ కుమార్ వాళ్ల స్నేహితులు తమను మోసం చేశారని, లక్ష రూపాయలు ఇస్తే మీ అబ్బాయిని అప్పగిస్తామని చెప్పారు. దీంతో దినేష్ కుమార్ తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై అరకు పోలీసులు కేసు నమోదు చేసి, వారం రోజుల్లో కేసును ఛేదించారు. కిడ్నాప్‌కు గురైన దినేష్ కుమార్‌ను సురక్షితంగా వాళ్ళ తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సంఘటనకు పాల్పడిన షేక్ యాసిన్, సంతోష్ లతోపాటు గంజాయి ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్న ప్రకాష్, సుశీల్ కుమార్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కాగా వారం రోజుల్లో యువకుడి కిడ్నాప్ కేసును ఛేదించిన అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి, అరకు, డుంబ్రిగుడ ఎస్ ఐలు గోపాలరావు, పాపినాయుడును డి.ఎస్.పి ప్రమోద్ అభినందించారు. గిరిజన యువత గంజాయికి దూరంగా ఉండాలని, ఇటువంటి విషయాల్లో తల దూర్చకూడదని పాడేరు డిఎస్పి తెలిపారు. గంజాయి విషయంలో ఎవరైనా ఏ విధంగా నైనా, ఇన్వాల్వ్ అయితే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో గంజాయి పై అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు డి.ఎస్.పి తెలియజేశారు.

## 60 ఏళ్ళు టేకు వనాలు సంరక్షణ నిర్లక్ష్యం వద్దు..



రాజవొమ్మంగి, నవంబరు 04, ప్రభాతవార్త

60 సం. పాటు కాపాడిన టేకు వనాలు సంరక్షణలో కొద్దిపాటి నిర్లక్ష్యం చేయవద్దని రాజవొమ్మంగి అటవీ సంరక్షణాధికారి జి.ఉషారాణి సిబ్బంది, బేస్ క్యాంప్ సిబ్బందికి సూచించారు. బుధవారం రాజవొమ్మంగి రేంజ్ వాతంగి సెక్షన్ లోదొడ్డి రిజర్వు అటవీ ప్రాంతంలో 1967..68సం., 1972..73సం, 1973..74 సం.1975..76 సం.లో నాటిన టేకు వనాలను 14 గంటలు పాటు తిరిగి పరిశీలించారు. లోదొడ్డి బేస్ క్యాంప్ ను కూడా చూసారు. విధి నిర్వహణలో ఏవిధమైన సమస్య వచ్చినా తనకు వెంటనే తెలుపాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉషారాణి, వాతంగి ఇన్ ఛార్జ్ సెక్షన్ ఆఫీసర్ బాలాజీ, బీట్ ఆఫీసర్లు కుంజం అప్పారావు, లోవప్రసాద్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు

## భవానీ మండల దీక్షలు ప్రారంభం..



రాజవొమ్మంగి, డిసెంబరు 4, ప్రభాతవార్త

జడ్డంగి దుర్గాదేవి ఆలయంలో బుధవారం భవానీ అర్ధ మండల దీక్షలకు 30మంది చేపట్టారు. డిసెంబరు 24 తేదీన విజయవాడ ఇంద్రకీలాద్రికి విరుముడితో యాత్రకు బయలుదేరి 25 తేదీన చండీయాగం, దర్శనం అనంతరం దీక్ష విరమణ జరుగుతుందని గురుభవాని అన్నారు. గురుభవాని దీక్షా నియమాలను వివరించారు. మానవ ప్రశాంత జీవనానికి దీక్షలు చాలా ఉపయోగకరమని సూరిబాబు అన్నారు. దీక్ష పూర్తి అయ్యే వరకూ రోజుకు రెండుసార్లు చన్నీటి స్నానం చేసి అమ్మవారికి పూజను చేయాలన్నారు. అసత్య మాడరాదని, మద్యం, మాంసం, ఉల్లి, మసాలాలు లేని ఒక పూట భోజనం, బ్రహ్మ చర్యం, చాపపై నిద్ర చేయాలని గురుభవాని సూరిబాబు వివరించారు. భవానీ నామస్మరణతో జడ్డంగి దుర్గాదేవి ఆలయం మారుమ్రోగింది. మండలంలో 150 మంది భవానీల దీక్షలను చేపట్టినట్లు గురుభవానీలు తోట సూరిబాబు, మాడెం కళ్యాణంలు తెలిపారు. ఈకార్యక్రమంలో గురుభవానీలు తోట సూరిబాబు, విజయలక్ష్మి దంపతులు, భవానీలు పాల్గొన్నారు.

## రాజ్మా రైతులకు బీమా సదుపాయం ద్వారా ఊరట




చింతపల్లి, డిసెంబరు 4, ప్రభాతవార్త

మండలంలోని రాజ్మా రైతులకు బీమా సదుపాయం ద్వారా ఊరట లభిస్తుందని చింతపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని అన్నవరం గన్నవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తుఫాను అనంతరం రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి రైతులకు వివరించారు. రాజ్మా పంటకు రైతులు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని చెప్పారు. దీని ద్వారా రైతులందరికీ లబ్ధి చేకూరనున్నదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గిరి రైతులు పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

విశాఖపట్నం పోర్టు అథారిటీ వారి ప్రస్తుతమున్న బెర్తు EQ-7 రూ.201 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో ప్రతిపాదించిన ఆధునీకరణ కొరకు ఆర్డరు ఫైల్ నెం. J-16011/11/91-IA.III తేది.02.12.2024 ననుసరించి MoEF&CC, న్యూఢిల్లీ EC/CRZ క్లియరెన్స్ ఇవ్వటమైనది. EC/CRZ క్లియరెన్స్ ఆర్డరు కాపీ https://parivesh.nic.in న్యూఢిల్లీ, భారత ప్రభుత్వం అధికారిక వెబ్‌సైట్ నందు లభిస్తుంది.

సం/- చీఫ్ ఇంజనీర్
విశాఖపట్నం పోర్ట్ అథారిటీ

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఆర్ఏసిపిసి-1, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

**చరాస్తుల తొలగింపు కొరకు ప్రకటన**

గౌరవనీయమైన చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, విశాఖపట్నం జిల్లా యొక్క కోర్టు ఉత్తర్వు CRL.M.P No. 0000014/2024 ప్రకారం శ్రీ యం.రాజేశ్వర రావు, తండ్రి: లేటు గురుమూర్తి, క్యునెం.407/డి, సెక్టార్-3, ఉక్కునగరం, విశాఖపట్నం జిల్లా-530032 మరియు శ్రీమతి యం.దుర్గ దేవి, భర్త : యం.రాజేశ్వర రావు, క్వార్టర్ నెం.407/డి, సెక్టార్-3, ఉక్కునగరం, విశాఖపట్నం జిల్లా-530032 వారికి చెందిన షెడ్యూల్ ఆస్తిని అడ్వకేట్ కమీషనర్ గారు ఆర్డర్ ప్రకారం షెడ్యూల్ ప్రాంగణంలో ఇన్వెంటరీ యొక్క సరైన పంచనామాతో తేది.21.12.2023న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. ఋణగ్రహీత భౌతికంగా స్వాధీనం చేసుకున్న రోజు నుండి 15 రోజులలోపు అన్నీ చరాస్తులను తీసివేయాలి. షెడ్యూల్ ఆస్తి చాలా కాలం క్రితం ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుందని మీకు తెలుసు మరియు మేము వీలైనంత త్వరగా ఆస్తిని విజయవంతమైన బిడ్డర్‌కు అప్పగించవలసి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు, మీరు వస్తువులను తొలగించలేదు. ఈ విషయంలో, ఈ రోజు నుండి 7 రోజులలోపు వస్తువులను తీసివేయమని మేము మీకు సలహా ఇస్తున్నాము, లేకుంటే ఆ వస్తువులు స్క్రాప్‌గా వేలంలో విక్రయించబడతాయి.

తేది: 04-12-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఆర్ఏసిపిసి-1, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

**చరాస్తుల తొలగింపు కొరకు ప్రకటన**

గౌరవనీయమైన చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, విశాఖపట్నం జిల్లా యొక్క కోర్టు ఉత్తర్వు CRL.M.P No. 00000115/2024 ప్రకారం 1. మరణించిన ఋణగ్రహీత యొక్క లీగల్ వారసులు: 1) శ్రీ దొడ్డిగర్ల జెఫీ, తండ్రి: డి.వెంకటరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోకెమిస్ట్రీ, హై-టెక్ మెడికల్ కాలేజీ & ఆసుపత్రి, హనుమాన వాటిక దగ్గర, రూర్కెలా, ఒడిషా-769004, 2) క్యూరి మధుర, తండ్రి: డి.వెంకటరావు, డి.నెం.50-19-9/2/11, ఫ్లాట్ నెం.203, రైల్ విహార్ అపార్ట్‌మెంట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013, 3) శ్రీమతి దొడ్డిగర్ల లక్ష్మీ ప్రసన్న (దొడ్డిగర్ల జాయ్ గారి లీగల్ వారసులు), అలియాస్ గంప లక్ష్మీ ప్రసన్న, భర్త: దొడ్డిగర్ల జాయ్, డి.నెం.50-19-9/2/11, ఫ్లాట్ నెం.203, రైల్ విహార్ అపార్ట్‌మెంట్, సీతమ్మధార, విశాఖటపట్నం-530013, 4) దొడ్డిగర్ల జోయల్ (దొడ్డిగర్ల జాయ్ గారి లీగల్ వారసులు) మైనర్ అయినందున ప్రాతినిధ్యం వహిస్తున్న సహజ సంరక్షకురాలు మరియు తల్లి శ్రీమతి దొడ్డిగర్ల లక్ష్మీప్రసన్న, తండ్రి: దొడ్డిగర్ల జాయ్, డి.నెం.50-19-9/2/11, ఫ్లాట్ నెం.203, రైల్ విహార్ అపార్ట్‌మెంట్, సీతమ్మధార, విశాఖటపట్నం-530013. వారికి చెందిన షెడ్యూల్డ్ ఆస్తిని అడ్వకేట్ కమీషనర్ గారు ఆర్డర్ ప్రకారం షెడ్యూల్ ప్రాంగణంలో ఇన్వెంటరీ యొక్క సరైన పంచనామాతో తేది.09.10.2024న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. ఋణగ్రహీత భౌతికంగా స్వాధీనం చేసుకున్న రోజు నుండి 15 రోజులలోపు అన్నీ చరాస్తులను తీసివేయాలి. షెడ్యూల్ ఆస్తి చాలా కాలం క్రితం ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుందని మీకు తెలుసు మరియు మేము వీలైనంత త్వరగా ఆస్తిని విజయవంతమైన బిడ్డర్‌కు అప్పగించవలసి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు, మీరు వస్తువులను తొలగించలేదు. ఈ విషయంలో, ఈ రోజు నుండి 7 రోజులలోపు వస్తువులను తీసివేయమని మేము మీకు సలహా ఇస్తున్నాము, లేకుంటే ఆ వస్తువులు స్క్రాప్‌గా వేలంలో విక్రయించబడతాయి.

తేది: 04-12-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : బొబ్బిలి డీఎస్పీ



**రామభద్రపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి డీఎస్పీ పి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు వినూత్న రీతిలో మోసాలు చేస్తుండటంతో దీనిపై ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్న ఓటిపిలు చెప్పండని కొంతమంది అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చిన రిసీవ్ చేసుకోవద్దని తెలిపారు. సంకల్ప కార్యక్రమం ద్వారా బొబ్బిలి సబ్ డివిజన్లో రోడ్డు ప్రమాదాలు నివారణ మత్తు పదార్థాల అక్రమ రవాణా వినియోగం మహిళలపై లైంగిక దాడులపై విస్తృతమైన అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో బొబ ఇబలిర ఊర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నారాయణరావు, ఎస్.ఐ వెలమల ప్రసాదరావు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**మక్కువ, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

ఈ నెల 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు మండలంలో రెవెన్యూ గ్రామాల్లో సదస్సు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ షేక్ ఇబ్రహీం తెలిపారు. బుధవారం వీఆర్‌వోలతో రెవెన్యూ సదస్సుకు సంబందించి ఇచ్చిన వివరాలతో సమావేశం నిర్వహించారు. సదస్సులో ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కృష్ణాపురం గ్రామానికి తారు రోడ్డు నిర్మించాలి



**శృంగవరపుకోట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

మండలంలోని కృష్ణాపురం గ్రామం నుంచి సీతంపేట వరకు తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతూ లక్కవరపుకోటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోళ్ళ లలితకుమారికి కృష్ణాపురం గ్రామస్తులు బుధవారం ఒక వినతి పత్రం అందజేశారు. గత పదేళ్ళుగా కృష్ణాపురం నుంచి సీతంపేట వరకు ఉన్న రెండు కిలోమీటర్లు రహదారి పూర్తిగా పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ఎటువంటి రాకపోకలకు నానా ఇబ్బందులు పడుతున్నామని వర్షాలు పడితే ఇంకా నరకాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏ పనులుకైనా ఈ రహదారి గుండా ఇటు ఎస్‌కోట గాని, అటు విజయనగరం తదితర ప్రాంతాలకు వెళ్ళాల్సిన ఉంటుందని మరి రహదారి పూర్తిగా అధ్వాన్నంగా తయారవ్వడంతో అవస్థలు పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంఓ మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి ఇందుకూరి శ్రీనురాజు, మండల టీడీపీ పార్టీ కార్యదర్శి జుత్తాడ రామ సత్యం, నాయకులు తూర్పాటి ఆదిబాబు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



**చీపురుపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

చీపురుపల్లి రైల్వేస్టేషన్‌లో బుధవారం గూడ్స్ రైలు కింద పడి రఘుమండ వాసు (55) అనే వ్యక్తి ఆత మ్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే ఎస్.ఐ ఎం.మధుసూధనరావు అందించిన వివరాలు మేరకు చీపురుపల్లి మండలం పత్తికాయవలస గ్రామానికి చెందిన రఘుమండ వాసు అనే వ్యక్తి గత కొద్దికాలంగా మద్యానికి బానిసై తిరిగేవాడని ఆ క్రమంలో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని ఎస్.ఐ వివరించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీపురుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు



**గరివిడి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

సహాయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గరివిడిలో బుధవారం అమర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి వేడుకలు ఘనంగా జరగాయి. స్థానిక సహాయ్ పార్కులో గల ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించి ఆయన గానాలాపన చేసిన పాటలను స్మరించుకున్నారు. సహాయ్ సంస్థ అధ్యక్షుడు ఉప్ప శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, ఎస్.ఎం.ఎస్. పరిశ్రమ డైరెక్టర్ వాకాడ గోపి, కొండపాలెం సర్పంచ్ ప్రతినిధి పి.కమార్, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, సహాయ్ ప్రతినిదులు ఎ.సత్యశ్రీనివాస్, శివుకు కాంతారావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, గణేష్, బలగ అప్పారావు, విష్ణుభట్ల వెంకట రామయ్య తదితరులు పాల్గొని ఘంటసాలకి శ్రద్దాంజలి ఘటించారు. కాగా ఈ నెల 29న గరివిడిలో నాడు నేడు పేరిట సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గాయకులు బలగ అప్పారావు తెలిపారు.

## కర్రివలస కాజ్‌వే కూలిపోవడంతో ఇరుక్కుపోయిన క్వారీలారీ



**పాచిపెంట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

ఆర్.అండ్.బి రహదారి జంక్షన్ నుంచి కర్రివలస గ్రామంలోకి వెళ్లే మధ్యలో క్వారీ గెడ్డ కాన గుండా క్వారీ లారీ క్వారీ పౌడర్స్ తీసుకుని వెళుతుండగా ఆకస్మాత్తుగా కానా కృంగిపోవడంతో లారీ వెనుక భాగం కారిగడ్డలో వెనుక బ్యాకు వీలు ఇరుక్కుఓవడం పెను ప్రమాదం తప్పింది. కారిగడ్డలో లారీ ఇరుక్కుపోవడంతో కర్రివలస గ్రామస్తులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కర్రివలస జంక్షన్ నుంచి గ్రామంలోకి వెళ్ళి రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ ప్రతినిధి ఉమామహేశ్వరరావు మంగళవారం నుంచి పనులు చేపడుతున్న సందర్భంగా క్వారీ బుగ్గిన సిమ్మెంటు రోడ్డు నిర్మాణానికి వేసి ముందు క్వారీ బుగ్గిను రహదారిపై వేసేందుకై లారీతో తీసుకొస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కూలిపోయిన ఖానాను కారిగెడ్డపై నూతన కాన నిర్మానానికి నిధులు మంజూరు చేసి కర్రివలస గ్రామస్తులకు రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపడతారని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కానా నాలుగు దశాబ్దాల కాలం క్రితం కారిగడ్డపై నిర్మాణం చేపట్టారు. ప్రస్తుత పాలకులు స్పందించి కర్రివలస కారిగడ్డపై కాన నిర్మించాలని కోరుతున్నారు.

## మీకు పాలన చేతకాకపోతే తప్పుకోండి : మాజీ డీసీఎం



**సాలూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పారీ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి మీ పాలనలో సత్తా చూపెట్టాలి కాని మా అధినేత జగన్మోహన్‌రెడ్డిపై బురద చల్లం మానుకోవాలని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం ఉదయం ఆయన నివాసం వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వరదలు వచ్చిన అలాగే డిపో బియ్యం దొంగ రవాణా చేసి, కరెంఉ రేట్టు పెరిగినా దానికి కారణం జగన్మోహన్‌రెడ్డి అని టీడీపీ నాయకులు అనడం హాస్యస్పందంగా ఉందన్నారు. అంతేకాకుండా మీకు పాలన చేతకాదని ప్రజలకు మంచి చేసి ఉద్దేశ్యం, అసలు లేదని అందుకే ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్‌సిక్స్ పతకా ఇంతవరకు నెరవేర్చ లేదని ఆరోపించారు. తప్పించుకోవడానికి జగన్‌పై నిందలు వేస్తున్నారని టిడిపి కూటమి ప్రభుత్వానికి పాలన చేతకాక పోలే పక్కకు తప్పుకోండని రాజన్నదొర క్లారిటీ ఇచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, అప్పలనాయుడు, రెడ్డి సురేష్, గిరి రఘు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అండ్‌కో ఆధ్వర్యంలో భూదందాలు

**బొబ్బిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

జగన్ అండ్‌కో ఆరాచకాలు దందాలో ఏ స్థాయిలో జరిగాయో బారీగా బయటపడుతన్నాయని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు. బడా పారిశ్రామకి వేత్తలను బెదిరించి భయపెట్టి పోర్టులను పారిశ్రామిక వాడలను తన ఖాతాలో జగన్ వేసుకున్న ఘనుడు అని రంగారావు తెలిపారు. స్వేచ్ఛగా అంతా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారని సుజయ్ తెలిపారు. అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా విజయనగరం జిల్లా బొబ్బిలి విచ్చేసిన సుజయ్‌కృష్ణ రంగరావుకు తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. బొబ్బిలి కోటలో బాణసంచాతో సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం శ్రేణుల ఆయనకు పుష్పగుచ్ఛాలు, శాలువతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా చేపట్టబోయే కార్యాచరణ వివరించారు రాష్ట్రంలో అటవీ సంపతో ఆదాయాన్ని మెరుగుపరిచే విధంగా భవిష్యత్ కార్యాచరణ చేపట్టామని ఆయన తెలిపారు. ఎర్రచందనం అమ్మకాలు ద్వారా కార్పొరేషన్ నుంచి ఆదాయం పొందుతుందన్నారు. రాష్ట్రంలో గ్రీనరీ పెంపొందిస్తామని ఇకో టూరిజం డెలవప్‌మెంటు చేస్తామన్నారు.

## ఈ నెల 6 నుంచి రెవెన్యూ సదస్సులు



**గరుగుబిల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 6 నుంచి జనవరి 8వరకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించనుందని మండల తహశీల్దార్ పి.బాల తెలిపారు. గ్రామస్థాయిలో వివాదాలను ఈ సమావేశంలో పరిష్కరించాని నిర్ణయించింది. ఈ క్రమంలో భూ అక్రమణలు, 22ఎ ఫ్రీఓల్డ్, మోటిషన్స్ భూములలో ఎక్కువ తక్కువ విస్తీర్నం ఉన్నచో సవరణ, రీ సర్వేలో భూములు వెయిల్ చేస్తున్నా సరి చేసుకోవచ్చునని మండల తహశీల్దార్ బాల తెలిపారు.

## డ్రగ్ నియంత్రణకు యువత నడుం కట్టాలి : ఎమ్మెల్యే



**పార్వతీపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

డ్రగ్ నియంత్రణకు యువత నడుం కట్టాలని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర పిలుపునిచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లా లయన్స్ కళ్యాణ మండపంలో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి విశాఖ రేంజ్ డిఐజి గోపినాద్‌శెట్టి, ఎమ్మెల్యే విజయ్‌చంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనం ఐదుగురు దనవంతులతో తిరిగితే ఆరో దనవంతుడిగా మారతారు. నలుగురు పిచ్చోళ్ళతో తిరిగితే ఐదో పిచ్చోడుగా మారుతారన్నారు. నలుగురు వ్యసన పరులతో తిరిగితే ఐదో వ్యసన పరుగుగా తయారవుతారన్నారు. ఈ విషయాన్ని గమనించి మంచి వారితో మలిగేలా శ్రద్ద చూపాలని అన్నారు. యువత డ్రగ్స్‌కు బానిసవుతుందని, ఇది ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టేందకు పోలీసులతో పాటు యువత ముందుకు రావాలని ఎమ్మెల్యే యువతకు పిలుపునిచ్చారు. ఏ ఒక్కటి ఉచితంగా రాదని కష్టపడి మంచి మార్గంలో నడిస్తే మంచి జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యకమంలో ఎస్పీ మాధవరెడ్డి అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్, ఎఎస్పీ అంకిత సురాణా, డిఈవో తిరపతినాయుడు తదతరులు పాల్గొన్నారు.

## వృద్దులు అనాథలకు దుప్పట్లు పంపిణీ



**కురుపాం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

ఎస్.సొసైటీ ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో మారుమూల గిరిజన గ్రామాల్లోని వృద్దులకు, వితంతువులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బుధవారం కురుపాం మండల వేగులవాడ పంచాయతీ మరిపల్లి, బియ్యాలవలస పంచాయతీ మర్రిగూడ గ్రామాల్లో స్థానిక ఎంపిడిఓ ఉమమహేశ్వరి పాల్గొని వృద్దులకు దప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో కొండల్లో నివసిస్తున్న వృద్దులకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి వారిని గుర్తించి దుప్పట్లు అందించే ప్రయత్నం చేస్తున్న ఎస్.సొసైటీ సేవలు అభినందనీయమన్నారు. ఎస్.సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ విశాఖకు చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ప్రసాద్‌లాల్, మరికొంత మంది దాతలు సహకారంతో ఈ కార్యక్రమం ప్రారంభించామని ఎవరైనా దాతలు ముందుకొచ్చి దుప్పట్లు అందిస్తే వారి పేరున గిరిజన ప్రాంతాల్లో పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు పువ్వుల కైలాస్, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు ట్రాన్స్‌ఫార్మర్

### నేరుగా గుర్తించిన మంత్రి కొండపల్లి -ఎలా అనుమతించారని అధికారులకు సూటి ప్రశ్న



**గజపతినగరం, డిసెంబరు 4 ప్రభాతవార్త**

స్థానిక పురిటిపెంట పంచాయితీ పరిధిలోని ఓ ప్రైవేటు వ్యక్తి తన భవన సముదాయానికి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను ప్రభుత్వ స్థలంలో ఏర్పాటుచేయడం వివాస్పాదంగా మారింది. ఈ సమస్య సాక్షాత్తు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మద్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దృష్టికి అధికారులు తీసుకువెళ్లడంతో బహిర్గతమయింది. సోమవారం గజపతినగరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆసుపత్రి మార్చురి, ప్రహారీ గోడ స్థలాన్ని పరిశీలించే క్రమంలో . ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయనే నేరుగా గుర్తించారు. అది చూసి విస్తు బోయిన మంత్రి ఈ ప్రభుత్వ స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎవరు నిర్మించారని ప్రశ్నించగా అధికారులు ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇక్కడ భవన సముదాయాన్ని నిర్మిస్తున్న వ్యక్తి తన స్థలంలో కాకుండా ఆసుపత్రి స్థలంలో నిరి మ్మంచారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్ మంత్రికి వివరించారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు కూడా ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదని తేలింది. రెవెన్యూ అధికారులు అనుమతులు లేకుండా ట్రాన్స్ కో అధికారులు ఏ విధంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేశారో ? అన్న చర్చ సాగుతోంది. సంబంధిత బిల్డింగ్ యజమాని తన ఇష్టారాజ్యంగా ట్రాన్స్‌ఫార్మర్ ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసుకోవడం పట్ల స్థానికంగా విమర్శలు వస్తున్నాయి. దీనిపై అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## గురిలోవ రోడ్డు నిర్మాణానికి సర్వే



**శృంగవరపుకోట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

ఎస్.కోట పంచాయతీలోని గురిలోవ గ్రామానికి వెళ్లే రెండు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి సంబందించి బుధవారం సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఎస్.కోట పంచాయతీరాజ్‌శాఖ ఏఈ ఐశ్వర్య సచివాలయ సర్వేయర్ రాజేష్‌లు బర్మా కాలనీ నుంచి గురిలోవ వరకు సర్వే కార్యక్రమం చేపట్టారు. ఇందుకు సంబందించి ప్రతిపాదనలు సిద్దం చేస్తామని ఏఈ ఐశ్వర్య తెలిపారు. సర్వే కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.కోట జనసేన పార్టీ నాయకులు వబ్బిన సన్యాసినాయుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద మండలంలో 12 గిరిజన గ్రామాలను గుర్తించారన్నారు. గిరిజన గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథాకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికి మండలంలో దారపర్తి గిరిజన పంచాయతీ గూనపాడు గ్రామానికి వేపాడ మండల గదబవలస గ్రామాలకు రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రేగపుణ్యగిరి వెళ్ళి మూడు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి సంబందించి 5.30 కోట్లతో అంచనాలు రూపొందించామని తెలిపారు. గిరిజన గ్రామాకు రోడ్డు సదుపాయం లేకపోవడంతో ఎన్నోఏళ్ళుగా గిరిజన కుటుంబాలు అన్ని విధాలుగా నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. సర్వే కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో పురుగుల అన్నం



**చీపురుపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాఠశాల విద్యార్థుల కోసం అమలు జరుపుతున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల లోపం కారణంగా పురుగులు కనిపించడంతో బుధవారం నాడు విద్యార్థులు భోజనం చేయలేక అవస్థలు పడ్డారు. ప్లేట్లో వడ్డించుకున్న అన్నాన్ని రుచి చూసిన విద్యార్థులు అన్నంలో పురుగులను చూసి భయభ్రాంతులకు గురయ్యారు. ఎంతో ఆకలితో తిందామనుకున్న ఆహారాన్ని పురుగులు కనడటంతో చేసేది లేక బయట పారబోశారు. ఈ విషయం పాఠశాల హెచ్‌ఎం బేగంను విలేకర్లు ప్రశ్నించగా భోజన నిర్వాహకులకు సరుకులను అందజేసే తనకు అప్పజెప్పిన విధులు మేరకు ఇతర పాఠశాలలకు విజిట్‌కు వెళ్ళానని హెచ్‌ఎం వివరించారు. వంట పాత్రలు శుభ్రం చేయకపోవడం వలన ఈ పొరపాటు జరిగి ఉండవచ్చునని ఆమె అన్నారు. బుధవారం నాడు మధ్యాహ్న భోజనంలో భాగంగా బిర్యాని, బంగాళదుంప కూర, ఉడక బెట్టిన కోడి గుడ్డును విద్యార్థులకు అందజేశామన్నారు. పాత్రను శుభ్రం చేయకపోవడం వల్ల జరిగిన పొరపాటు తప్ప అన్నంలో పురుగులు లేవని ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి బూసి నాయుడుని విలేకరులు వివరణ కోరగా తనకు సమాచారం అందిన వెంటనే పాఠశాలకు వెళ్ళి పరిశీలించామన్నారు. ఇటువంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు హెచ్చరించామన్నారు.

## గంటానకు గద్దర్ పురస్కారం



**చీపురుపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

చీపురుపల్లి మండలం రావివలస గ్రామానికి చెందిన సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్, జిల్లా దళిత నాయకులు గంటాన అప్పారావు ప్రజా యుద్ధ నౌక గద్దర్ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం నాడు ఉత్తరాంధ్ర కమిటీ సమన్వయకర్త ఉదయ బాస్కర్ గంటా ను ఎంపికను ప్రకటించారు. ఈ నెల 12న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ గద్దర కుమార్తె వెన్నల గద్దర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని గంటానా అందుకున్నారు. ఈ మేరకు బుధవారం నాడు చీపురుపల్లి ఎంపిడివో కార్యాలయం వద్ద గల అంబేడ్కర్ విగ్రహం ముందు స్థానిక బహుజన కళామందిర్ కార్యకర్తలు సభ్యులు గంటానను దుశ్శాలువతో కప్పి సత్కరించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో పొలంబడి



**పాచిపెంట, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

మండలంలో ఏజెన్సీ గిరిజన గ్రామమైన తురాయిపాడులో పొలంపిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ వర్షధార పత్తివలస పత్తి పెరుగుదల తక్కువగా ఉంటుంది కాబట్టి అంతర పంటలుగా అపరాలు చిరుధాన్యాలు వేసుకోవాలని పతి చుట్టూ ఒక వరుసలో ఆముదం రెండు వరుసలలో మొక్కజొన్న మధ్యలో అక్కడ నేల చిక్కుడు వేసుకోవడం ద్వారా కలుపు ఎక్కువగా మొలవకుండా ఉండటమే కాకుండా భూమిలో ఉన్న తమ శాతాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని దీనివల్ల అదనపు ఆదాయంతో పాటుగా పత్తి నాణ్యత దిగుబడి పెరుగుతాయని తెలిపారు. అంతేకాకుండా అంతర పంటలు బహుళ పంటల విధానంలో మిత్ర పురుగుల సంఖ్య పెరిగి పురుగు మందుల పిచికారి అవశ్యకత తగ్గుతుందని అలాగే ఏ పంటలు కంచి పంటలు వేయడం ద్వారా పురుగు ఉనికిని కనిపెట్టవచ్చని తెలిపారు. అనంతరం టార్పిలిన్లు ఆయిల్ ఇంజన్లు పవర్ విడర్లు కావాలని రైతులు కోరారు. భూతాల లక్ష్మి మాజీ ఎంపిటిసి ఎరగడ గంగయ్య, గ్రామ వ్యవసయ సహాయకులు రాజేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రెండు రోజులుగా మంత్రులను కలుస్తున్న విరేష్‌దేవ్



**కురుపాం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర మంత్రులకు మంగళ, బుధవారాలు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వైరిచర్ల విరేష్‌చంద్రదేవ్ కలిసి కురుపాం సమస్యలపై వివరించారు. మంగళ వారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా ఇన్‌చార్జి మంత్రి అచ్చెంనాయుడులకు కలిసి నియోజకవర్గ సమస్యలను వివరించారు.

## క్రీడా పోటీల్లో బాలికలదే పై చేయి



**రామభద్రపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

గత నెల 28,29,30 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా కాకినాడలో జరిగిన పోటీలలో బాలికల ప్రధమ స్థానం సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరికతోట విద్యార్థులు అడపా భువనేశ్వరి, వర్రి ధనలక్ష్మి, పిరిడి జయశ్రీ, రేజేటి శ్రావణి, టీమ్‌లో అడి ప్రధమ స్థానం సాధించినందుకు పాఠశాల పిడి వి.అప్పలనాయుడు, ప్రధానపాధ్యాయులు జి.సి.హెచ్‌శర్మ వీరిని అభినందించారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మక్కువ, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

మండలంలోని 33/11 కెవి మావుడి సబ్‌స్టేషన్ పరిధిలో గల 11 కెవి చింతలవలస పీడర్ పైన, 33 కెవి మామిడి పల్లి నుంచి మావుడి పీడర్‌పైన గురువారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆర్‌డిఎస్‌ఎస్ నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు పార్వతీపురం జిలా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.గోపాలరావు నాయుడు తెలిపారు.


## ప్రభుత్వ డైట్‌లో 6న కళా ఉత్సవ్ పోటీలు

### డైట్ ప్రిన్సిపాల్ పగడాలమ్మ వెల్లడి

**నెల్లిమర్ల, డిసెంబరు 4 ప్రభాతవార్త**

ఇక్కడికి సమీపంలోని వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్‌లో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ 2024-25 పోటీలు ఈ నెల 6వ తేదీ శు క్రవారం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పగడాలమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. గాత్ర సంగీతం, వాద్య సంగీతం, నృత్యం అంశాల్లో శాస్త్రీయ, జానపద విభాగాల్లో వేర్వేరుగా పోటీలు జరుగుతాయని తెలిపారు. అలాగే దృశ్య కళలు అంశంలో చిత్రలేఖనం, 2డి, 3డి విభాగాల్లో జరుగుతాయని అన్నారు. వీటితో పాటు నాటకం, సాంప్రదాయ కథ చెప్పడం అంశాల్లో కూడా పోటీలు జరుగుతాయని అన్నారు. ఈ పోటీల్లో 9 నుంచి 12 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అర్హులని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, కెజిబివి, మోడల్ స్కూల్‌ల తదితర యాజమాన్యాలకు చెందిన విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొనవచ్చని అన్నారు విద్యార్థులు వ్యక్తిగతంగా గాని, 5గురు సభ్యులకు మించకుండా బృందంగా గాని పాల్గొనవచ్చని అన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు డైట్ లెక్చిరర్లు పి.రవికుమార్ (7989350244), కె.సూర్యారావు (8919985388), ఎల్.రామకృష్ణారావు (6301614173) నంబర్లకు సంప్రదించాలని ఆమె సూచించారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఎలాంటి రుసుము చెలి ంచనవసరం లేదని, గత సంవత్సరం జరిగిన పోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థులు ఈ సారి పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు కారని స్పష్టం చేశారు. ఒక విద్యార్థి ఒక అంశంలోనే పాల్గొనాలని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రధమ విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హులని తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ మేకప్ , ఇతర సామగ్రిని వారే తెచ్చుకోవాలని ఆమె స్పష్టం చేశారు.

## ఆస్థి, కుళాయి పన్నులను సకాలంలో చెల్లించాలి



**నెల్లిమర్ల, డిసెంబరు 4 ప్రభాతవార్త**

నెల్లిమర్ల నగర పంచాయితీ ప్రజలు ఆస్థి పన్నులతో పాటు కుళాయి పన్నులు, ఖాళీ స్థలాలపై పన్నులు డిసెంబరు నెలాఖరు లోగా చెల్లించి తమకు సహకరించాలని నగర పంచాయితీ కమీషనర్ కె.అప్పలరాజు సూచించారు. ఆయన బుదవారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలతోనూ, భవన యజమానులతోనూ, దుకాణ యజమానులతోనూ మాట్లాడారు. జనవరి 1వ తేదీ తర్వాత పన్ను చెల్లిస్తే 2శాతం అపరాధ రుసుము పడుతుందని అపరాధ రుసుము నుంచి తప్పించుకునేందుకు ఈ నెల లోనే చెల్లింపు చేయాలని అన్నారు. అలాగే ఆయన ఇందిరా కాలనీలోని వార్డు సచివాలయాన్ని సందరి ్శంచారు. పన్నులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సిబ్బ ందితో మాట్లాడారు. పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనస్పెక్టర్ డి.ఉమాభాస్కర్ పాల్గొన్నారు.

## 'ఆయా' తొలగింపు నిర్ణయం ఉపసంహరించుకోవాలి



**గజపతినగరం, డిసెంబరు 4 ప్రభాతవార్త**

మండలంలోని రామన్నపేట అంగన్‌వాడీ కేంద్రం ఆయా తొలగింపు నిర్ణయాన్ని అధికారులు ఉపసంహరించుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ గజపతినగరం ప్రోజక్టు కార్యదర్శి పి.జ్యోతి డిమాండ్ చేశారు. అక్రమంగా తొలగింపు నిర్ణయం తీసుకున్న జిల్లా పీడీ,పిఓలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గజపతినగరంలో ఆమె బుధవారం విలేకర్లతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటి నుంచి కావాలనే రామన్నపేట సర్పంచ్ అరుణకుమారి ఆయా మానాపురం సౌజన్యపై రాజకీయ వేధింపులకు గురి చేసి తన 9 నెలల బిడ్డకు పాలు ఇవ్వడానికి వెళ్లిన సమయంలో కూడా ఫోటో తీసి పిఓపి తాము కూడా ఇప్పించామని అన్నారు. తప్పుడు సర్టిఫికేట్‌లు పెట్టిందని చెప్పి నవంబరు 30వ తేదీన ఆమెను తొలగిస్తున్నట్లు నోటీసు ఇచ్చారని జ్యోతి వివరించారు. సౌజన్య ఉద్యోగంలో చేరినప్పుడు కూడా ఇదే అధికారులు ఆమె సర్టిఫికేట్‌లు పరిశీలించి ఉద్యోగంలో చేర్చుకున్నారని, అలాంటపుడు ఆ సర్టిఫికేట్‌లు ఇప్పుడు ఎలా అక్రమమయ్యాయని ఆమె ప్రశ్నించారు. ఉద్దేశ పూర్వకంగానే ఆయాను తొలగించారని ఆమె ఆరోపించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మళ్లీ సమగ్ర విచారణ చేపట్టి సౌజన్యను ఉద్యోగంలో చేర్చుకోవాలని , లేదంటే సోమవార ం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించనున్నట్లు జ్యోతి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రోజక్టు కమిటి అద్యక్షురాలు ఎం.సుభాషిణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి, ముత్యాలమ్మ, సౌజన్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్యాబేజీ పంటను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి

వార్త ప్రభావం



**వీరఘట్టం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

ఇటీవల సంభవించిన ఫెయింజల్ తుపాన్ కారణంగా నష్టపోయిన క్యాబేజీ పంటను బుధవారం ఉద్యానవన శాఖ అధికారి అమరేశ్వరి పరిశీలించారు. బుధవారం వార్త దినపత్రికలో 30 ఎకరాల్లో క్యాబేజీ పంట నష్టం అన్న శీర్షికన ప్రచురితమైన కథనంకు ఆమె స్పందించారు. క్షేత్రస్థాయిలో ఆమె పొలాల్లోకి వెళ్లి ఆమె నిశితంగా పాడైన పంటను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడున్న రైతులతో మాట్లాడి పంటకు ఏ విధంగా నష్టం జరిగింది. ఏ మేరకు ఖర్చు చేశారు తదితర అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఇదే విషయాన్ని తాను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. తమకు జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు కల్పించుకుని తమకు ఆర్థికంగా న్యాయం చేసి ఆదుకోవాలని క్యాబేజీ రైతులు విన్నవించుకున్నారు.

## ప్రతి ఇంటికి వంద రోజులు పని కల్పించాలి

**వీరఘట్టం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



మండలంలోని ప్రతి ఇంటికి వంద రోజులు ఉపాధి పని కల్పించాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం క్షేత్రసహాయకులు మరియు సాంకేతిక సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అలాగే సకాలంలో పల్లెపండుగ పనులను పూర్తి చేయాలని అనాఢ. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను గుర్తించిన పనులకు అంచనాలు తయారు చేయాలని అన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ జి.సత్యంనాయుడు, ఈసీ వి.కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది కిషోర్ వికాసం : ఎంపీడీఓ

**ఆముదాలవలస, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది కిషోర్ వికాసమని ఎంపీడీఓ రోణంకి వెంకటరావు అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో కిషోర్ వికాసం-2 ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటరావు మాట్లాడుతూ కిషోర్ వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని అన్నారు. కిషోర్ వికాసం పునఃప్రారంభం ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపర్చడానికి మంచి అవకాశం అని అన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్ర అభివృద్ధి సొంతం చేసుకునేలా ఈ కార్యక్రమం చేయూత నిసు_ందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోల సమన్వయంతో ఈ కార్యక్రమం పునఃప్రారంభమైందని వివరించారు. ఐసిడిఎస్ పీఓ అనురాధ మాట్లాడుతూ 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంభనను మెరుగుపర్చడం ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి గోపాలరావు, అంగన్వాడీ సిబ్బంది, వైద్యశాఖ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

**సరుబుజ్జిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

సరుబుజ్జిలి సబ్‌స్టేషన్ పరిధిలోని ఈ క్రింది ఫీడర్లు 11కెవి సరుబుజ్జిలి, 11కెవి ఎరగాం, 11కెవి రొట్టవలస ఫీడర్లు మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నా 2 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయబడును. మర్రిపాడు, కొత్తకోట, రొట్టవలస నుంచి పురుషోత్తపురం మరియు కేజెపేట నుంచి ఎరగాం, పెద్ద సవలాపురం, వెన్నెలవలస, చిగురువలస పరిధిలో సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని కావున వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఈఈ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కంచిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



కంచిలి మండలం పోలేరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను తహశీల్దార్ ఎన్.రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారీ వ్యవస్థ లేకుండా రైతులంతా ధాన్యం కొనుగోలు కేంద్రంను వినియోగించుకోవాలని చెప్పారు. రైతులు ధాన్యం ఇచ్చిన 24 గంటల్లో ప్రభుత్వం డబ్బులు రైతులు ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి బి.ధనుంజయం, తెలుగుదేశం మండల పార్టీ కన్వీనర్ మాదిన రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కంచమ్మతల్లి మోడరన్ రైస్ మిల్లుకు అనుమతులు ఇవ్వొద్దు

**కంచిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



కంచిలి మండలం సిర్తలి గ్రామం వద్ద గల కంచమ్మతల్లి మోడరన్ రైస్ మిల్లుకు అనుమతులు ఇవ్వద్దని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు మండల రెవెన్యూ డిప్యూటీ తహశీల్దార్ సంతోష్‌కుమార్‌కు వినతిపత్రం ద్వారా కోరారు. గడచిన ఐదు సంవత్సరాల్లో రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. అలాగే కంచమ్మతల్లి మోడరన్ రైస్ మిల్లు గత మూడు సంవత్సరాల్లో షార్టెక్స్ లేకుండా మిల్లు తెరుచుకోలేదని ఇప్పటికీ ఏర్పాటు చేయకపోవడంతో ఆ రైస్‌మిల్‌కు ఎటువంటి అనుమతులు ఇవ్వద్దని కోరారు. బంగారు కురయ్య, మాదిన రామారావు, పైల పురుషోత్తం, పైల లోహిదాసురెడ్డి, పైల భాస్కర్‌రెడ్డి, పి.రాముడు, పి.మాధవరావు, టీవీ రమణ, బొడ్డ కిరణ్‌కుమార్, పూర్ణ, రమేష్‌కుమార్ మహంతి, గరిబుడ్డి మన్మధరావు, మరి కొంత మంది రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రజలకు తెలియజేయండి



**కంచిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

గ్రామాల్లో కూటమి ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలని తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ మాదిన రామారావు అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో మండలస్థాయి తెలుగుదేశం, జనసేనపార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల గ్రామాల్లో చేసిన సిమెంట్ రోడ్లు పనులు కోసం అడిగి తెలుసుకున్నారు. త్వరలో మరికొంత నిధులు వస్తున్నాయని ఏఏ అభివృద్ధి పనులు గ్రామాల్లో చేపట్టాలో కార్యకర్తలంతా సమావేశం ఏర్పాటు చేసి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో బంగారు కురయ్యతో పాటు తెలుగుదేశం, జనసేర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేపడితే చర్యలు తప్పవు : ఎస్సై

**హిరమండలం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



గంజాయి సాగు చేపట్టినా, విక్రయాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై ఎం.డి.యాసీన్ హెచ్చరించారు. భగీరధ పురం కాలనీలో గంజాయి మొక్క పెంచుతున్నట్లు ముఖలింగం అనే వ్యక్తిని అదుపులో తీసుకుని కోర్టుకు తరలించారు. ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్‌పై సమాచారం ఇచ్చిన వారిపేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



**కవిటి 2 సచివాలయంలో గ్రామ వ్యవసాయ అసిస్టెంట్‌గా పని చేసి ఏఈఓగా పదోన్నతి పొంది బదిలీ అయిన బెందాళం శ్రీకళ్యాణ్‌కి సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో సన్మాన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓ జి.వీరభద్రస్వామి, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రభాతవార్త-కవిటి:**

## శ్రీరాంపురంలో ఆటల పోటీలు




**కంచిలి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

కంచిలి మండలం శ్రీరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల పోటీలో కూడా రానించి పాఠశాలకు గుర్తింపు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉన్నత పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సప్పటి శివరాంప్రసాద్, మాదిన రామారావుతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, క్రీడోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి వేతనదారుడుకు వంద రోజులు పని కల్పించాలి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



మండలంలో 38 పంచాయతీలలో ఉపాధిహామీ పథకంలో 88 రోజులు నుంచి 99 రోజులు పని చేసి ఉన్న కుటుంబాలకు వంద రోజులు పూర్తయ్యే విధంగా పనులు కల్పించాలని ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్ తెలిపారు. బుధవారం ఎన్‌సీసీ కార్యాలయ సమావేశ మందిరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సాంకేతిక, క్షేత్ర సహాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన 88 నుంచి 99 రోజులు చేసిన ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలని ఈ విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.హరిప్రసాద్, ఎస్.ఆర్.కె.తిరుపతిరావు, ఈసీ టి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రబీలో పండించే పంటలకు పంటల బీమా విధిగా చేసుకోవాలి



**మెళియాపుట్టి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద రబీలో పండించే పంటలు ముఖ్యంగా మినుము, పెసర, మొక్కజొన్న, వేరుశనగ, రాగులు, వరిపంటలకు రైతు నేరుగా పంటల బీమా ప్రీమియాన్ని చెల్లించుకునే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందని మండల వ్యవసాయాధికారి తెలిపారు. శేఖరాపురం, బాణాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు సలహాలు, సూచనలు చేశారు. రబీ పంటలకు పంటల బీమా చేసుకున్న రైతులు మాత్రమే పంటల బీమాకి అర్హులుగా పరిగణించబడతారని తెలియజేశారు. తుపానులు, కరువు, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలియజేశారు. కాబట్టి ప్రతి ఒక్కరైఉతు విధిగా మినుము, పెసర, వేరుశనగ, మొక్కజొన్న, రాగి మరియు వరి పంటలకు పంటల బీమా ప్రీమియాన్ని దగ్గరలో ఉన్న సిఎస్‌సి సెంటర్‌లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. మినుము, పెసర పంటకు ఎకరానికి రూ.300లు, మొక్కజొన్న పంటకు రూ.570లు, వేరుశనగ పంటకు రూ.480లు, రాగి పంటకు రూ.240లు ఎకరానికి, వరి పంటకు రూ.630లు ఎకరానికి ప్రీమియంగా చెల్లించుకోవాలని తెలియజేశారు. మినుము, పెసర, వేరుశనగ, రాగి, మొక్కజొన్న పంటలకు డిసెంబర్ 15వ తేదీ ఆఖరి తేదీగా తెలిపారు. వరి పంటకు డిసెంబర్ 31 తేదీ ఆఖరి తేదీగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఖగేశ్వరరావు, మోహనరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు జె.లక్ష్మి, లోకేష్ పాల్గొన్నారు.

## బాలికల అక్రమ రవాణాను అరికడదాం

**హిరమండలం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



బాలికల అక్రమ రవాణాను మనమందరం అరికట్టాలని ఎంపీడీఓ ఆర్.కాళీప్రసాదరావు, జెడ్పీటీసీ పి.బుచ్చిబాబులు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, మహిళా పోలీసులతో కిశోరి వికాసం అనే మండలస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11-18 సంవత్సరాల్లోపు అమ్మాయిలు సెల్‌ఫోన్‌కు చాలా దూరంగా ఉంచాలని, అమ్మాయిలను అక్రమ రవాణా చేసి వేశ్య వృత్తుల్లోకి దించుతున్నారని, 18 సంవత్సరాలు నిండకుండానే అమ్మాయిలకు పెళ్లి చేస్తున్నారని, 18 సంవత్సరాలు నిండిన వరకు చదవనివ్వాలని, సెల్‌ఫోన్‌లు యందు అమ్మాయిలు భద్రంగా ఉండాలని ఈ విషయాలు అన్ని గ్రామాల్లోని ప్రజలకు తెలియజేయాలని కోరారు. కొంత మంది మహిళలు గృహింసను ఎదుర్కొంటున్నారని పోలీసులకు ఆశ్రయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సిహెచ్.సాయి గీత, యు.ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### బాధితునికి రూ.12లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కూన

**ఆముదాలవలస, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస మండలం నిమ్మతొర్లాడ గ్రామానికి చెందిన పట్టా సూర్యనారాయణ అనారోగ్యం నిమిత్తం హైదరాబాద్‌లో యశోద హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే రవికుమార్ స్వయంగా హైదరాబద్‌లో యశోద హాస్పిటల్‌కి వెళ్లి సంబంధిత బాధితున్ని పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్ పండ్ నుంచి మంజూరైన రూ.12లక్షల చెక్కును బాధిత కుటుంబానికి బుధవారం అందజేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవడం జరుగుతుందన్నారు. మంచి మనసున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమానికి కట్టుబడి పరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే రవికుమార్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నీటి ట్యాంక్ మరమ్మతు పనులు

**సీతంపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

సీతంపేట గ్రామ పంచాయతీ పరిధిలో న్యూ ఎస్టీ కాలనీ సమీపంలో ఉన్న నీటి ట్యాంక్ మరమ్మతు పనులు జరుగుతున్నాయని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పది రోజులు పాటు నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకుని మంచినీరు ఇబ్బంది లేకుండా వంశధార డైరెక్ట్ పంపింగ్ స్కీమ్ ద్వారా నీరు అందజేయడం జరుగుతుందన్నారు. రక్షిత మంచినీటి ట్యాంక్ మరమ్మతులు పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించాలని కోరారు.

## వ్యాపార సముదాయాలకు స్మార్ట్ మీటర్లు

**సీతంపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



పాలకొండ నియోజకవర్గం పరిధిలో ఉన్న భామిని, సీతంపేట, వీరఘట్టం, పాలకొండ మండలాల్లో వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్లును ఏర్పాటు చేస్తున్నారు. 12వేల వరకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు అవసరమైన చర్యలను విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సారించారు. ఇప్పటికే వ్యాపార సముదాయాలకు స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారు. ప్రతి నెల మీటర్ వద్దకు వచ్చి విద్యుత్ బిల్లు తీసే పని లేకుండా విద్యుత్ శాఖ సర్వర్‌కు అనుసంధానం చేస్తున్నారు. నెలలో ఎంత విద్యుత్ వాడకం అయ్యింది అనేది నేరుగా సర్వర్ ద్వారా బిల్లులు వాట్సాప్ సందేశాలు పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే స్మార్ట్ మీటర్లు వలన అధిక బిల్లులు వస్తాయని వామపక్షాలు పోరాటాలు చేస్తున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ట్రాన్స్‌కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణమూర్తి వద్ద ప్రస్తావించగా మొదట విడతలో కమర్షియల్ సర్వీసులు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## రాజాంలో కొన్ని చోట్ల పని చేస్తున్న బాల కార్మికులు

**రాజాం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

రాజాంలో పలు దుకాణాల్లో, మెకానిక్ షెడ్‌లలో బాల కార్మికులు పని చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా దుకాణ యజమానులు బాల కార్మికులను పనికి పెట్టుకోకూడదు. కానీ నిబంధనలకు విరుద్ధంగా బడిఈడు పిల్లలను తమ దుకాణాల్లో పని చేయడానికి ఉపయోగిస్తున్నారు. ఇలాంటి దుకాణాలపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే బాధ్యత ఎంతైనా ఉంది.

# శ్రీకాకుళం వార్త



## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి : ఎస్సై

**బూర్జ, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



విద్యార్థులు మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని బూర్జ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.ప్రవళ్లిక అన్నారు. బుధవారం బూర్జ మండలం ఓ.వి.పేట ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవళిక మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లుకు గురి కాకూడదని మీ భవిష్యత్తును మీరే బాగు చేసుకోవాలని విద్యపై శ్రద్ధ వహించాలని, క్రమశిక్షణతో ఉపాధ్యాయులు దగ్గర విద్య నేర్చుకోవాలని తెలిపారు. పొరపాటున ఎప్పుడైనా సరే మత్తు పదార్థాలకు బానిసైతే ఇక మీ జీవితానికి పతనం ప్రారంభమైనట్టేనని ఆమె విద్యార్థులకు సూచించారు. విద్యపై శ్రద్ధ చూపించాలని, తరగతి గదుల్లో సోదర భావంతో మెలిగినట్లయితే కన్న తల్లిదండ్రులకు విద్య నేర్పే గురువుల్లో ఆనందం వెల్లి విరుస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో విద్యను నేర్చుకుని తమ కలలను సాకారం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## పిల్లలతో పాటు తల్లిదండ్రులకు పెంపకంపై అవగాహన కల్పించాలి : ఎంపీడీఓ

**కోటబొమ్మాళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల నుంచి కళాశాలకు వెళ్లే టీనేజర్ వరకు తరగతుల్లో చెప్పే విద్యాబోధన, ఇచ్చే పౌష్టికాహారంతో పాటు వారి తల్లిదండ్రులకు పెంపకంపై అవగాహన కల్పించే అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీఓ కుప్పిలి ఫణీంద్రకుమార్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో కిషోర వికాసం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు, ఎఎన్ఎంలకు, సచివాలయ పోలీసులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి విద్యార్థి బాల్యం నుంచే సెల్‌ఫోన్ వినియోగం ప్రమాదకరంగా మారిందని, 18 సంవత్సరాలు వయస్సు లోపలి వారికి సెల్‌ఫోన్ అవసరం లేదని వారు సెల్‌ఫోన్ వినియోగించడం ద్వారా ఆరోగ్యం, విద్య దూరమై పెడ త్రోవ పడుతున్నారని, ఈ విషయంపై తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపి సెల్‌ఫోన్ కొని ఇవ్వవద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా సీడీపిఓ హైమావతి మాట్లాడుతూ బాల బాలికల అక్రమ రవాణా, రుతుక్రమంలో జాగ్రత్తలు, వ్యక్తిగత శుభ్రత, రక్తహీనత రాకుండా బాధ్యతలు, బాల్య వివాహాలు నిర్మూలన, లైంగిక వేధింపులు, 11 నుంచి 18 సంవత్సరాలు లోపు పిల్లల మార్పులు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో బాలింతలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశాలు నిర్వహించి విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎల్.వి.ప్రతాప్, వైద్యాధికారి డాక్టర్ ఎం.మనీషా, ఈఓపీఆర్డి జె.ఆనందరావు, స్థానిక జూనియర్ కళాశాల అధ్యాపకులు వై.మాధవి, ఎస్ఓటి ఐ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులకు ప్రత్యేక అధికారులు నియామకం : జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**వీరఘట్టం, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



జిల్లాలో రెవెన్యూ సదస్సులు 6వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రెవెన్యూ సదస్సులు డిసెంబర్ 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు 33 రోజులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం సాఫీగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా నోడల్ అధికారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులకు జిల్లా నోడల్ అధికారి కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డిని నియమించగా, నియోజకవర్గ ప్రత్యేక అధికారులుగా పార్వతీపురంనకు సబ్‌కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సాలూరుకు జిల్లా అటవీశాఖ అధికారి జిఏపి ప్రసూన, పాలకొండకు సబ్ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, కురుపాంకు డ్వామా పీడీ కె.రామచంద్రారావును నియమించినట్లు తెలిపారు.

### మండలం ప్రత్యేక అధికారులు వీరే..

పాచిపెంట - జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి వి.రాధాకృష్ణ, బలిజిపేట - జిల్లా వ్యవసాయశాఖ అధికారి కె.రాబర్ట్‌పాల్, గరుగుబిల్లి -ఆర్.డబ్ల్యు.ఎస్ ఈఈ ఓ.ప్రభాకరరావు, మక్కువ-జిల్లా మత్స్య శాఖ అధికారి వి.తిరుపతయ్య, పార్వతీపురం-డిఎల్‌డిఓ ఎన్.రమేష్ రామన్, కొమరాడ-భూగర్భ జల శాఖ అధికారి ఎ.రాజశేఖర్‌రెడ్డి, సీతానగరం-జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, సాలూరు-డిఆర్‌డిఎ పీడీ వై.సత్యంనాయుడు, పాలకొండ-జిల్లా పశుసంవర్థకశాఖ దికారి ఎస్.మన్మధరావు, వీరఘట్టం-జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయి కృష్ణచైతన్య, గుమ్మలక్ష్మీపురం-ఐసీడీఎస్ పీడీ ఎం.ఎన్.రాణి, కురుపాం-పీడీ డ్వామా కె.రామచంద్రరావు, సీతంపేట-జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం.డి.గయాజుద్దీన్, భామిని-సీతంపేట గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఎం.అన్నాదొర, జియ్యమ్మవలస-జిల్లా గ్రామపంచాయతీ అధికారి టి.కొండలరావులను నియమించినట్లు పేర్కొన్నారు.

### మున్సిపాలిటీ ప్రత్యేక అధికారులు వీరే...

సాలూరు మున్సిపాలిటీ-జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి డి.మంజులవీణ, పార్వతీపురం మున్సిపాలిటీ-అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కె.రామకృష్ణారావు, పాలకొండ మున్సిపాలిటీ-జిల్లా పట్టు పరిశ్రమల అధికారి ఎ.వి.సల్మాన్‌రాజులను నియమించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

## మాస్టర్ శిక్షకులు ఆధ్వర్యంలో ఏటీఎం మోడల్ నమూనా

**కొత్తూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం గూనభద్ర గ్రామంలో ప్రకృతి వ్యవసాయ ఉత్తమ రైతు అంపిలి బుచ్చిబాబు మరియు కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఎటిఎం మోడల్ నమూనా వేసినట్లు మాస్టర్ శిక్షకులు స్థానిక విలేకర్లకు ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నమూనాలో 365 రోజులు కూడా 3 ప్రధాన పంటలుగా వేస్తూ అదనంగా నాలుగు రకాల కూరగాయలు, నాలుగు రకాల ఆకు కూరలు, మూడు రకాల దుంపజాతి, నాలుగు రకాల తీగజాతి, నాలుగు రకాల చిన్న పండ్ల జాతులు, రెండు రకాల ఎర మరియు రక్షక పంటలు వేసుకోవచ్చని తెలియజేశారు. అలాగే ఈ నమూనా వలన నిరంతరం ఇంటికి సరిపడా కూరగాయలు మరియు రైతులకు అదనపు ఆదాయం, ఆరోగ్యం అభిస్తాయని ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. దీంతో పాటు వివిధ రకాల పంట వలన జీవ వైవిధ్యం పెరుగుతుందని రైతులకు సూచించారు. కార్యక్రమంలో కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, మోడల్ మేకర్ జగన్, ఉత్తమ రైతు బుచ్చిబాబు, యూనిట్ ఇన్‌చార్జులు రవి, ఐసిఆర్‌పిలు ముఖలింగంతో పాటు పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు హాజరయ్యారు.


ఆర్.సి.నెం.190/2015-ఎ1, తేది : 04-12-2024, పాలకొండ నగర పంచాయితీ

**బహిరంగ వేలం ప్రకటన**

పాలకొండ నగర పంచాయితీకి సంబంధించి ఎలక్ట్రికల్ ఫ్యూజ్ కాల్ ఆఫీసు దగ్గర గల దుఖాన సముదాయములో గల 11 షాపుల్లో షాపు నెం:1, 4, 5, 6 & 7 గల షాపులను మూడు సం.లు కాలమునకు లీజుకు ఇచ్చుటకు మరియు నగర పంచాయితీకి చెందిన పాత ఇనుము & ప్లాస్టిక్ మెటీరియల్స్ విక్రయించుటకు గాను తేది: 09-12-2024 నాడు ఉదయం గం.11.00లు నుండి నగర పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఈ దిగువ సంతకముదారు సమక్షంలో గానీ లేదా వారి అనుమతి పొందిన అధికారి సమక్షంలో గానీ బహిరంగ వేలం నిర్వహించబడును.

| వేలం వివరము | సర్కారువారి పాటగా నిర్ణయించబడిన మొత్తం | ధరావత్తు |
|---|---|---|
| షాపు రూములు (4 నెం.లు) | రూ.2,524/- (షాపు ఒక్కింటికి ప్రారంభ ధర) | రూ.2,500/- |
| పాత ఇనుము (10 టన్నులు) & ప్లాస్టిక్ (180 కేజీలు) | రూ.64,980/- (పాట ప్రారంభ ధర) | రూ.3.250/- |

పైన తెలిపిన వివరములు ప్రకారం బహిరంగ వేలం నిర్వహించుబడును, వేలంలో పాల్గొనదలచిన వారు తేది: 07-12-2024 సాయంత్రం లోగా రూ.50,000/-లు విలువకు తక్కువ లేకుండా సాల్వెన్సీ సర్టిఫికేట్ మరియు నోడ్యూస్ సర్టిఫికేట్ సమర్పించవలెను, షాపుల వేలంపాటలో ఖరారుకాబడిన అద్దె రేటు ననుసరించి మూడు నెలలు అద్దెను (18% GST అదనం) డిపాజిట్టుగా చెల్లించవలసియున్నది. నగర పంచాయితీకి బకాయిలు ఉన్నవారు పాటలో పాల్గొనుటకు అనర్హులు, ఇతర వివరములకు కార్యాలయ పనివేళలలో సంబందిత విభాగం అధికారులను నేరుగా సంప్రదించి తెలుసుకోవచ్చును.

కమీషనర్
పాలకొండ నగర పంచాయితీ

# ఇంట్లో దుమ్ము చేరకూడదు..




ఢిల్లీలో గాలి నాణ్యత పూర్తిగా పడిపోయింది. 500 కంటే ఎక్కువ ఎయిర్ క్వాలిటీ(లతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ బయటకు వచ్చే పద్ధతి నడుస్తోంది ఆంట్లో ఉన్నా కాలుష్యం కోరలు చాస్తోంది. కానీ ఒక ఇల్లు మాత్రం స్వచ్ఛమైన గాలితో ఉంది. హిమాచల్ ప్రదేశ్ కొండల్లో కున్నా నాణ్యమైన గాలితో బలవంతులతో ఇప్పుడిప్పుడే నెత్తింట వైరలవుతోంది. సస్టైయినబిలిటీకి చిరునామాగా మట్టి లేకుండా వర్మీ కంపోస్ట్, ముందే వేసవిలోనూ పెంచారు70 ఏళ్ల వినోకార్క క్యాన్సర్, ఎలాంటి రసాయన ఎరువులు పురుగు మందులేని కూరగాయలను పండించుకోవాలనుకున్నారు. అందుకోసం పర్యావరణహిత అశ్వాని ఎంపిక చేస్తారు. చేపలు, మొక్కల పెంపకాన్ని అనుసంధానించారు. చేపల ట్యాంకుల్లోని వీక్లీ సైన్ ద్వారా మొక్కలకెళ్లే ఏర్పాటు చేశారు. దానితో చేపలు విసర్జించిన అమోనియాను మొక్కలు గ్రహించిన నీరు శుద్ధి అవుతుంది. ఈ నీరు తిరిగి మళ్లీ వేసల ట్యాంకుల్లోకి వెళ్లేలా చేశారు. దాంతో చేపలూ ఆరోగ్యంగా పెరుగుతాయి. మొక్కలకీ సహజ ఎరువు లభ్యమవుతుంది. అప్పుడు మేం బయటనుంచి ఏమీ కొవడం లేదు. మా ఇంట్లో పండినవే వండుకుంటున్నాం. పైగా ఈ మొక్కల వల్ల మా ఇంట్లో 'దుమ్ము కూడా చేరదు' అంటారు రౌర్ పైగా వర్షపునీటిని నిల్వచేసి తిరిగి బాడుకునేలా ఇంటిని డిజైన్ చేయించు కున్నారు. నేడుగా సూర్యరశ్మి అవసరం లేని మొక్కలకు యూవీ కాంతి ఏర్పాటైంది. చివరకు చేపలకు వేసే ఆహారం కూడా స్వయంగా తయారు చేసుకుంటున్నారు పాలకూర, కేట్, సెలరీ, పుదీనా, లెట్యూస్,.. వంటి గ్రీన్ వాటిని హౌస్ నూ, నారింజ, నిమ్మ, బరాణి, టొమాటో, బీన్స్, మిర్చి... వంటి పండ్లూ కూరగాయలను మిద్దె మీద పండించుకుంటున్నారు. అలాగని కేవలం మొక్కల పెంప కానికే పరిమితం కాలేదీ జంట. ప్రతి ఆదివారం షెఫ్ అవతారమెత్తేస్తారట. ఆసక్తి ఉన్నవాళ్లని 'పాప్ అప్ లాండ్'కి ఆహ్వానించి ఫ్రెంచ్, లెబనీస్, జపనీస్ వంటకాలు వండి వడ్డిస్తుంటారు. వంటకాలు ఉన్నా ఆ ఇంటిని చూడామనీ కాసేపయినా స్వచ్ఛమైన గాలిని పీల్చుకుందామనీ చాలామంది వస్తున్నారట.వారికి తెలిసినదాన్ని నలుగురితో పంచుకోవాలన్న ఆసక్తితో కౌర్ ద్వయం మొక్కల పెంపకంపై ఆన్‌లైన్‌లో క్లాసులూ ఉన్నాయి.చాలామంది యువత మాకంత టైం లేదు అంటుంటారు. కానీ ముందు ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టండి. తీరిక, ఆసక్తి అవే దొరుకుతాయి" ఆక్వాపోనిక్స్ పట్ల అందరికీ అవగాహన కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. కౌర్. అందుకే ఎడారిలో ఒయాసిస్సులా పొగచూరిన ఢిల్లీలో హాయిగా ఊపిరి తీసుకుంటోంది! ▫

# ఆత్మవిశ్వాసమే విజయానికి కారణం..



**హాయిగా ఆడిపాడే వయసులో... విద్యుదాఘాతానికి గురైంది. ఆ ప్రమాదం ఆ చిన్నారిని చక్రాల కుర్చీకే పరిమితం చేసింది. అలాగని కుంగిపోలేదు. అంతులేని ఆత్మవిశ్వాసంతో చిత్రకళలోనూ ఆటల్లోనూ రాణించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో అవార్డులెన్నో అందుకుంది. తాజాగా 'వరల్డ్ బౌసియా ఛాలెంజర్ 24'లో పాల్గొని రెండు రజత పతకాలు సాధించి అందరికీ స్ఫూర్తిగా నిలిచిన పరితా ద్వివేదీ కథ ఇది:**

నాన్న ఆర్మీ ఉద్యోగి. అమ్మ గృహిణి, మాది యూపిలో కాన్పూర్. నాకు ఇద్దరు చెల్లెళ్లు, తమ్ముడు. నాకు నాలుగేళ్లప్పుడు ఓరోజు మావయ్య ఇంటికి వెళ్తా అక్కడ పిల్లలందరితో కలిసి ఆరుబయట ఆడుకుంటూ పైనుంచి వేలాడుతున్న ఓ వైర్ని టచ్ చేయడంతో స్పృహ కోల్పోయానట. అది హై టెన్షన్ ఎలక్ట్రిక్ వైర్ కావడంతో కరెంట్ షాక్ కొట్టింది. దాంతో నా రెండు చేతులతోపాటు ఎడమకాలు మోకాలి వరకూ విద్యుదాఘాతానికి గురై పూర్తిగా కాలిపోవడంతో వాటిని డాక్టర్లు చూసి తొలగించారు. మెలకువ వచ్చి చేతులు, ఒక కాలు సగభాగం లేదు రోజుల తరబడి ఏడుస్తూనే ఉన్నానట. ఒంటరిగా ఉంటున్న నన్ను అమ్మానాన్న స్కూల్లో చేర్చాలనుకున్నారు. దాంతో ముందుగా అమ్మ నాకు పాదంతో ఎలా రాయాలో నేర్పించింది. అలా అమ్మ ధైర్యాన్నిచ్చింది. అందరిబాబు.ఇంట్లో ఎవరూ నన్ను దివ్యాంగురాలిగా చూడకుండా అందరిలానే చూసేవారు. తోబుట్టువులతో కలిసి సాధారణ పాఠశాలలోనే చదువుకున్నా. అమ్మ నా పనులన్నీ ఎలా చేసుకోవాలో నేర్పించేది. కాకపోతే వాళ్లంతా చేతులతో చేస్తే నేను నా కాలితో చేసేదాన్ని. దీనికోసం ఎంతో సాధన చేసేదాన్ని. అటు చదువు, ఇటు నా వ్యక్తిగత పనుల విషయంలోనూ నాతో నేనే పోటీ పడేదాన్ని. ప్రతి చిన్న పనీ నాకు ఛాలెంజే అయినా నేర్చుకుని అందరితో సమానంగా ఉండేదాన్ని. ఓసారి స్కూల్లో బొమ్మలపోటీ పెడితే నాకూ వేయాలనిపించింది. అదే ఇంటికొచ్చి అమ్మతో చెబితే పాదంతో పెన్సిల్ పట్టుకోమంది. క్రమేపీ నోటితోనూ పెన్సిల్ పట్టి బొమ్మలు వేయడం నేర్చుకున్నా ఎంతో సాధన చేశా. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. బాల్యం నుంచి వేసిన పెయింటింగ్‌లకు అవార్డులెన్నో వచ్చాయి. అలహాబాద్ విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ డిగ్రీ చేశా. చదువులో దివ్యాంగ కోటతో కాకుండా మెరిట్ తోనే సీటు సాధించేదాన్ని. ఇదంతా అమ్మ అందించిన ఆత్మవిశ్వాసమే. నాకొచ్చిన చిత్రకళను పేద పిల్లలకెందరికో నేర్పిస్తున్నా


**ఉద్యోగిగా...** నా సాధన ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా" నన్ను ఆ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ తీసుకుంది. అంతేకాదు, అక్కడే హార్టికల్, హౌసీ. కాల్‌సెంటర్ విభాగాలకు



ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించింది. నన్ను అంతా ఆఫీస్‌లో 'మిస్ పర్ఫెక్ట్' అంటుంటారు.

**కళలో... క్రీడలో ..** చిత్రకళలో బాల్యం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవార్డులెన్నో అందుకుంది. అయితే అన్నింటిలోకి 2006లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్కలాం చేతులమీదుగా 'బాల' పురస్కారం ఎంతో ఆనందాన్ని కలిగించింది. అలాగే నా సాధనకు వచ్చిన మైండ్ ఆఫ్ స్టీల్ పురస్కారానికి ఓ మహిళగా గర్విస్తున్నా. ఓసారి స్నేహితుల ద్వారా విని 'బౌసియా' క్రీడ నేర్చుకోవాలనిపించింది. రెండు ఇనుపరాడ్ల మధ్య టెక్నికల్గా అమర్చే బాల్ను చిన్న ఊచతో కదిలించి దూరంగా వెళ్లేలా చేయాలి. నోటితోనే ఊచను కదల్చడం సాధన చేశా. 2022లో శిక్షణ తీసుకుని గోవా టోర్నమెంట్ పాల్గొని స్వర్ణం అందుకున్నారు. ఆ తరవాత మధ్యప్రదేశ్‌లో 8వ బౌసియా నేషనల్ జూనియర్ ఛాంపియన్ షిప్ వెండి పతకం, వరల్డ్ బ్రౌసియా చాలెంజర్2024లో మనదేశం తరపున రెండు రజత పతకాలు సాధించా. గత ఏడాదే నాకోసం వైద్యులు కృత్రిమకాలు తయారు చేసి ఇవ్వడంతో అందరిలా అడుగులు వేయగలుగుతున్నా. గతం ముఖ్యమని భావించా నన్ను నేను నేటి కోసం నిరంతరం సాధన చేస్తుంటా. ▫

# అతివలకు బొట్టుహారం!



ధగధగలాడే నగ... అమ్మాయి మెడలోకి చేరిందంటే చాలు... దాని అందం రెట్టింపు అయిపోతుంది. అందుకే, తరలెన్ని మారినా మగువలకు వాటిపై ఇష్టం తరగదు. అలాగని ఎప్పుడూ ఒకేరకంగా ఎంచుకుంటే ఏం బాగుంటుంది చెప్పండి? కాలంతో పాటు వచ్చే కొత్తదొాన వాటిలో కనిపించాలి. పాతవే అయినా నయా లుక్ మెరిపించాలి అంటోంది ఈతరం. వారి ఆలోచనలకు తగ్గట్లే వైవిధ్యంగా డిజైన్ చేసి ఇస్తున్నారు. అలాంటిదే ఈ బొట్టుహారం ట్రెండ్ కూడా. ఇంతకీ ఇవేంటనేగా... ఒకప్పుడు హారానికో, నెక్లెస్కో... పెండెంట్లలా వేలాడిన బొట్టు బిల్లలు ఆ తర్వాత కాలంలో బొట్టు మాలలుగా మారాయి. ఇప్పుడు వరుసల్లో పేర్చి హారంగా తీసుకొచ్చారు. వీటిలో అచ్చంగా బంగారంతో చేసినవే కాదు... రాళ్లూ, నవరత్నాలు పొదిగినవీ, రకరకాల ఆకృతుల్లో తీర్చిదిద్దినవి చాలానే ఉన్నాయి. వీటిని వేసుకుంటే ఆడంబరంగానే కాదు... నిండుగానూ కనిపించొచ్చు. అలాంటివే ఈ డిజైన్లన్నీ! మ మీకేం నచ్చాయి?





ఫ్యాషన్ ఫ్యాషన్







# పోట్లాటలు వీటిపైనే..

దాదాపు ప్రతి ఇంట్లోనూ ఇవి ఉంటాయి

అలూమగల మధ్యనే కాదు, తల్లిదండ్రులూ, పిల్లల మధ్య వస్తుంటాయి. ఇవి చేని గురించి ఉంటాయనేదానిపైన అమెరికాలో ఓ పరిశోధన చేశారు. ఇంట్లో 417 ఏళ్ల మధ్య వయసు పిల్లలు ఒక్కరైనా ఉన్న 593 మంది తల్లిదండ్రులపైన ఈ అధ్యయనం చేశారు. కమ్యూనికేషన్ సరిగ్గా లేకపోవడమే అలూమగల మధ్య వాదనలకు ప్రధాన కారణమట. ఆపై వారి భావోద్వేగాలు, పిల్లల



పెంపకం, ఇంటి పనులు, ఆర్థిక అంశాలు.. దోహదపడుతున్నాయి. గత యాభయ్యేళ్లలో ఎన్నో సంస్కృతీ సంప్రదాయాలు, సాంకేతికంగా మార్పులు వచ్చినా దంపతుల మధ్య పోట్లాటలకు కారణాలు మాత్రం మారలేదట. దీన్నిబట్టి భార్యాభర్తల అన్యోన్యతకు అవసరమయ్యే ప్రాథమిక అంశాలను అర్థం చేసుకోవచ్చని చెబుతున్నారు. అధ్యయన కర్తలు. తల్లిదండ్రులుటీనేజర్ల మధ్య చూస్తే... ఇంటి పనులు, గది శుభ్రత, సాంకేతిక అంశాలు, ఫోన్ వినియోగంపై వాదనలు ఉంటాయట. త్వరగా నిద్రకు ఉపక్రమించకపోవడం, నచ్చవంటూ ఆహారంలో కొన్నింటిని వదిలేయడం.. లాంటివి చిన్న పిల్లలతో వాదనలకు దారి తీస్తున్నాయట. చదువు, ఆర్థిక పరిస్థితి, వయసు.. లాంటివాటితో సంబంధం లేకుండా అన్ని ఇళ్లలోనూ ఇవి సాధారణంగా కనిపిస్తాయంటున్నారు. కుటుంబాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటే, ఇంట్లో పోట్లాటలు తగ్గి, బంధాలు మరింత దృఢమవుతాయంటున్నారు పరిశోధకులు. ▫

## చెలి చిట్కా

- వావిం టాకు పావుతులం మిరియాలు పావు తులం నూరి మూడు రోజులు రెండుపూటలా పుచ్చుకొనిన పచ్చకామెర్లు తగ్గును. చప్పిడి పత్యం.
- నూనె తెలగపిండి బెల్లం, జిల్లేడుపాలు సమపాళ్ళకలిపి యిచ్చిన పిచ్చికుక్క కాటుతగ్గి విషము హరించును.

▫

# మీ భర్తను మార్చుకోండి !



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** మీ భర్తను మార్చుకోండి కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు. అప్పుడు ప్రేమ అంటూ వెంటబడ్డారు. నేను కాదంటే చచ్చిపోతానని ప్రాధేయపడ్డారు. ఆయన తీరు చూసి దేవదాసుకంటే గొప్ప ప్రేమికుడని భావించాను. నేను కాదంటే మందుకు బానిసై బతుకు భారం చేసుకుంటారని భ్రమించాను. ఇప్పుడు తాగివచ్చి బెల్టుతో కొడుతున్నారు. అడ్డు వచ్చిన అమ్మా, నాన్నలకు దెబ్బలుతప్పడం లేదు. రెవెన్యూ డిపార్టుమెంటులో పనిచేస్తున్నందున లంచాలు బాగా వస్తుంటాయి. అక్రమ సంపాదనతో రోజు తాగి ఇంటికి వస్తున్నారు. మాట్లాడితే ఎదురు మాట్లాడుతావా అంటూ కొడుతారు. మాట్లాడకపోతే తాను అంటే నిర్లక్ష్యమా అంటూ కొడుతారు. అంటే ఏది చేసినా ఏమిమాట్లాడినా తిట్లుదెబ్బలు తప్పడం లేదు. నేను బి.టెక్ పాసయ్యాను. ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. నా వయస్సు 23 ఏళ్ళు. మావారు రెవెన్యూ డిపార్ట్‌మెంటులో పనిచేస్తునందున, ఆఫీసు పని మీద పలుసార్లు ఆయనను కలవవలసివచ్చింది. అతను డిగ్రీ చదివి కాంపిటీటివ్ పరీక్ష పాసై ఉద్యోగం సంపాదించారు. ఆయన వయస్సు 25 ఏళ్ళు. ఆయనను కలిసే క్రమంలో సాన్నిహిత్యం పెరిగి ప్రేమగా మారింది. అయితే కులం వేరు కావడంతో మా అమ్మా నాన్న పెళ్ళికి సమ్మతించలేదు. దీనితో ఆయన నన్ను ప్రాధేయపడటం ప్రారంభించారు. నేను కాదంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారు. ఒక రోజు తాగి తూలుతూ నా వద్దకు వచ్చి పడ్డాడు. దీనితో నా మనసు కరిగి పోయింది. నా కోసమే ఆయన తపిస్తున్నారని, కాదంటే దేవదాసులా మారిపోతారని భయపడ్డాను. మా అమ్మ నాన్నలను కాదని ఆతనితో వెళ్ళిపోయి గుడిలో పెళ్ళి చేసుకున్నాను. మా పెళ్ళి జరిగిన ఏడాదిన్నర కావస్తున్నది. మూడు నెలలు మా కాపురం బాగానే ఉంది. రాను రాను నరక ప్రాయంగా మారింది. ఇప్పుడు ఏమి చేయాలో అర్థం కాకుండా ఉంది. ఆయనను వదిలి విడాకులు తీసుకుందామంటే అందరిలో హేళనపాలు కావాల్సి వస్తుందని భయమేస్తున్నది.కలిసి ఉండాలంటే నరకం కనిపిస్తోంది. దీంతో నిద్రాహారాలకు దూరం అవుతున్నాను. డిప్రెషన్‌లోకి జారుకుంటానేమో అన్న భయం వేస్తోంది. ఈ దశలో నాకు సరైన మార్గదర్శనం చేయగలరు.

- ఒక సోదరి, విజయవాడ.



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. మీ భర్త తాగుడు వ్యసనానికి బానిసఅయ్యారు అనడంలో సందేహం లేదు. మీ పరిచయానికి ముందునుంచే ఆయనలో వ్యసనం ఉంటుంది. కొందరిలో తాగిన తరువాత శాడిజం లేదా సైకోసిస్ లక్షణాలు కనిపిస్తాయి. ఆ సమయంలో హింసాత్మకంగా ప్రవర్తిస్తారు. కాబట్టి ఆయన పట్ల సానుభూతితో ఆలోచించి, క్షమించి మార్చడానికి ప్రయత్నం చేయండి. మీరు ఆయనను వదిలిపెట్టినా, విడాకులు ఇచ్చినా సమస్య పూర్తిగా పరిష్కారం కాదు. అదిమీకు కూడ కొత్త సమస్యగా మారే అవకాశం ఉంది. ఆయన పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉంది. కాబట్టి ఆయనను మార్చుకోవడమే ఉత్తమ పరిష్కార మార్గం. ఆయనను అనునయంతో ఒప్పించి వ్యసన విముక్తి ( డి-అడిక్షన్) కేంద్రంలో చేర్పించండి. అక్కడ సైకియాట్రిస్టు ఉంటే మంచిది లేకుంటే విడిగా సైకియాట్రిస్టును కలిసి చికిత్స చేయించండి. ఒక విధంగా చెప్పాలంటే వ్యసనం కూడ ఒక మానసిక రుగ్మతే మీ వారిలో దీనితో పాటు మరికొన్ని విపరీత లక్షణాలు ఉన్నాయి. వ్యసనం మాన్పించడంతోపాటు చికిత్స చేయిస్తే ఆయనలో మార్పు తప్పకుండా వస్తుంది. ముందు మీరు మానసిక దృడత్వం, ఆత్మ విశ్వాసం పెంచుకుని సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోండి. ▫

వ్యథ

# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లియర్‌గా, రంగులతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.
Gmail: cheli@vaartha.com

# అరటి పొరటు



**కావలసిన పదార్థాలు :** కూర అరటికాయలు: రెండు, పచ్చికొబ్బరి తురుము: అర కప్పు, నూనె: రెండు టేబుల్ స్పూన్లు, ఆవాలు: అర టీస్పూన్, ఇంగువ: చిటికెడు, మినుప పప్పు, శనగ పప్పు: ఒక టీస్పూన్ చొప్పున, పసుపు: పావు టీస్పూన్, ఎండు మిర్చి: రెండు, పచ్చిమిర్చి: ఒకటి, అల్లం: అంగుళం ముక్క, ఉల్లిగడ్డ: ఒకటి, ఉప్పు: తగినంత, కారం: ఒక టీస్పూన్, కొత్తిమీర తురుము: కొద్దిగా, నిమ్మరసం: రెండు టీస్పూన్లు.

**తయారీ విధానం :** ముందుగా అరటి కాయలను ఉడికించి పొట్టుతీసి సన్నగా తురుముకోవాలి. పాన్‌లో నూనె వేడయ్యాక ఆవాలు, మినుప పప్పు, శనగ పప్పు, ఎండుమిర్చి, సన్నగా తరిగిన అల్లం, ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి వేసి దోరగా వేయించాలి. అన్నీ బాగా వేగాక అరటి తురుము, కారం, ఉప్పు, పసుపు, ఇంగువ వేసి కొద్దిగా నీళ్ల చల్లి మూతపెట్టి సన్నటి మంటపై అయిదు నిమిషాలపాటు మగ్గించాలి. చివరగా కొబ్బరి తురుము, నిమ్మరసం, కొత్తిమీర తురుము వేసి బాగా కలిపితే వేడివేడి అరటి పొరటు సిద్ధం. ▫


# శ్రద్ధా భక్తి బఢావో..

కాకడ ఆరతి మొదలు పెట్టక ముందే సాయినాథునికి ముచ్చటగా మూడు గీతాలు వినిపిస్తారు. ఆ మూడు గీతాలలో చివరది 'ఓం జయ జగదీశ హరే' అనే గీతం. ఈ గీతాన్ని భారతదేశంలో వినని వారుండరు అంటే అతిశయోక్తి కానే కాదు. దేవాలయాలలోనే కాదు. మందిరాలలోనే కాదు, గృహాలలో కూడా ఈ గీతం వినిపిస్తుంది. అతి కొద్ది మార్పు చేర్పులతో లక్ష్మీ, శివ మొదలైన దైవాలకు అనుగుణంగా వర్తింప చేసేటట్లు మార్చి ఆరతి ఇస్తాయి. దైవం ఏ రూపంలోనున్నా ఒకడే గదా !



ఆధ్యాత్మికం

ఈ గేయ రచయిత మరణశయపై ఉన్నాడు. అప్పుడు ఆయన భారత దేశంలో హిందీ రచయితలు ఇద్దరున్నారు. నేటి నుండి ఒక్కరే ఉంటారు. అని తాను ఒక సుప్రసిద్ధ హిందీ రచయితగా మాట్లాడాడు. అలా ఆయన మాట్లాడటం గర్వం, అహంకారాలతో కూడినది కాదు. అది సత్యమే అంటారు. ఎందరో సాహితీ వేత్తలు.



ఆ గేయ రచయిత పేరు శ్రీ శ్రద్ధారాం ఫిల్లౌరి. ఆయన మరణించినా ఆయన కీర్తి అజరామరమే. ఆయన 24 జూన్ 1881లో జన్మించారు. జన్మతః హిందువు. సిక్కు మతస్థురాలు ఆయన సతీమణి. శ్రీ శ్రద్ధారాం హిందీ సాహిత్యంలో తనదంటే ఒక స్థానాన్ని ఏర్పరచుకున్నాడు. హిందీ భాషలోని మొదట నవల 'భాగ్యవతిని రచించాడాయన. అసలు విషయం అదే కాదు. ఈ నవలను పెండ్లి అయిన తర్వాత కూతురుకు సారెగా ఇచ్చి పంపేవారు పుట్టింటి వారు. అంతటి గొప్ప నవల అది. శ్రీ శ్రద్ధారాం సంస్కారవంతుడు. ఆడ శిశువు పుట్టటం నేరం కాదని, ఆడ మగ శిశువులకు తేడా ఏమీ ఉండదని ఆయన అందరికి ఉద్బోధ చేసేవాడు. పాఠకులను ఉత్తమ సంస్కారవంతులుగా చేసే సంస్కారం ఈ శ్రద్ధా రాంది. ఇంకా, ఈయన రచించిన పంజాబీ బాత్ చిత్' అలవాటి బ్రిటిష్ హమాంలోని ఐసిఎస్ అధికారులకు అది పరీక్ష గ్రంథం. శ్రీ శ్రద్ధారాల ఫిల్లౌరి గీతం 'ఓం జయ జగదీశ వారే'.. అనేక చలన చిత్రాలలో కూడా చోటుర దక్కించుకుంది. జగదీశ హారే.. అనేక చలన చిత్రాలలో కూడా చోటు దక్కించుకుంది. జగదీశుని మనసారా కీర్తించే ఆ గీతాన్ని విని, మనం ఆ రచయిత శ్రీ శ్రద్ధారాం ఫిల్లౌరిని మనసారా స్మరిద్దాం. ▫

- యం.పి.సాయినాథ్

# 'డాకు మహారాజ్' షూటింగ్ పూర్తి



అపజయమెరుగకుండా వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, ప్రతి చిత్రంతోనూ ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తున్నారు. బాలకృష్ణ తన తదుపరి చిత్రం డాకు మహారాజ్‌ను బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో చేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. కేవలం ప్రకటనతోనే డాకు మహారాజ్ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ప్రచార చిత్రాలతో ఈ చిత్రంపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన టైటిల్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నందమూరి అభిమానులతో పాటు, సాధారణ ప్రేక్షకుల్లోనూ ఈ సినిమా చూడాలనే ఆసక్తి రోజురోజుకి పెరుగుతోంది. తన చిత్రాలలో కథానాయకులను సరికొత్తగా చూపించడంలో దర్శకుడు బాబీ కొల్లి దిట్ట. బాలకృష్ణ కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో రూపొందుతోన్న డాకు మహారాజ్‌లోనూ, బాలకృష్ణను మునుపెన్నడూ చూడని కొత్త అవతారంలో దర్శకుడు బాబీ చూపిస్తున్నారు. టైటిల్ టీజర్‌లో బాలకృష్ణ సరికొత్త లుక్, అద్భుతమైన విజువల్స్ కట్టిపడేశాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ భారీతనం కనిపించింది. యాక్షన్ సన్నివేశాలు, సంభాషణలు, నేపథ్య సంగీతం ఇలా ప్రతిదీ ఉన్నత స్థాయిలో ఉన్నాయి. థియేటర్లలో ప్రేక్షకులను సరికొత్త అనుభూతిని అందించే భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌ను అందించబోతున్నట్లు, టీజర్‌తోనే వాగ్దానం చేశారు దర్శకుడు బాబీ. తాజాగా డాకు మహారాజ్ చిత్రీకరణ పూర్తయిందని నిర్మాతలు ప్రకటించారు. ముందుగా ప్రకటించినట్లుగానే సంక్రాంతి కానుకగా చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డాకు ఇన్‌యాక్షన్ పేరుతో చిత్రీకరణ సమయంలోని ఒక ఫొటోని విడుదల చేశారు నిర్మాతలు. ఆ ఫొటోలో దర్శకుడు బాబీ కీలక సన్నివేశం గురించి వివరిస్తుండగా, బాలకృష్ణ శ్రద్ధగా వింటూ కనిపించారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సంచలన స్వరకర్త ఎస్.థమన్ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ ఛాయా గ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా, ఎడిటర్‌గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు. డాకు మహారాజ్ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.

# వచ్చే యేడాదే మెగాస్టార్, నాని సినిమా

గొప్ప విజన్‌తో స్క్రిప్ట్‌లను ఎంచుకునే అసాధారణ సామర్థ్యం గల మెగాస్టార్ చిరంజీవి, తన ప్రముఖ కెరీర్‌లో ప్రతిభావంతులు, డెబ్యుటెంట్ ఫిల్మ్ మేకర్స్‌తో పనిచేశారు. ప్రామెసింగ్ ఫిల్మ్ మేకర్స్‌ని గుర్తించి, వారి ఎదుగుదలకు దోహదపడం మెగాస్టార్ స్పెషాలిటీలో ఒకటి. చిరంజీవి తన నెక్స్ట్ ప్రాజెక్ట్ మెగాస్టార్‌కి వీరాభిమాని అయిన అత్యంత ప్రతిభావంతుడైన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో చేస్తున్నారు. ఇది ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. తొలి చిత్రం దసరాతో భారీ బ్లాక్‌బస్టర్‌గా ఇచ్చిన దర్శకుడు, భారీ కమర్షియల్ విజయాన్ని సాధించడమే కాకుండా, అనేక ప్రతిష్టాత్మకమైన అవార్డులను గెలుచుకుని ప్రశంసలు పొందారు. అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌ని అనౌన్స్ చేశారు. శ్రీకాంత్ ఓదెల, మెగాస్టార్‌తో తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను చేపట్టడంతో ఈ కొలాబరేషన్ మరో స్థాయికి చేరింది. నేచురల్ స్టార్ నాని అనానిమస్ ప్రొడక్షన్స్ సమర్పణలో ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. విడుదలైన అఫీషియల్ పోస్టర్ చిరంజీవి పాత్ర ఇంటెన్స్ తెలియజేస్తూ సినిమా పవర్ ఫుల్ నేచర్‌ని ప్రజెంట్ చేస్తోంది. పోస్టర్‌లోని అద్భుతమైన ఎరుపు రంగు థీమ్ కథకు ప్రధానమైన వైలెన్స్‌ని సూచిస్తుంది. ఈ కోలబారేషన్ హై-ఆక్టేన్, థ్రిల్లింగ్ సినిమాటిక్ అనుభూతిని కలిగిస్తుంది. ఇది చిరంజీవికి మోస్ట్ వైలెంట్ మూవీ కానుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నేచురల్ స్టార్ నానితో తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రం పూర్తయిన తర్వాత ఈ చిత్రం సెట్స్ పైకి వెళ్లనుంది. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. తారాగణం: మెగాస్టార్ చిరంజీవి. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: శ్రీకాంత్ ఓదెల, నిర్మాత: సుధాకర్ చెరుకూరి. బ్యానర్: ఎస్ఎల్‌వి సినిమాస్ సమర్పణ: నాని అనానిమస్ ప్రొడక్షన్స్, పీఆర్వో: వంశీ శేఖర్.



## ఆ రెండు సినిమాలతో ప్రేక్షకులకు మరింత దగ్గరవుతా..

రెబెల్ స్టార్ ప్రభాస్‌తో రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు వంటి ప్రెస్టీజియస్ మూవీస్‌లో నటిస్తోంది బ్యూటిఫుల్ హీరోయిన్ నిధి అగర్వాల్. ఈ నేపథ్యంలో ఆమె ఆస్క్ నిధి పేరుతో ఛాట్ చేసింది. పర్సనల్, కెరీర్ విషయాలపై నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. మూవీ లవర్స్, అభిమానులు నిధి అగర్వాల్‌కు ప్రశ్నలు పంపించేందుకు ఆసక్తి చూపించారు. ప్రభాస్‌తో కలిసి నటిస్తున్న రాజా సాబ్ సినిమా సెట్‌లో ఎంతో సరదాగా పనిచేశామని, ఈ మూవీ టీమ్‌లో ఎంతో డెడికేషన్ ఉందని నిధి అగర్వాల్ తెలిపింది. పవన్ కల్యాణ్‌తో రీసెంట్‌గా ఓ సెల్ఫీతీసుకున్నానని, త్వరలోనే ఆ సెల్ఫీ పోస్ట్ చేస్తానని నిధి ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది. తనకు తెలుగు బాగా మాట్లాడటం వచ్చు అని, కేవలం అందరికీ నమస్కారం అనే బ్యాచ్ కాదని ఫన్నీగా ఆన్సర్ చెప్పింది. పీఆర్ మెయింటేన్ చేయడం తనకు కష్టమైన పనిగా అనిపిస్తుందని పేర్కొంది. నెక్ట్ ఇయర్ తన రెండు మూవీస్ రాజా సాబ్, హరి హర వీరమల్లు రిలీజ్ అవుతాయని, ఆ రెండు చిత్రాలతో నాయికగా ప్రేక్షకులకు మరింత చేరువవుతానని ఆశాభావం వ్యక్తం చేసింది నిధి అగర్వాల్. ఈ రెండు చిత్రాలతో పాటు మరో సర్ ప్రైజింగ్ మూవీ కూడా ఉందని తెలిపింది.


హీరోయిన్ నిధి అగర్వాల్

# 'పా..పా'..ట్రైలర్ లాంచ్



తమిళ బ్లాక్ బస్టర్ మూవీ డా..డా మూవీ తెలుగులో పా.. పా.. టైటిల్‌తో జెకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై, నిర్మాత నీరజ కోట విడుదల చేయబోతున్నారు. డిసెంబర్ 13న ఈ మూవీ ఆంధ్ర, తెలంగాణతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఆసందర్భంగా తాజాగా పా.. పా.. మూవీ ట్రైలర్‌ను క్రేజీ డైరెక్టర్ మారుతి విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. తమిళ సెన్సేషనల్ మూవీ డా..డా తెలుగులో పా.. పా.. పేరిట విడుదలవ్వడం సంతోషంగా ఉందని, ఈ సినిమా తెలుగులోనూ బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయమని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ సబ్జెక్ట్ తెలుగు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందన్నారు. పా.. పా.. చిత్రయూనిట్‌కు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది తమిళంలో డా..డా మూవీ సెన్సేషనల్ హిట్ సాధించింది. కవిన్, అపర్ణ దాస్ ప్రధాన పాత్రదారులుగా, డైరెక్టర్ గణేష్ కె బాబు తెరకెక్కించిన డా..డా చిత్రం తమిళ ఆడియన్స్‌ని విపరీతంగా ఆకట్టుకుంది. కోలీవుడ్ ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్లకు కాసుల వర్షం కురిపించింది. అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సుమారు 30 కోట్లు వసూళ్లు సాధించి బ్లాక్ బస్టర్‌విజయాన్ని నమోదు చేసుకుంది. హార్ట్ టచ్ అయ్యే పాటలు ఈ సినిమాకు మరో హైలైట్ అని చెప్పుకోవచ్చు. ఒకప్పటి పాపులర్ సాంగ్స్ మాదిరిగానే ఈ సినిమా పాటలు స్థిరస్థాయిగా నిలిచిపోవడం ఖాయమని చిత్రయూనిట్ చెబుతోంది. ఈసినిమాలోని పాటలుచాలా హైలెట్‌గా నిలుస్తాయని అన్నారు. తండ్రి కొడుకుల సెంటిమెంట్‌తో తెరకెక్కి తమిళంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన డా..డా చిత్రం పా.. పా.. పేరుతో తెలుగుప్రేక్షకులను కూడా బాగా ఆకట్టుకుంటుందని నిర్మాత నీరజకోట తెలిపారు. భావోద్వేగం, ప్రేమ,కామెడీ.. ఇవన్నీ సరైన స్థాయిలో మిక్స్ చేసిన ఈ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామా.. తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా కనెక్ట్ అవుతుందని, బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంజీఎం సంస్థ నుంచి అచ్చిబాబు విడుదలచేయబోతున్నారని చెప్పారు. ప్రొడక్షన్‌హౌస్: జెకెఎంటర్టైన్మెంట్స్, నిర్మాత: నీరజ కోట, హీరో: కవిన్, హీరోయిన్: అపర్ణాదాస్, నటీనటులు:భాగ్యరాజా, వీటీవీ గణేష్, ఐశ్వర్య,ప్రదీప్‌శక్తి మ్యూజిక్: జెన్‌మార్టిన్ సాహిత్యం: రవివర్మ ఆకుల, పీఆర్వో: కడలి రాంబాబు, అశోక్ దయ్యాల.

# ఈ నెల 27న 'డ్రింకర్ సాయి' విడుదల



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్‌సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్‌బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. డ్రింకర్ సాయి సినిమా రిలీజ్ డేట్ ను మూవీ మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ నెల 27న ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. డ్రింకర్ సాయి టీజర్ తో పాటు రీసెంట్ గా రిలీజ్ చేసిన బాగి బాగి.. లిరికల్ సాంగ్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. డ్రింకర్ సాయి సినిమా యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది.

నటీనటులు: ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజ ప్రజ్వల్, తదితరులు, టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ, ఎస్ఎఫ్ఎక్స్ రఘు వీఎఫ్ఎక్స్: సుమరం రెడ్డి.ఎన్, ఆర్ట్: లావణ్య వేములపల్లి, కొరియోగ్రఫీ: భాను, మోయిన్, డీవోపీ: ప్రశాంత్ అంకిరెడ్డి ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్: లక్ష్మీ మురారి మ్యూజిక్: శ్రీ వసంత్, లిరిక్స్: చంద్రబోస్ పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), ప్రొడ్యూసర్స్: బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్, రచన, దర్శకత్వం: కిరణ్ తిరుమల శెట్టి.




# బెల్లంకొండ సురేష్‌కు నిర్మాతగా 25 యేళ్లు పూర్తి



నిర్మాతగా జర్నీ స్టార్ట్ చేసి 25 ఏళ్లు అయ్యింది. ఇండస్ట్రీలో నిర్మాతగా 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇది వండర్ ఫుల్ జర్నీ. ఇది నాకు 57వ బర్త్ డే. 2015లో గంగ రిలీజై సూపర్ హిట్ అయ్యింది. తర్వాత సినిమా చేయలేదు. మళ్ళీ ఏప్రిల్ నుంచి ప్రాజెక్ట్స్ స్టార్ట్ చేస్తున్నాను అన్నారు ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్. నిర్మాతగా ఇండస్ట్రీలో సక్సెస్ ఫుల్‌గా 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు బెల్లంకొండ సురేష్. అలాగే గురువారం (డిసెంబర్ 5) ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా విలేకరులు సమావేశంలో తన సినీ జర్నీ గురించి, చేయబోయే ప్రాజెక్ట్స్ గురించి పనులు విశేషాల్ని పంచుకున్నారు.

**నిర్మాతగా 25 ఏళ్ల జర్నీ ఎలా అనుభూతిని ఇచ్చింది?**

ఇది వండర్ ఫుల్ జర్నీ. 25 ఏళ్లలో 38 సినిమాలు చేశాను. ఈ జర్నీ పట్ల చాలా హ్యాపీగా వున్నాను. కీర్తి ప్రతిష్టలు ఇండస్ట్రీలోనే సంపాదించుకున్నాను. శ్రీహరితో సాంబయ్య సినిమాతో సక్సెస్ ఫుల్‌గా జర్నీ స్టార్ట్ చేశాను. ఆ సినిమా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీహరి మన మధ్య లేకపోవడం చాలా బాధకరంగా వుంది. తన మంచి నటుడే కాదు గొప్ప వ్యక్తి. **ఈ బర్త్ డే స్పెషల్ ఏమిటి?** ఏప్రిల్ నుంచి మళ్ళీ సినిమాలు స్టార్ట్ చేస్తున్నాను. ఫస్ట్ మా అబ్బాయితో స్టార్ట్ చేస్తున్నాను. **9ఏళ్ల గ్యాప్ రావడానికి కారణం?** పిల్లలు బయట సినిమాలు చేస్తున్నారు. అందుకే గ్యాప్ ఇవ్వాల్సి వచ్చింది. పెద్ద అబ్బాయి కెరీర్ సెట్ అయ్యింది. చిన్నబ్బాయి సెట్ చేసుకుంటున్నాడు. రెండు మంచి ప్రాజెక్ట్స్ వచ్చాయి. వాటితో తను కూడా సెట్ అయిపోతాడు. ఏప్రిల్‌లో ఇద్దరి అబ్బాయిలు ప్రాజెక్ట్స్ స్టార్ట్ అవుతాయి. త్వరలోనే ఆ ప్రాజెక్ట్స్ గురించి పూర్తి వివరాలు చెబుతాను. పెద్ద అబ్బాయి శ్రీనివాస్ ప్రస్తుతం నాలుగు ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. టైసన్ నాయుడు, సాహూతో సినిమాలు జరుగుతు న్నాయి. గరుడన్‌కి రిమేక్‌గా చేస్తున్న సినిమా క్రిస్మస్ విడుదలకు సన్నాహాలు చేస్తున్నా రు. కోడిరామకృష్ణ గారి అల్లుడు నిర్మాణంలో చేస్తున్న సినిమా మ్యాసీవ్ బడ్జెట్ ఫిల్మ్. దానికిచాలా సీజీ వర్క్ వుంటుంది. అది చాలా పెద్ద సినిమా. చాలా ఓపికగా చేస్తున్నారు. **తొమ్మిదేళ్ల గ్యాప్ తీసుకున్నారు కదా.. ప్రొడక్షన్‌లో ఎలాంటి మార్పులు వచ్చాయి?**

నేను ప్రొడక్షన్ లోనే వున్నాను. హిందీ ఛత్రపతి నేనే ఎక్జిక్యూట్ చేసి ఇచ్చాను. ప్రొడక్షన్ లో అప్పటికి ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయి. **మీకు అగ్ర నిర్మాత అనే పేరు తీసుకొచ్చిన సినిమా ఆది. మళ్ళీ ఎన్టీఆర్ తో కాంబినేషన్ సెట్ అయ్యే ఛాన్స్ ఉందా?** అది మన చేతిలో లేదు కదా. అన్ని సెట్ అవ్వాలి. నేను అందరితో టచ్‌లో వున్నాను. వినాయక్ తో డైలీ మాట్లాడుతుంటాను. అలాగే పూరి జగన్నాథ్ అంటే నాకు చాలా ఇష్టం. నా ఆటో గ్రాఫ్ రీరిలీజ్ చేస్తామని గతంలో చెప్పారు. **చెన్నకేశవ రెడ్డి రీరిలీజ్‌కి ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది?** మేము ఊహించిన దానికంటే అద్భుతమైన రెస్పాన్స్, రెవెన్యూ వచ్చింది. మళ్ళీ బాలయ్య బాబుతో వందశాతం సినిమా చేస్తాను. **కథ నచ్చిన తర్వాత మీరు బోయపాటికి బ్లాంక్ చెక్ ఇచ్చారని విన్నాం?** లేదండి. బోయపాటి గారు ప్రేమతో వచ్చి నాకు సినిమా చేస్తానని చెప్పారు. రెమ్యునిరేషన్ తగ్గించుకొని మరీ చేసిన వ్యక్తి. ఈ విషయంలో బోయపాటి గ్రేట్ పర్సన్. జయ జానకి నాయక హిందీలో డబ్ అయి 900 మిలియన్స్ వ్యూస్‌తో నెంబర్ వన్ ప్లేస్‌లో వుంది. **మీకు ఇండస్ట్రీలో గాడ్ ఫాదర్?** మోహన్‌బాబు. నాకు ఎవరూ సపోర్ట్ లేనప్పుడు ఆయన నన్ను సినిమాకి మేనేజర్‌ని చేశారు. ఆయన నా దేవుడు. **కొత్త దర్శకులతో పని చేయాలని ఉందా?** కొత్త దర్శకులు మంచి సినిమాలతో వస్తున్నారు. సామవరగమనా,క, కమిటీ కుర్రాళ్ళు ఇలా మంచి సినిమాలు వచ్చాయి. కథ కుదిరితో అందరితో పని చేయాలని వుంది. **గతంలో మీరు చాలా మంచి రిమేక్స్‌తో హిట్స్ అందుకున్నారు.. ఇప్పుడా ఆలోచనలు వున్నాయి?** ఒక రిమేక్ తీసుకున్నాను. అది తెలుగు సూపర్ హిట్ అవుతుందనే నమ్మకం వుంది. **ఈ రోజుల్లో అడ్వాన్స్ ఇచ్చి సినిమా చేయాలనిపించే దర్శకుడు?** పూరి జగన్నాథ్. ఆయనతో సినిమా చేయాలని వుంది. హీరోయిజాన్ని మారుస్తాడు. హీరోని ఎలివేట్ చేస్తాడు.

# 'యుఫోరియా' సెకండ్ షెడ్యూల్ ప్రారంభం

వైవిధ్యమైన,హిట్ సినిమాలకు పెట్టింది పేరైన బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ ప్రస్తుతం యూత్‌ఫుల్ సోషల్ డ్రామా యుఫోరియాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న దురాగతాలపై తెరకెక్కుతోన్న సినిమా అని అనౌన్స్ చేసినప్పటి నుంచి అందరిలోనూ సినిమా ఆసక్తి మరింత పెరిగింది. ఇటీవల విడుదలైన మూవీ గ్లింప్స్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ రేంజ్‌కు చేరుకున్నాయి. ప్రస్తుతం సినిమా నిర్మాణ దశలో ఉంది. రీసెంట్‌గా ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకణ పూర్తయ్యింది. అదే యుఫోరిక్ ఎనర్జీతో మేకర్స్ ఇప్పుడు సెకండ్ షెడ్యూల్ షూటింగ్‌ను స్టార్ట్ చేశారు. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన స్పెషల్ అప్‌డేట్ ఇస్తూ సెట్స్ నుంచి ఓ స్పెషల్ వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో ఎవర్‌గ్రీన్ బ్యూటీఫుల్ యాక్ట్రెస్ సెట్స్‌లో మనకు కనిపించారు. ఆమె మేకప్ వేసుకోవటం, షూటింగ్‌లో పాల్గొనటం వంటి సన్నివేశాలను మనం ఆ వీడియోలో చూడొచ్చు. ఆమె రాకతో ఆ సెట్స్‌కు మరింత ఉత్సాహం వచ్చింది. ఈ గ్లింప్స్ వీడియోలో వెర్సటైల్ డైరెక్టర్ గుణశేఖర్‌గారిని మనం గమనించవచ్చు. 20 ఏళ్ల క్రితం గుణ శేఖర్, భూమిక సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ ఒక్కడు మూవీలో కలిసి పని చేసిన సంగతి తెలిసిందే. యుఫోరియా కోసం మరోసారి ఈ బ్లాక్ బస్టర కాంబో చేతులుకలిపింది. భూమికను దృష్టిలోఉంచుకుని గుణశేఖర్ ఓ పవర్‌ఫుల్ రోల్‌ను క్రియేట్ చేశారు. ఇప్పుడు విడుదల చేసిన గ్లింప్స్ చూస్తుంటే పవర్‌ఫుల్ రోల్‌లో భూమిక ఎలా మెప్పించనున్నారోనని ఆసక్తి మరింత పెరిగింది. ఇంకా ఈ చిత్రంలో సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లికితా యలమంచిలి, అడ్డాల పృథ్వీరాజ్, కల్పలత, సాయిశ్రీనికా రెడ్డి, ఆశ్రిత వేముగంటి, మాథ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ రెడ్డి, లికిత్ నాయుడు తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రాగిణి గుణ సమర్పణలో యుఫోరియా చిత్రాన్ని నీలిమ గుణ నిర్మిస్తున్నారు. ప్రవీణ్ కె.పోతన్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి ప్రవీణ్ పూడి ఎడిటర్. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ కాల భైరవ సంగీతాన్ని సమకూరుస్తున్నారు.





05-12pg10exHMNWJQER.qxd:05-12pg10exHMNWJQER.qxd 1/1/02 6:15 AM Page 1




# 10 వికెట్ల తేడాతో నెగ్గిన ఇండియా

## యుఎఇ 137 రన్స్‌కు ఆలౌట్



**ఢిల్లీ:** ఆసియా కప్‌లో ఇవాళ జరిగిన మ్యాచ్‌లో ఇండియా -19 జట్టు 10 వికెట్ల తేడాతో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ) జట్టుపై విజయం సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈ జట్టు 44 ఓవర్లలో 137 రన్స్‌కు ఆలౌటైంది. రాయన్ అత్యధికంగా 35 రన్స్ చేశాడు. యుదజిత్ గుహ 3 వికెట్లు తీసుకోగా, చేతన్ శర్మ, హార్దిక్ రాజ్‌లు చెరి రెండు వికెట్లు తీసుకున్నారు. 138 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇండియా జట్టు సునాయాసంగా విజయాన్ని అందుకున్నది. 1601 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 143 రన్స్ చేసి 10 వికెట్ల తేడాతో భారత్ విక్టరీ కొట్టింది. వైభవ్ సూర్యవంశీ 76 పరుగులు, ఆయుష్ మాత్రే 67 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. వైభవ్ ఇన్నింగ్స్‌లో ఆరు సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. కాగా కోటి రూపాయలు పెట్టి వైభవ్‌ను ఐపీఎల్‌లో రాజస్థాన్ జట్టు కొన్న విషయం తెలిసిందే.




# జాతీయ క్రీడల షెడ్యూల్ ఖరారు

## ఉత్తరాఖండ్‌లో జనవరి 28 నుండి ఫిబ్రవరి 14 వరకు

**ఢిల్లీ:** 38వ జాతీయ క్రీడల నిర్వహణ తేదీలు ఖరారు అయ్యాయి. ఈ జాతీయ క్రీడలకు ఉత్తరాఖండ్ వేదిక కానుంది. ఈ క్రీడలకు 2025, జనవరి 28 నుండి ఉత్తరాఖండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ 36వ క్రీడల తేదీ, జాబితాను విడుదల చేస్తూ అధికారిక లేఖను విడుదల చేసింది. 38వ జాతీయ క్రీడలను ఉత్తరాఖండ్లో జనవరి నుండి ఫిబ్రవరి వరకు నిర్వహించనున్నట్లు భారత ఒలింపిక్ సంఘం ఒక లేఖను విడుదల చేస్తూ అధికారికంగా ప్రకటించింది. ఈ పోటీలలో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ 32 ఒలింపిక్ క్రీడలతో పాటు, ఉత్తరాఖండ్ లోని నాలుగు స్థానిక క్రీడలను చేర్చింది. మల్కామ్, యోగాసన్, రాఫ్టింగ్, కలరిపయట్టులను స్థానిక క్రీడలుగా చేర్చారు. ।వీతి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఉత్తరాఖండ్ రాష్ట్ర క్రీడల మంత్రి రేఖా ఆర్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది వారి సన్నాహాలకు ఆమోదముద్ర లాంటిదని అన్నారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఆయా తేదీల ప్రకారం ఉత్తరాఖండ్ ఇప్పటికే సన్నాహాలు చేస్తోందని, ఈ తేదీలను ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా సిఫార్సు చేశారని రేఖా ఆర్య తెలిపారు. ఈ కార్యక్రమం అనేక విధాలుగా చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆవిడ అన్నారు. రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. ఇది తమకు అపూర్వమైన అవకాశమని, తమ రాష్ట్ర క్రీడాకారులు సొంత మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వగలరని ఆమె అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారుల సన్నద్ధత శరవేగంగా సాగుతున్నదని, ఉత్తరాఖండ్ క్రీడాకారులు ఈసారి రాష్ట్రానికి పతకాల పట్టికలో ముందు వరుసలో స్థానంలో నిలుపుతారని రేఖ ఆర్య అన్నారు.

# వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్‌లో మళ్లీ డ్రా

**ఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో భారత్, చైనాకు మధ్య మ్యాచ్ మళ్లీ డ్రా అయింది. భారత్ తరపున దొమ్మరాజు గుకేశ్, చైనా తరపున డింగ్ లిరెన్ మధ్య జరుగుతున్న వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ గత కొన్ని రౌండ్‌లుగా డ్రాల పరంపర కొనసాగుతోంది. వీరిద్దరి మధ్య జరిగిన ఏడో గేమ్ కూడా



మరోసారి డ్రాగా ముగిసింది. ఛాంపియన్‌షిప్ సమరంలో ఇది వరుసగా నాలుగో డ్రా కావడం విశేషం. ఐదు గంటల 22 నిముషాల పాటు సాగిన గేమ్‌లో 72 ఎత్తుల తర్వాత ఆటను ముగించేందుకు గుకేశ్, లిరెన్ అంగీకరించారు. అయితే కీలక దశలో గెలిచే స్థితిలో నిలిచిన గుకేశ్ దాన్ని వృధా చేసుకోవడం అతడిని నిరాశ పరిచే అంశమైంది. తెల్ల పావులతో ఆడిన గుకేశ్ ఓపెనింగ్ నుంచే దూకుడుగా ఆడి ప్రత్యర్థిపై వత్తిడి పెంచాడు. గుకేశ్ 44వ ఎత్తు తర్వాత లిరెన్ ఓటమికి బాట పడినట్లుగా కనిపించింది. అయితే ఈ గెలుపు అవకాశాన్ని వాడుకోలేక గుకేశ్ వేసిన 45వ ఎత్తు లిరెన్ మళ్లీ కోలుకునేలా చేసింది. ఏడు గేమ్‌ల తర్వాత ఇద్దరూ చెర 3.5 పాయింట్లతో ఉన్నారు.



# డబ్ల్యుటిసి రేసులో ఆ 2 ఔట్

## జరిమానా, పాయింట్లలో కోత

### బిగ్ షాకిచ్చిన ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్

**ఢిల్లీ:** జట్లలో కీలక మార్పులు చోటు చేసుకుంటునన ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు చాలా ఉత్కంఠగా మారింది. భారత్‌తో సహా కొన్ని జట్లు ఇప్పటికీ రేసులో నిలిచాయి. ఆస్ట్రేలియాలో విజయంతో ఆరంభించి తన స్థానాన్ని మెరుగుపరుచుకున్న టీమ్‌ఇండియా, ఇప్పుడు అడిలైడ్‌లో జరిగే రెండో టెస్టులో మరింత పటిష్టం చేసుకోవాలనుకుంటోంది. అయితే, ఈ టెస్టుకు ముందు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) రెండు జట్లపై చర్యలు తీసుకుని ఈ రెండు జట్లకు రెట్టింపు శిక్ష విధించింది. ఈ జట్లు న్యూజిలాండ్, ఇంగ్లాండ్. క్రైస్ట్‌చర్చ్‌లో ఇరు జట్ల మధ్య టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్ జరిగింది. ఇందులో న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లు సమయానికి ఓవర్‌లను పూర్తి చేయలేక పోయాయి. ఈ కారణంగా, ఇప్పుడు రెండు జట్లకు జరిమానా విధించింది. కొన్ని పాయింట్లను కూడా తగ్గించింది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. కేవలం 4 రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య న్యూజిలాండ్ ఘోర పరాజయాన్ని చవి చూసింది. ఇటీవల భారత పర్యటనలో టీమ్ ఇండియాను 30తో క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితిలో, కివీస్ నుంచి స్వదేశంలో మెరుగైన ప్రదర్శన ఆశించారు. అంతేకాకుండా, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకోవాలనే ఆశలు కూడా పెరిగాయి. అయితే, 2021 టెస్ట్ ఛాంపియన్ న్యూజిలాండ్ అవకాశాలు దాదాపు ఇప్పుడు ముగిశాయి. ఈ ఓటమితో న్యూజిలాండ్ ఇప్పటికే షాక్‌కు గురైంది. ఇప్పుడు స్లో ఓవర్ రేట్ కారణంగా పాయింట్లు తగ్గడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఆ తర్వాత ఐసీసీ కూడా మందలించింది. తాజాగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఓవర్లు పూర్తి చేయనందుకు ఇరు జట్లకు శిక్ష విధించింది. మ్యాచ్‌లో అంపైర్లు స్లో ఓవర్ రేట్లకు ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌లను దోషులుగా నిర్ధారించారని ఐసిసి ప్రకటించింది. దీంతో మ్యాచ్ రిఫరీ డేవిడ్ బూన్ ఇరు జట్లకు శిక్షను ఖరారు చేసింది. ఈ మ్యాచ్‌లో, రెండు జట్లూ నిర్ణీత సమయానికి 3 ఓవర్లు వెనుకబడి ఉన్నాయి. ఆ తర్వాత రెండు జట్ల మొత్తం 11 మంది ఆటగాళ్లలో 15 శాతం మ్యాచ్ ఫీజును మినహాయించాలని రిఫరీ నిర్ణయించారు. అలాగే, నిబంధనల ప్రకారం వెనుకబడిన ప్రతి ఓవర్‌కు ఒక పాయింట్ కోత విధించారు. ఈ విధంగా న్యూజిలాండ్, ఇంగ్లండ్ చెరో 3 పాయింట్లు కోల్పోయాయి. ?దీంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసుకు చేరుకోవడంలో వీటి పరిస్థితి దాదాపు మరింత దిగజారింది.

# బంగ్లాదేశ్ చారిత్రాత్మక విజయం



## 108 పరుగుల తేడాతో వెస్టిండీస్ చిత్తు

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో బంగ్లాదేశ్ చారిత్రాత్మక విజయం సాధించింది. ఆతిథ్య వెస్టిండీస్‌ను ఏకంగా 101 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. తద్వారా కరేబియన్ గడ్డపై పదిహేనేళ్లలో తొలి టెస్టు గెలుపు నమోదు చేసింది. అంతేకాకుండా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2023-25 పాయింట్ల పట్టికలో వెస్టిండీస్‌ను వెనక్కి నెట్టింది. కాగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడేందుకు బంగ్లాదేశ్ కరేబియన్ పర్యటనకు వెళ్లింది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య అంటిగ్వా వేదికగా తొలి టెస్టు జరుగగా, విండీస్ 201 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. దీంతో సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అయితే రెండో టెస్టులో మాత్రం బంగ్లాదేశ్ వెస్టిండీస్‌కు ఊహించని షాకిచ్చింది. జాకర్ అలీ బ్యాట్‌తో, తైజుల్ ఇస్లాం బాల్‌తో చెలరేగడంతో బ్రాత్ వైట్ బృందాన్ని మట్టికరిపించింది. జమైకా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లా తొలుత బ్యాటింగ్ చేసింది. బ్యాటర్లంతా నామమాత్రపు స్కోర్లకే పరిమితం కావడంతో తొలి ఇన్నింగ్స్‌ల 164 పరుగులకే ఆలైట్ అయింది. ఓపెనర్ షాద్‌మన్ ఇస్లాం 64 పరుగులు, కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ 36 పరుగులతో రాణించడంతో ఈ మేర స్కోరు సాధించింది. ఇందుకు బదులిచ్చేందుకు సిద్ధమైన విండీస్ 146 పరుగలకే కుప్పకూలింది. బంగ్లా యువ పేసర్ నహీద్ రాణా 5 వికెట్లుతో చెలరేగి విండీస్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు. ఈ క్రమంలో 18 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన బంగ్లాదేశ్ 268 పరుగులు సాధించింది. కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ 42 పరుగులతో రాణించగా, వికెట్ కీపర్ బ్యాటరన జాకర్ అలీ 91 పరుగులతో దుమ్ములేపాడు. ఈ నేపథ్యంలో పర్యాటక బంగ్లాదేశ్ వెస్టిండీస్ ముందుద 287 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే టార్గెట్‌ను ఛేదించే క్రమంలో వెస్టిండీస్‌ను ప్రారంభం నుంచే బాంగ్లా బౌలర్లు తిప్పలు పెట్టారు. ముఖ్యంగా సిన్నన్నర్ తైజుల్ ఇస్లాం ఓపెనర్లలో మ ఐకేల్ లాయిస్ 6 పరుగులతో పాటు, కెప్టెన్ బ్రాత్‌వైట్ 43 పరుగుల వద్ద ఔట్ చేసి వికెట్ల పతనానికి నాంది పలకగా, పేసర్లు టస్కిన్ అహ్మద్, హసన్ మహమూద్, నహీద్ రాణా అతడికి సహకారం అందించారు. ?ఇక విండీస్ బ్యాటర్లలో కేవం హాడ్జ్ 55 పరుగులతో అర్ధ శతకం చేసి కాసేపు పోరాడే ప్రయత్నం చేయగా, తైజుల్ ఇస్లాం అతడిని పెవిలియన్‌కు పంపి మరోసారి దెబ్బ కొట్టాడు. ?క నహీద్ రాణా షమార్ జోసెఫ్ 8 పరుగులకు 10వ వికట్‌గా వెనక్కి పంపడంతో విండీస్ కథ ముగిసిపోయింది. 185 పరుగలకే వెస్టిండీస్ ఆలౌట్ కాగా, బంగ్లా 101 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. తద్వారా సిరీస్‌ను 1-1తో సమం చేసింది.

# విశ్వసనీయ వాణిజ్య కేంద్రంగా భారత్

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ప్రపంచంలో అత్యంత సమర్థమతమైన, విశ్వసనీయ వాణిజ్య కేంద్రంగా అవతరించడమే భారత్ లక్ష్యమని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. ఆర్థిక ఆపరేటర్ల (ఏఈవోలు) భాగస్వామ్య విస్తరణ, సమగ్ర స్వేచ్ఛా ఆర్థిక కేంద్రాలు, వినూత్నమైన విధానాలను



ప్రోత్సహించడం వల్ల ఇది సాధ్యమవుతుందని చెప్పారు. సులభమైన వాణిజ్యం, అంతర్జాతీయ అనుసంధానతతో నూతన బెంచ్‌మార్క్‌లను (ప్రమాణాలు) ఏర్పాటు చేయాలనే భారత్ సత్యం అని ఢిల్లీలో జరిగిన అంతర్జా తీయ ఎఇఒల సదస్సులో భాగం గా మల్హోత్రా తెలిపారు, టెక్నాలజీ, విశ్వాసం రెవెన్యూ విభాగా నికి రెండు స్తంభా లుగా పేర్కొన్నారు. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల నిర్వహణలో భారత్ టెక్నాలజీని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అప్పీళ్లు, రీఫండ్‌లు చెల్లింపులు తదితర సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందిస్తున్నట్లు వివరిం చారు. బిలియన్ల కొద్దీ బిల్లులను యేటా జారీ చేస్తు న్నాం. టెక్నాలజీసాయం లేకుండా ఈ స్థాయిలో నిర్వహ ణ సాధ్యంకాదు. భారత్ అన్ని పోర్టు లను ఆటోమేట్ చేయాలను కుంటోంది. 20 ప్రధాన పోర్టుల్లో 17 పోర్టులు ఇప్పటికే ఆటో మేట్‌గామారాయి.పోర్టుల్లో అన్నిసేవలను, అన్నిసమయా ల్లో ఎలక్ట్రానిక్ రూపం లో అందించేందుకు కృషి చేస్తున్నాం అని పేర్కొ న్నారు.

**ముంబై, డిసెంబరు 4:** దాదాపు రెండేళ్లుగా అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారంలో కొనుగోళ్లను చేపడుతోంది. అంబుజా, ఏసీసీ సిమెంట్స్ నుంచి ఇప్పటి వరకు దాదాపు అరడజనుకు పైగా కంపెనీల్లో కీలక వాటాలను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారంలో మొదటి స్థానంలో ఉన్న బిర్లాలకు చెందిన అల్ట్రాటెక్‌తో పోటీ పడుతోంది. ఈ క్రమంలో అదానీ గ్రూప్ మరో కీలక కొనుగోలు కోసం సిమెంట్ రంగంలో చర్చలు కొనసాగిస్తోందని వార్త వెలుగులోకి వచ్చింది. తాజాగా అదానీ గ్రూప్ సంస్థ

## మరో సిమెంట్ కంపెనీపై అదానీ ఫోకస్ !

అంబుజా సిమెంట్ ప్రస్తుతం స్టార్ సిమెంట్ కంపెనీలో కీలక వాటాల కొనుగోలు కోసం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడైంది. అదానీ తన వ్యాపార విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చర్చలు ఏ స్థాయిలో ఉన్నాయి. లావాదేవీ వివరాలు వంటి విషయాలు బయటకు రానప్పటికీ ఈ డీల్ మూల్యాంకనం కోసం కన్సల్టెన్సీ సంస్థ ఇవై నియమించినట్లు తెలిసింది. ఈ విషయంపై ఇప్పటి వరకు అదానీ గ్రూప్ కానీ, స్టార్ సిమెంట్ కానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దేశంలోని ఈశాన్య ప్రాంతంలో స్టార్‌సిమెంట్ కంపెనీకి మెజారిటీ మార్కెట్ వాటా ఉన్నందున ఈ వ్యూహాత్మక కొనుగోలు జరుగుతోందని



నిపుణులు చెబుతున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో సిమెంట్ వ్యాపారంలో కింగ్‌గా కొనసాగుతున్న స్టార్ సిమెంట్ సంస్థకు ప్రస్తుతం 7.7 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థం ఉన్నాయి. అయితే 2030 నాటికి కంపెనీ దీనిని దాదాపు 25 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి స్థాయిలకు పెంచాలని చూస్తున్నట్లు సమాచారం. కంపెనీకి మేఘాలయలో కంపెనీకి ఉత్పత్తి ప్లాంట్ ఉంది. 2001లో స్థాపించబడిన కంపెనీ దేశంలోని పేరుగాంచిన సిమెంట్ కంపెనీల జాబితాలో స్థానాన్ని దక్కించుకుంది.

# గగనతలంలో 17 కోట్ల మంది!

**ముంబై, డిసెంబరు 4:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 16,417 కోట్లకు చేరుకోవచ్చని అంచనా. 2023-24లో పర్యాటకుల సంఖ్య 710 శాతం పెరిగే అవకాశం ఉందని రేటింగ్ ఏజెన్సీ ఇక్‌లాజా నివేదిక అందించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో దేశీయంగా 7.93 కోట్ల మంది విమానాల్లో రాకపోకలు సాగుదారు. 202324 ఏప్రిల్ సెప్టెంబర్‌లో 5.3 శాతం వార్షిక వృద్ధి నమోదైంది. తీవ్రమైన వడి గాలులు, ఇతర వాతావరణ సంబంధ అంతరాయాలతో 2024 ఏప్రిల్-సెప్టెంబర్ కాలం పాక్షికంగా ప్రభావితమైంది. భారతీ య విమానయాన సంస్థలకు అంతర్జాతీయ ప్రయాణికుల ట్రాఫిక్ వృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో 16.2 శాతంగా ఉంది ఇకపై వివరాలు ద్వితీయార్ధం పుంజుకో వచ్చు. 2024 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య విమానయాన సంస్థల ఆదాయాలు పెరిగాయి. విమా నాలు నిలిచిపోయాడు. అధిక ఇంధన ధరలు ఇందుకు కారణం. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థం ప్రయాజీదుల సంఖ్య ఏరిగి ఆదాయం పుంజుకోవొచ్చని అంచనా. ఎయిర్లైన్స్ వ్యయాలనిర్మాణం సాధారణంగా రెండు విషయాల రైన్ ఫ్యూయల్ (ఏటిఎవ్) ధరలు, రూపాయి మారకు కదలిక ఆధారంగా ఉంటుంది. ధరతో 202425 మొదటి ఎనిమిది నెలల్లో సగటు ఏటిఎవ్ ధరలు 6.8కాలం తగ్గి కిలోలీటరుకు రూ.36,192కు చేరుకున్నాయి. మొత్తం వ్యయా ల్లో ఇంధన ఖర్చులు దాదాపు 30 నుంచి 40 శాతం వరకు ఉంటాయి. నిర్వహణ వ్యయాలు 3550 శాతంగా ఉన్నా యి. విమానాల లీజు చెల్లింపులు, ఇంధన ఖర్చులు, విమానాలు, ఇంజన్ నిర్వహణ వ్యయాలు డాలర్ పరంగా నిర్ణయించబడతాయి. కొన్ని విమానయాన సంస్థలు విదేశీ కరెన్సీ రుణాన్ని కలిగి



ఉన్నాయి. దేశీయ విమానయాన సంస్థలు కూడా తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనుగుణంగా వచ్చే ఆదాయా లపై విదేశీ కరెన్సీలో నికర చెల్లింపులు చేయాల్సి న రేటింగ్ ఏజెన్సీ. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయా ణికుల ట్రాఫిక్‌లో నిరంతర వృద్ధి మధ్య భారతీయ విమానయాన పరిశ్రమపై స్థిర(స్టేబుల్)రేటింగ్‌ను కొనసాగించండి. 2024-25లో విమానయాన పరిశ్రమనష్టం రూ.2,000 రూ.3,000 కోట్ల వరకు ఉంటుందని చెబుతోంది.

# స్టీల్‌మ్యాన్ టెలికం షేర్ల ర్యాలీ

**ముంబై, డిసెంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ కొన్ని కంపెనీల షేర్లు మాత్రం అవేవీ పట్టిం చుకోకుండా రాకెట్ వేగంతో దూసుకుపోతున్నా యి. అయితే ఏకంగా 20శాతం పెరిగి స్టాక్ మార్కెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న కంపెనీ షేర్లు టాక్ ఆఫ్ ది టౌన్ కావటానికి కారణం ముఖేష్ అంబానీ కంపెనీ అని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. స్టీల్‌మ్యాన్ టెలికాం కంపెనీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 20శాతం అప్పర్ సర్క్యూట్ తాకింది. ఇన్వెస్టర్ల నుంచి షేర్ల కొనుగోలు కోసం భారీగా స్పందన రావటంతో ఒక్కో షేరుధర ఈక్రమంలో రూ.154.80 రేటు వద్దకు ఇంట్రాడేలో చేరుకున్నాయి. అయితే కంపెనీ షేర్లలో హఠాత్తుగా భారీ పెరుగుదల రావటం, ఇన్వెస్టర్లు షేర్ల కొనుగోలు కోసం ఆతృతపడటానికి పెద్ద కారణం ఒకటి ఉంది. కంపెనీ రిలయన్స్ జియో సంస్థ నుంచి ఏకంగా రూ.147 కోట్ల విలువైన వర్క్ ఆర్డర్ పొందినట్లు వెల్లడి కావటంతో స్టాక్ ధర రాకెట్ వేగం తో పరుగులు పెట్టడం ప్రారంభించింది.కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్స్ ప్రకారం,ఇండోర్ స్మాల్ సెల్స్, ఇండోర్ అండ్ అవుట్ డోర్ వైఫై, ఎంటర్‌ప్రైజ్ యూబీఆర్ నిర్వహణ కోసం ఫ్రంటెండ్, బ్యాక్ ఎండ్ మరియూ సూపర్‌వైజరీ టీమ్‌ను అందిస్తుంది. ఈడీల్ దాదాపు 3 ఏళ్లపాటు ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 123.84 కోట్ల కంటే అంబానీ సంస్థ నుంచి పొందిన ఆర్డర్ విలువ చాలా ఎక్కువగా ఉండటంగమనార్హం. టెలికాం పరిశ్రమలో కంపెనీకి సర్వీస్ ప్రొవైడర్‌గా గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే. కమ్యూనికేషన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్వహించడం, విస్తరించడంపై కంపెనీ దృష్టి సారిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా రెండవ అతిపెద్ద టెలికాం మార్కెట్ గా ఉన్న భారత్ గడచిన దశాబ్ద కాలంగా రిలయన్స్ జియో ఎంట్రీతో టెక్నాలజీ పరంగా కూడా భారీ మార్పులను చూస్తోంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.